గీతం
డీమ్డ్ టు బి యూనివర్సిటీ
బెంగళూరు • హైదరాబాద్ • విశాఖపట్నం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

GITAM
DEEMED TO BE UNIVERSITY
BENGALURU • HYDERABAD • VISAKHAPATNAM

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-7-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 169 పేజీలు: 10+4 వెల: 8.00





GITAM
DEEMED TO BE UNIVERSITY

## GITAM Student Selected for 1:1 Startup Pitch to Tim Cook

**Manas Malla**
B.Tech. CSE

Recognised in Apple's Swift Student Challenge 2026

Only a few seats left in

# B.Tech. CSE

COMPUTER SCIENCE AND ENGINEERING

Apply with
JEE Main,
AP & TS EAPCET,
KCET and COMEDK.

Scholarships up to
100%
Including food and accommodation.

BENGALURU | HYDERABAD | VISAKHAPATNAM

LAST DATE TO APPLY
24 July

APPLY ONLINE
apply.gitam.edu

CALL US
88849 84000

SCAN TO APPLY




# 4 చిత్రాలు.. 8 అవార్డులు

## తెలుగు చలనచిత్ర ప్రతిభకు నిదర్శనాలు

**న్యూఢిల్లీ,జులై 18:** కేంద్రం ప్రకటించిన 72వ జాతీయ చలనచిత్రపురస్కారాల్లో తెలుగు రాష్ట్రాల పంట పండింది. ప్రతిభకు నిదర్శనంగా ఈ పురస్కారాలు నిలిచాయి. నాలుగు చిత్రాలకుగాను 8 పురస్కారాలు వరించాయి. కమిటీ కుర్రోళ్ల ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా ఎంపికయింది. ఉత్తమ మేకప్ విబాగంలోను అవార్డు వచ్చింది.ఇక నాగ్అశ్విన్ విజువల్ వండర్‌గా నిలిచిన కల్కి 2898 ఎడికి రెండు కేటగిరీల్లో పురస్కారాలు లభించాయి. సెట్స్, విజువల్స్ తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతోపాటు ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచింది. అద్భుతమైన సంభాషణలు రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన లక్కీభాస్కర్ దర్శకుడు వెంకీ అట్లూరికి ఉత్తమ సంభాషణల రచయితగా జాతీయ అవార్డు దక్కించుకున్నారు. ఇక బాక్సాఫీసును ఊపు ఊపేసిన చిత్రం పుష్ప2 ఇపుడు ఏకంగార ఎందు జాతీయ అవార్డులు సొంతంచేసుకుంది. ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత ఒరిజినల్ కేటగిరీలో అవార్డురాగా ఉత్తమ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా దీపాలినూర్, సీతల్‌శర్మలకు అవార్డు వచ్చింది. అలాగే 35 చిన్న కథకాదు ఇపుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతోపాటు ఉత్తమ బాలనటుడు అరుణ్‌దేవ్ పోతులకూ జాతీయ అవార్డులు వచ్చాయి.

# సినీ అవార్డులు

>> కాగా ఈ పురస్కారాల్లో ప్రాంతీయ చిత్రాలకు కూడా అవార్డులు దక్కాయి. వీటిలో ఉత్తమ తెలుగు చిత్రంగా కమిటీ కుర్రోళ్ల, ఉత్తమ తమిళచిత్రంగా రాయన్, ఉత్తమ ఒడియా చిత్రంగా లహరి, ఉత్తమ మరాఠీ చిత్రంగా ముక్కమ్‌పోస్ట్ బొంబిల్‌వాడి, ఉత్తమ మణిపురి చిత్రంగా సునీత, ఉత్తమ మళయాళ చిత్రంగా ఫెమినిచ్చి ఫాతిమా, ఉత్తమ కొంకణి చిత్రంగా మోగ్ ఆసుమ్, ఉత్తమకన్నడ చిత్రంగా మిథియా,ఉత్తమ హిందీ చిత్రంగా శ్రీకాంత్, ఉత్తమ గుజరాతి చిత్రంగా మారన్, ఉత్తమ బెంగాలి చిత్రంగా చలిచిత్ర ఎకోన్, ఉత్తమ అస్సామీ చిత్రంగా జుయ్‌ఫిల్మ్ ఆరెంజ్ అండ్ పర్పుల్ ఎంపికయ్యాయి. నాన్‌ఫీచర్ చిత్రాల కేటగిరీలో స్పెషల్‌జ్యూరీ చిత్రం కింద చోలా దోరా ఔర్ సుయ్ హిందిచిత్రం, భద్రకాళి నాటకం మళయాళంలో ఎంపిక య్యాయి. హిందీ కశ్మీరీ కేటగిరీలో ఉత్తమ స్క్రిప్ట్ ఓబర్ ఫరాజ్ ఆలీ ఎంపికయితే ఉత్తమ వాయిస్ ఓవర్‌లో సుందరాయ జయచంద్రన్ లిటిల్‌ప్లానెట్: ఎ టేల్ ఆఫ్‌ఫ్రాగ్స్‌కు ఎంపికయ్యారు . ఉత్తమ సంగీత దర్శకత్వంలో శివ్‌పాల్‌సింగ్ కాంగ్ ఛాయా మగవీర్ పరాట్ 41 డిగ్రీస్ అన్న చిత్రానికి ఎంపికచేసారు. ఉత్తమ లఘుచిత్రంగా మరాఠికి చెందిన హమ్‌సఫర్, ఉత్తమ యానిమేషన్ చిత్రంగా టచ్డ్ ఏజ్ వాటర్, ఉత్తమ సాంఘిక పర్యావరణ విలువలున్న చిత్రంగా పిప్లంత్రి ఏ టేల్ ఆఫ్ ఎకో ఫెమినిజం, ఉత్తమ డాక్యుమెంటరీ చినరతంగా రామ్‌నామి (హిందీ),ఉత్తమ ఆర్ట్ కల్చర్ చిత్రం మెయిన్‌నిదా (హిందీ) ఉత్తమ హిస్టారికల్ పునర్నిర్మాణ చిత్రంగా కకోరి హిందిచిత్రం ఎంపికయ్యాయి.

# విక్రమ్.. సక్సెస్

>> నెలకొంది. అనంతరం రాకెట్‌లోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి తిరిగి ప్రయోగానికి శాస్త్రవేత్తలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కౌంట్ డౌన్‌ను 11.45 నిమిషాలకు తిరిగి ప్రారంభించి 20 నిమిషాల పాటు కౌంట్ డౌన్‌ను కొనసాగించారు. 12 గంటల 5 నిమిషాలకు రాకెట్‌ను నింగిలోకి పంపారు. విక్రమ్ వన్ రాకెట్ ప్రయోగం నాలుగు దశల్లో జరిగింది.మొదటి మూడు దశల్లో ఘన ఇంధనాన్ని ఉపయోగించగా,నాలుగవ దశలో ద్రవ ఇంధనాన్ని ఉపయోగించారు. 350 కిలోల బరువు గల ఉపగ్రహాలను నిర్దేశించిన 450 కిలోమీటర్ల ఎత్తులోని కక్షలోకి విక్రమ్ వన్ రాకెట్ విజయవంతంగా ప్రవేశపెట్టింది. మిషన్ ఆగమన్ అనే పేరుతో నిర్వహించిన ఈ ప్రయోగంలో విక్రమ్ వన్ రాకెట్ లో స్కై రూట్ రూపొందించిన స్కోప్/శాటిలైట్, గృహ స్పేస్, మిషన్ ఎంబ్రాస్ అనే పేరుతో అంతరిక్షంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు వీలుగా రూపొందించిన ప్రథమ సాఫ్ట్ రోబోటెక్ క్యాప్చర్ సిస్టం, కాస్మిక్ బ్లూమ్, విక్రమ్ వన్ సూక్ష్మ రాకెట్ నమూనా, 18 క్యారెట్ల బంగారంతో తయారుచేసిన అంతరిక్ష పితామహులు సర్ సి.వి. రామన్, డాక్టర్ విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాంలసూక్ష్మ ప్రతిమలు, ప్రధానమంత్రి మోడీ స్వయంగా రాసిన వందేమాతరం పోస్ట్ కార్డు,దేశంలో నలుమూలల నుంచి వచ్చిన శుభాకాంక్షలు పోస్ట్ కార్డులను రాకెట్‌లో పేలోడ్లుగా పొందుపరిచారు. ఈ పేలోడ్లను విక్రమ్ వన్ రాకెట్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది.

**విజయ పరంపర కొనసాగాలి: ప్రధాని మోడీ**

విక్రమ్‌వన్ ప్రయోగ విజయం తర్వాత శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ సెల్ ఫోన్‌లో ప్రథమ స్వదేశీ ప్రైవేట్ భాగస్వామ్యంతో రూపొందించిన విక్రమ్ రాకెట్ ప్రయోగం విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్కై రూట్ సీఈవోడాక్టర్ పవన్ కుమార్ చందనను అభినందించారు. ఈ విజయ పరంపర ఇలాగే కొనసాగాలి అని చెప్పారు. ప్రభుత్వం స్పేస్ టెక్నాలజీ రంగంలో ప్రైవేట్ రంగానికి ఇస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు సంస్థను ప్రశంసించారు. అలాగే ఇస్రో స్కై రూట్ సంస్థల సమిష్టి కృషితో ఈ విజయం సాధించడం భారతదేశ అంతరిక్ష రంగంలో శుభపరిణామంగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఈవో పవన్ కుమార్ చందన ప్రధానితో మాట్లాడుతూ మీరు పంపిన వందేమాతరం పోస్ట్ కార్డును విజయవంతంగా అంతరిక్షంలోకి విక్రమ్ వన్ రాకెట్ ప్రవేశపెట్టిం దంటూ చెప్పారు. ఎపి ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ స్కై రూట్ సంస్థ సాధించిన విజయం తెలుగు ప్రజలకు గర్వకారమన్నారు.

## స్కైరూట్ ఏరోస్పేస్‌కు అభినందనలు తెలిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై18:** పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఆర్బిటల్‌క్లాస్ ప్రయోగవాహనం విక్రమ్ - 1ను విజయవంతంగా పరీక్షించిన స్కైరూట్ ఏరోస్పేస్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిషన్ ఆగమన్‌లో భాగంగా నిర్వహించిన విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఈ విజయం దేశం అంతరిక్ష సాంకేతిక రంగంలో సాధిస్తున్న పురోగతికి నిదర్శనమని ముఖ్యమంత్రి గారు అన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్‌పార్క్‌లో ఉన్నస్కైరూట్ ఏరోస్పేస్ మ్యాక్స్‌క్యూ క్యాంపస్‌ను సందర్శించిన సందర్భంగా, మిషన్ ఆగమన్ ప్రయోగ కార్యక్రమానికి ముందు విక్రమ్-1 ఫ్లైట్ హార్డ్‌వేర్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రానికి తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

# అవార్డులు

**ఉత్తమ నటుడు:** కార్తిక్ ఆర్యన్ చందూ చాంపియన్ చిత్రం
**ఉత్తమ నటుడు:** ముమ్ముట్టి భ్రమయుగం చిత్రం
**ఉత్తమ నటి:** యామిగౌతమ్ ఆర్టికల్ 370 (ఆదిత్య సుహాస్ జంబాలే)
**ఉత్తమ దర్శకత్వం:** రాజ్‌కుమార్ పెరియాసామి అమరన్ చిత్రం
**ఉత్తమ సహాయనటి:** మధ్య రూపశ్రీ వర్కాడే
**ఉత్తమ సహాయనటి:** సచన నమిదాస్ మహారాజ చిత్రం
**ఉత్తమ సహాయనటుడు:** సంజయ్ మిశ్రా బక్షక్ చిత్రం
**ఉత్తమ తెలుగు చిత్రం:** కమిటీ కుర్రోళ్లు
**ఉత్తమ బాలల చిత్రం:** చిన్నకథకాదు దర్శకుడు నందకిశోర్
**ఉత్తమ జాతీయ విలువల చిత్రం:** కెప్టెన్‌మిల్లర్ దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్
**ఉత్తమ ప్రజాదరణ చిత్రం:** కల్కి 2898 (నాగ్ అశ్విన్)
**ఉత్తమ తొలిచిత్ర దర్శకుడు:** రణదీప్ హుడా (స్వాతంత్ర్య వీరసావర్కర్)
**ఉత్తమ యాక్షన్ చిత్రం:** మహారాజ (తమిళం)
**ఉత్తమ నృత్యదర్శకత్వం:** విజయ్ గంగూలీ (ఆజ్‌కిరాత్ స్త్రీ-2)
**ఉత్తమ గేయరచన:** మనోజ్ ముంతాషిర్ (జానేదో మైదాన్0
**ఉత్తమ సంగీతం(నేపథ్యం):** జివి ప్రకాష్‌కుమార్ (అమరన్)
**ఉత్తమ సంగీతం (పాటలు):** శశ్వాంత్ సచ్‌దేవ్ (ఆర్టికల్ 370)
**ఉత్తమ మేకప్:** పి.రవికుమార్ (కమిటీ కుర్రోళ్లు)
**ఉత్తమ కాస్ట్యూమ్స్ డిజైన్:** దీపాలి నూర్, శీతల్‌శర్మ (పుష్ప-2)
**ఉత్తమ ప్రొడక్షన్ డిజైనర్:** నితన్ జిహానీ చౌదరి (కల్కి 2898ఎడి)
**ఉత్తమ ఎడిటింగ్:** ఆర్ కలైవానన్ (అమరన్)
**ఉత్తమ సౌండ్ డిజైనింగ్:** మానస్ చౌదరి (భూల్ భులయ్యా-3 హిందీ)
**ఉత్తమస్క్రీన్‌ప్లే రచయిత (అడాప్టెడ్):** యోదేశ్‌దేశ్ పాండే (స్వరగంధర్వ సుదీర్ ఫాడ్కే)
**ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత ఒరిజినల్:** సుకుమార్ (పుష్ప-2)
**ఉత్తమ సినిమాటోగ్రఫీ:** షెహనాద్‌జ లాల్ (భ్రమయుగం)
**ఉత్తమ గాయని:** వైకోమ్ విజయలక్ష్మి (ఎఆర్‌ఎం)
**ఉత్తమ గాయకకుడు:** అభయ్ జోథ్‌పుర్కర్ (గరాత్ గణపతి)
**ఉత్తమ బాలనటులు:** రిద్దిమాన్ బెనర్జీ, తపోమయ్‌దేవ్, గీతాశ్రీచక్రవర్తి(ఆంకోంకి కితిన్-బెంగాలి)
**ఉత్తమ బాలనటుడు:** అరుణ్‌దేవ్ పోతుల (35-చిన్నకథకాదు)
**ఉత్తమ బాలనటుడు:** అతిశెట్టి
**ప్రత్యేక ప్రస్తావన:** మెయ్యజగన్-తమిళ్ ఫిలిం సౌండ్‌మిక్స్ ఇంజినీర్ సురేన్‌జి
**కెప్టెన్ మిల్లర్ (తమిళ్):** ధనుష్

## వారం - వర్జ్యం

19-07-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పునర్వసు కార్తె
షష్ఠి రా.3.32
ఉత్తరఫల్గుణి సా.6.17
వర్జ్యం : రా.3.01-తె.4.41
దు.సా.4.54-సా.5.46
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని పనులు చేస్తారు. వృత్తిలో మీ బుద్ధి కుశలత బాగా లాభిస్తుంది.

**వృషభం:** కుటుంబ పురోభివృద్ధి సాధిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. నేర్పుగా ముందుకు సాగుతారు.

**మిథునం:** ఆధ్యాత్మిక విషయాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన పదవీ ప్రాప్తి కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**కర్కాటకం:** పూర్వపు మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వస్త్ర లాభం.

**సింహం:** ఇతరుల సలహాలు అతిగా స్వీకరిస్తారు. కానీ మీ మనస్సుకు తోచిన పనులనే చేస్తారు. బంధువుల కలయిక.

**కన్య:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.అప్రయత్నంగా అవకాశాలు.

**తుల :** తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు. వస్త్రలాభాలు.

**వృశ్చికం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**ధనుస్సు:** వాహనం నడిపేటప్పుడు లావాదేవీలు, మధ్యవర్తిత్వము మొదలయిన వాటి విషయ వ్యవహారాలలో జాగ్రత్తలు పాటించండి.

**మకరం:** మీ క్రింది స్థాయి ఉద్యోగులు మీపై కొండెములు చెప్పడం మీకు తల నొప్పిగా మారుతుంది. స్పెక్యులేషన్ లాభించదు.

**కుంభం:** నమ్మకాలకు తావివ్వకుండా రోటీన్ సంతకాల విషయంలో వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి.

**మీనం:** స్థిరాస్తి వివాదాలలో స్తబ్ధత నెలకొంటుంది. సంబంధ బాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి. శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

# హైడ్రా కొరడా

>> 84 ఎకరాల ప్రభుత్వ భూమిలోకి చొరబడి ఎకరం భూమి వరకూ కాజేశారు. రిజిస్ట్రేషన్ కూడా జరిగిపోయింది. గుట్టలు, కొండల మాటున గుట్టుగా కబ్జాల పర్వం కొనసాగించాలనుకునే వారికి రెవెన్యూ, హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. ఎకరం రూ. 200ల కోట్ల వరకూ ఉండే ఈ భూమి కబ్జాలకు ఆస్కారం లేకుండా చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది.అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని 106 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కబ్జాదారులు వాటాలేసుకుని కాజేయాలని ప్రయత్నించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో గల జీఎల్ ఆర్( జనరల్ ల్యాండ్ రిజిస్టర్) నంబరు 243, 255లలో ఉన్న 106 ఎకరాల ప్రభుత్వ భూమిలోకి వేరే సర్వే నంబర్లతో ఎంటర్ అయి ఏకంగా లే ఔట్ వేసేశారు. అక్కడ పర్యావరణానికి తూట్లు పొడుస్తూ సహజసిద్ధంగా ఉన్న కొండలను పేల్చుతూ వణ్యప్రాణుల మనుగడకు భంగం కలిగించారు. చిట్టి అడివిని తలపించే విధంగా ఉన్న పచ్చని గుట్టల్లో నెమళ్లు భయంతో నివాస ప్రాంతాల్లోకి ఎగిరి వెళ్లే విధంగా అక్కడ కొండలను పేల్చిన ఘటనలపై స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పలు నిర్మాణ సంస్థలు లేఔట్‌లు వేసి ప్లాట్లుగా విక్రయించడానికి చేసిన ప్రయత్నాలకు హైడ్రా చెక్ పెట్టింది. ప్రికాస్ట్ ఇటుకలతో ప్రహరీలు నిర్మించి ఆక్రమణల పర్వానికి తెరలేపగా.. వాటిని తొలగించి 106 ఎకరాల చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది.

**బహదూర్‌గూడలో తీవ్ర ఉద్రిక్తత**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడలో టెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా అధికారులు భారీగా చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం భూముల స్వాధీనానికి అధికారులు చర్యలు చేపడుతుండగా ..తమకు స్పష్టమైన హామీలు,సరైన పరిహారం ప్రకటించిన తర్వాతే భూములు అప్పగిస్తామని రైతులు తేల్చిచేపడమే కాకుండా గత ఆరు రోజులుగా నిరవధిక ఆందోళన చేస్తున్నారు. అయితే అక్కడి శనివారం ఉదయం హైడ్రా అధికారుల రాకతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరం నెలకొంది.దీంతో రైతులు ,పోలీసుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకోగా పలువురు రైతులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

అయిన రైతులు ఆందోళన కొనసాగించారు.బహుదూర్‌గూడ గ్రామంలోని 650 ఎకరాల ప్రభుత్వ భూమిన్ని స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా,రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు.అయితే గ్రామంలోని సర్వే నెంబర్ 28లో 150 ఎకరాలు,సర్వే నెంబర్ 62లో 500 ఎకరాలు మొత్తం 650 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వానికి రైతుల మధ్య వివాదం కొని సంవత్సరాలుగా నడుస్తుంది. ఈ క్రమంలో 650 ఎకరాలను స్వాధీనం చేసుకునేందుకు రాజేంద్రనగర్ ఆర్డిఓ హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు బహదూర్ గూడ గ్రామానికి అధికారులు చేరుకొగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్డివో శ్రీధర్ అక్కడికి చేరుకొని రైతులు నచ్చజెప్పి 500 గజాల స్థలాన్ని సాగు చేసుకోవాడానికి ఇస్తామని హామీ ఇచ్చిన రైతులు వినకపోవడంతో భారీ పోలీసుబందోబస్తు మధ్య ఫెన్సింగ్ పనులు కొనసాగించారు.

# మా లెక్కలు కరెక్ట్

>> విమర్శించారు. మేము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తాము.మా పాలనలో పది తారిఖు లోపు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాము..పదేండ్లలో మీరు ఇచ్చిన ఉద్యోగాలకు మేము రెండేండ్ల లో ఇచ్చిన ఉద్యోగాలపై మేము చర్చ రెడీ అనిసవాల్ విసిరారు. మీరు నోటిఫికేషన్ లు ఇవ్వడానికి బయపడ్డారనీ ఎద్దేవా చేశారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మేం ఎన్నడు అలేదని, రాహుల్ గాంధీ హామీ మేరకు 6 గ్యారంటీలు అమలు చేస్తున్నామనీ చెప్పారు. కుల గణన కు బ్రేక్ వేసింది మోదీ కాదా అని ఆయన ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఏమైంది అరవింద్ సమాధానం చెప్పు అని అడిగారు.పెట్రోలు డీజిల్ ధరలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయా అని నిలదీశారు. ధర్మపురి అరవింద్ కుల గణన మాట్లాడుదాం మోదీ అపాయింట్ మెంట్ తీసుకో అందరం కలిసి వెళదాము అని మహేష్ కోరారు.




శనివారం న్యూఢిల్లీలో నిరాహారదీక్షచేస్తున్న కాక్రోచ్ పార్టీ చీఫ్ అభిజీత్ దీప్కేకు సంఘీభావం తెలిపిన బృందా కరత్

# ఉద్యోగాలు నిరూపిస్తే.. రాజీనామా చేస్తా

>> కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మ్యానిపెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమన్నారు. మాయ మాటలతో యువతను మోసం చేస్తామంటే కుదరదని, నిరుద్యోదుల ఉడుకు నెత్తురు, ఉరకలెత్తేఅశయాల మందు దగాకోరు రేవంత్ ప్రభుత్వం మోకరిల్లక తప్పదన్నారు. తెలంగాణ యువతను జిత్తులమరా ముసలి నక్కలా కాంగ్రెస్ పార్టీ తెలివిగా చిత్తు చేసిందన్నారు. ఇప్పటిదాక ఒక లెక్క ఇప్పటినుండి ఒక లెక్క అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతం నిరురద్యోగ యువత చేతిలోనే ఉందని, రేవంత్ రెడ్డికి హిట్లర్ కంటే నీచమైన చావువస్తుందని అన్నారు. బాష రాని రెవంత్‌రెడ్డికి ప్రజల బాధలు ఎలా తెలుస్తాయని అన్నారు.

వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుంటే పరినామాలు తీవ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శంకర్‌నాయక్, రెడ్యా నాయక్, బండారు లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, శంభీపూర్ రాజు, ఎర్రోల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై నిపుణుల కమిటీ

>> మాజీ వ్యవసాయ శాఖ మంత్రి,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డిని ఛైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ను కమిటీ కన్వీనర్‌గా నియమించిన ప్రభుత్వం, పలు రంగాలకు చెందిన నిపుణులను సభ్యులుగా చేర్చింది. మొత్తం 27 మంది సభ్యులతో కూడిన కమిటీని నియామకం చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ రాష్ట్ర, జిల్లా స్థాయిల్లోనే కాకుండా మండల, గ్రామ స్థాయిల వరకు కంటింజెన్సీ యాక్షన్ ప్లాన్ రూపొందించనుంది. కరవు పరిస్థితులను నివారించడం, రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించే అనుసరణ చర్యలపై ప్రభుత్వానికి కీలక సిఫార్సులు చేయనుంది. అలాగే అంతర్జాతీయ పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్), భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రతినిధులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీయూ),పీవీ నర్సింహారావు వెటర్నటీ విశ్వవిద్యాలయ వీసీ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం వీసీ, ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, సెర్ప్ సీఈఓ,పంచాయతీరాజ్ డైరెక్టర్, హార్టికల్చర్ డైరెక్టర్, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్,నబార్డ్ సిజిఎం,అయిల్‌ఫెడ్ ఎండి,మార్క్‌ఫెడ్ ఎండీ,విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి,క్రీడా డైరెక్టర్, గ్రౌండ్ వాటర్ డైరెక్టర్, పంచాయతీరాజ్ ఇంజనీర్ చీఫ్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ సహా పలు ప్రముఖ సంస్థలకు చెందిన నిపుణులను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి రైతులకు నష్టం తగ్గించే దిశగా ఈ కమిటీ పనిచేయనుంది.

# కవులకు పెద్దపీట

>> చేసుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడి పాలన చేసి ప్రభుత్వాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని, కేసీఆర్, కేటిఆర్, కవిత, హరీష్‌రావు, సంతోష్‌రావులు లూటి చేసి ధనవంతులయ్యారని తెలంగాణ ఉద్యమంలో వారి కుటుంబానికి ఏమి కాలేదని ఉద్యమకారులు ఆత్మహత్యలు చేసుకొని కుటుంబాలకు దూరం అయ్యారని తెలిపారు. నిజాం, కాశీం రజ్వీ లాగా గడిల పాలన చేసి కేసీఆర్ తెలంగాణ సంపదనలు, వనరులను దోచుకుని ప్రజల తీర్పుతో ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారని దుయ్యబట్టారు. పెన్నులపై మన్ను కప్పితే గన్నులై మొలకెత్తుతాయని, గత పదేళ్లలో అందెశ్రీ రాసిన పాటను వినిపించకుండా చేశారని విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వం 67,674 ఉద్యోగాల నియామకాలను చేపట్టి నిరుద్యోగులకు పత్రాలను అందించిందని, ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఓర్వలేక పదవి నుంచి దిగిపోవాలని అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారీ తల్లి శంకరమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలిగా, చాకలి ఐలమ్మ మనుమరాలిని కూడా సభ్యురాలిగా నియమించామని, కోదండరామ్‌కు అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్సీలను చేశామని తెలిపారు. అందెశ్రీ కుమారుడు దత్తసాయికి బిజేఆర్ కళాశాలలో అధ్యాపకునిగా ఉద్యోగం ఇచ్చామని, స్మృతివనం ఏర్పాటుకు భూమిపూజ, అందెశ్రీ రచించిన నిప్పులవాగు పుస్తకాన్ని 20 వేల కాపీలు ముద్రించి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మానవతా విలువలపై పాడిన మాయమై పోతున్నడమ్మ గీతం సమాజంలో మానవ సంబంధాలను తెలియజేస్తుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు పట్నం మహేందర్‌రెడ్డి, అద్దం దయాకర్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామెయేల్, కాలే యాదయ్య, శ్రీగణేశ్, మనోహర్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మికాంతం తదితరులు పాల్గొన్నారు.

# వాంగ్చుక్ దీక్ష భగ్నం

>> ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో 59 ఏళ్ల పర్యావరణ, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఈ కఠిన దీక్షకు దిగారు. ఈ నిరసనలకు మద్దతుగా నిలుస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తల తీవ్ర నినాదాల మధ్య, పోలీసులు ఆయనను బలవంతంగా దీక్షా శిబిరం నుంచి తరలించి ఆసుపత్రిలో చేర్చారు. వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టులో జరిగిన విచారణ ఈ పరిణామానికి దారితీసింది. "ఏ పౌరుడి ప్రాణమైనా అత్యంత విలువైంది" అని పేర్కొన్న హైకోర్టు వాంగ్‌చుక్ ప్రాణాలను కాపాడటానికి అవసరమైన అన్ని వైద్య చర్యలు తీసుకోవాలని, రోజువారీ నివేదికలు సేకరించాలని కేంద్ర ప్రభుత్వానికి రెండు రోజుల క్రితమే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం ఆయనను పరీక్షించిన వైద్యులు అవయవాలు విఫలమయ్యే (ఆర్గన్ ఫెయిల్యూర్) ప్రమాదం ఉందని, పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని హెచ్చరించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. తాము కోర్టు ఆదేశాల మేరకే ఈ చర్య తీసుకుంటున్నట్లు మైకుల ద్వారా అనౌన్స్ చేశారు. 20 రోజులుగా కొనసాగుతున్న ఈ సుదీర్ఘ దీక్ష వల్ల వాంగ్‌చుక్ ఏకంగా 8 కేజీల బరువు తగ్గారు. ఆయన ఆరోగ్యం విషమిస్తుండటంతో గత రెండు రోజులుగా ప్రతిపక్ష నేతలు కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా, సమాజ్ వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తదితరులు దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా దీక్ష విరమించాలని కోరారు. ఆసుపత్రిలోనూ నిరసన కొనసాగుతున్న తరుణంలో, జులై 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజున పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తామని నిరసనకారులు ప్రకటించారు. ఈమార్చ్‌లో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

**నా అనుమతిలేకుండా చికిత్సచేయవద్దు: వాంగ్‌ఛుక్ సతీమణి**

పోలీసుల తీరుపై సోనమ్ సతీమణి గీతాంజలి జె ఆంగ్మో తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. తనఅనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్స చేయకూడదని హెచ్చరించారు.ఆయన సఫ్దర్ జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతి లేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతి ఒక్కరిని బాధ్యులను చేస్తా. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీల్లేదు. అది మా హక్కు అని సోనమ్ సతీమణి గీతాంజలి మీడియాకు స్పష్టంచేశారు.

**ఆమరణదీక్షకు ఉపక్రమించిన సిజెపి చీఫ్ దీప్కే...**

వాంగ్‌ఛుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్‌దీప్కే శనివారం ఆమరణ దీక్షకు పూనుకున్నారు.వాంగ్‌చుక్ నిరాహార దీక్షకు కూర్చున్న ప్రదేశంలో అభిజీత్ దీప్కే ఆందోళనకు దిగారు. అయితే ఈనెల 20వ తేదీన జరగాల్సిన తమ ర్యాలీ యధావిధిగా జరుగుతుందని అన్నారు. జంతర్ మంతర్ నిరసన ప్రదేశానికి ప్రజలు రావాలని ఆయన వేడుకున్నారు.

## హోటళ్లు, పబ్‌లకు ప్రత్యేక అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై18:** హైదరాబాద్ నగరంలోని వేలాది మంది ఫుట్‌బాల్ అభిమానుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్జెంటీనా-స్పెయిన్ మధ్య ఆదివారం జరగనున్న ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, ఇతర సంస్థలకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత 12.30 కు మ్యాచ్ ప్రారంభమవుతుంది. సోమవారం తెల్లవారుజామున మ్యాచ్ ముగిసే వరకు మ్యాచ్‌ను వీక్షి ంచేందుకు అనుమతించింది. ఈ సడలింపులతో పాటు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అమలు చేసే భద్రతా నిబంధనలను పోలీస్, ట్రాఫిక్ అధికారులు యథాతథంగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోనున్నారు.

## రాహుల్‌ను ప్రధానిని చేయడమే ప్రధాన లక్ష్యం: రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్,జులై 18,ప్రభాతవార్త:** రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా ప్రధాన లక్ష్యమని జగ్గారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ప్రకటించారు. శనివారం చాలా ఏండ్ల తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గాంధీ భవన్ లోకి అడుగుపెట్టారు.తుంగతుర్తి పంచాయితీ కోసం జగ్గారెడ్డి ఆయనను పిలిచారు. తుంగతుర్తి పంచాయితీ లు జగ్గారెడ్డి కి అప్పగించడం మంచి పరిణామం అని రాజగోపాల్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి స్థానిక వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోలేదని రాజగోపాల్ రెడ్డి చెప్పారు.స్థానిక కాంగ్రెస్ నాయకులే తుంగతుర్తి సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు..ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజగోపాల్ రెడ్డి కీలక నాయకుడనీ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో రాజగోపాల్ రెడ్డికి బలమైన అనుబంధం ఉందనీ అందుకోసమే పిలిచానని జగ్గారెడ్డి సమాచారం రాబట్టడం కోసం ప్రయత్నించారు. రాజగోపాల్ రెడ్డి మాత్రం తుంగతుర్తి అంశం ప్రధాన ఎజెండా కాదనీ ఖరాఖండిగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఉద్యమంలో రాజగోపాల్ రెడ్డి పోరాటం చేశారనీ రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలకు ఆయన అండగా నిలిచారనీ ఈ సందర్భంగా జగ్గారెడ్డి అన్నారు,. ఇప్పుడు జరిగిన సమావేశం లో ప్రధానంగా రాష్ట్ర రాజకీయాల పై మాట్లాడామనీ తుంగతుర్తి వివాదం ముగిసిన అంశమనీ ఇరువురు నేతలు తెలిపారు. ఎఐసిసి ఇచ్చిన మాట ప్రకారం రాజగోపాల్‌కు మంత్రి పదవిఇవ్వాల్సిందే అని జగ్గారెడ్డి అన్నారు. రాజగోపాల్ స్పందిస్తూ పదవుల కోసం ఎదురు చూడనని అన్నారు. దీనికి స్పందనగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలంటే తెలంగాణలో ఎక్కువ సీట్లు గెలవాలి.. రాజగోపాల్ రెడ్డి టీమ్‌గా పనిచేస్తే పార్టీకి మేలు జరుగుతుంది అభిప్రాయపడ్డారు.

## టిపిసిసి చీఫ్‌కు చేరిన ఎల్‌బినగర్, తుంగతుర్తి వివాదంపై నివేదిక

**హైదరాబాద్,జులై 18,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌కు ఎల్‌బినగర్, తుంగతుర్తి వివాదంపై పరిశీలకులు నివేదికలు అందజేశారు. తుంగతుర్తిలో తొమ్మిది మండలాలకు మండల పార్టీ అధ్యక్షుల నియామకం చేయడం ఇటీవల వివాదంగా మారింది ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గాంధీభవన్ కాంగ్రెస్ కార్యకర్తలు ముట్టడించి నిరసన తెలిపారు. దీనికి ప్రతిగా ఎమ్మెల్యే వర్గీయులు చర్యలు చేపట్టారు. మరోవైపు యాదగిరి గుట్ట కమిటి సభ్యురాలు ఈశ్వరమ్మయాదవ్ ఫ్లెక్సీని చింపివేసిన జక్కిడిశివచరణ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలపై ఫిర్యాదులు రావడంతో వివాదం పరిష్కారంకు జగ్గారెడ్డి, మధుయాష్కీ గౌడ్‌లు, చల్లనర్సింహారెడ్డిలను పరిశీలకులుగా నియమించారు. మహేష్ గౌడ్‌కు నివేదిక అందజేశారు. ఎఐసిసి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో ఈనివేదికపై చర్చించి సమీక్షించి తగిన చర్యలుతీసుకోంటామని మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-7-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 169 పేజీలు: 10+4 వెల: 8.00

హైదరాబాద్‌లో మరో 30 ట్రాఫిక్ పెట్రోల్ బైకులు 6

క్షిపణి దాడుల్లో మధ్యప్రాచ్యం విలవిల 8

## కాంగ్రెస్ నుంచి ఇద్దరి సస్పెన్షన్

**హైదరబాద్,జులై 18,ప్రభాతవార్త:** కాంగ్రెస్ నుంచి ఇద్దరిని సస్పెండ్‌చేస్తు క్రమశిక్షణకమిటి చైర్మన్ మల్లురవి ఉత్తర్వులు జారీచేశారు. కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో దిగిన పురమల్ల శ్రీనివాస్‌ను, పాలకుర్తి నియోజకవర్గం దేవునిఉప్పుల గ్రామానికిచెందిన పెద్ది కృష్ణమూర్తిగౌడ్‌ను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు మల్లు రవి జారీచేశారు. క్రమశిక్షణ రాహిత్యంగా ఎవరు వ్యవహరించినా సహించేదిలేదని ఆయన తెలిపారు.



## సోనం వాంగ్చుక్ దీక్ష భగ్నం

20 రోజులుగా సాగుతున్న నిరాహారదీక్ష

అదేచోట దీక్ష ప్రారంభించిన సిజెపి చీఫ్ అభిజిత్ దీప్కే

నేడు పార్లమెంటు మార్చ్ యధాతథం



శనివారం వాంగ్చుక్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**న్యూఢిల్లీ, జులై 18:** దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద గత 20 రోజులుగా సాగుతున్న సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష శనివారం తెల్లవారుజామున ఊహించని మలుపు తిరిగింది. నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర >>2



శనివారం షార్ నుంచి నింగిలోకి దూసుకెళ్తున్న విక్రమ్-1 రాకెట్

## విక్రమ్.. సక్సెస్

స్కైరూట్ రూపొందించిన ప్రైవేటు రాకెట్ రోదసియాత్ర

విక్రమ్-1 ద్వారా ఉపగ్రహాలు కక్ష్యలోకి..

ప్రధాని రాసిన 'వందేమాతరం' పోస్టుకార్డు కూడా అంతరిక్షంలోకి

తొలుత స్వల్ప సాంకేతిక లోపం గుర్తించినా, వెంటనే సరిచేసి ప్రయోగించిన శాస్త్రవేత్తలు

అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ, కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**సూళ్లూరుపేట, జులై 18 ప్రభాతవార్త:** సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలో హైదరాబాద్ చెందిన స్పేస్ టెక్ స్టాటప్ కంపెనీ స్కై రూట్ సంస్థ రూపొందించిన ప్రథమ స్వదేశీ ఆర్బిటాల్ రాకెట్ ప్రయోగం గ్రాండ్ సక్సెస్ అయింది. శనివారం శ్రీహరికోటలోని ప్రథమ లాంచ్‌ప్యాడ్ నుంచి మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు విక్రమ్ మన రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకు వెళ్ళింది. వాస్తవానికి ఈ ప్రయోగం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు జరగవాల్సి ఉంది. ప్రయోగం చివరిఐదు నిమిషాలలో సరిగ్గా 11 గంటల 20 నిమిషాలకు సాంకేతిక లోపాన్ని గుర్తించి కౌంట్ డౌన్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో షార్ ఉత్కంఠ >>2

## అందెశ్రీ, గద్దర్ స్ఫూర్తిప్రదాతలు..

# కవులకు పెద్దపీట



శనివారం ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతివనానికి శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి తదితరులు

ఉద్యమకారుల త్యాగాలకు సరైన గుర్తింపు

గ్రూప్-1కు సైతం నియామకాలు చేయని బిఆర్ఎస్

గత రెండేళ్లలో 67,674 ఉద్యోగాలిచ్చాం

అందెశ్రీ జయంతి సందర్భంగా స్మృతివనానికి శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్

**ఘట్‌కేసర్, జులై 18, ప్రభాతవార్త:** నియంతపాలన, నిర్బంధాలపై ప్రజలను చైతన్యం చేసిన అందెశ్రీ తెలంగాణ ప్రజల కోసం మళ్లీ పుడుతారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్‌లో శనివారం సాయంత్రం ప్రజాకవి అందెశ్రీ స్మృతివనానికి సీఎం శంకుస్థాపన చేశారు. అందెశ్రీ 65వ జయంతి సందర్భంగా సమాధిపై పుష్పాంజలి ఘటించి విగ్రహం ఏర్పాటుకు, స్మృతి స్థూపానికి భూమి పూజ చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అందెశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి సీఎం స్మృతివనం పనులను ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి, ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సుమతి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన సభలలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అందెశ్రీ గాయకుడిగా, కవిగానే కాదని తనకు ఆత్మబంధువన్నారు. అహంకార, దొరల, గడీల నియంత పాలనకు వ్యతిరేకంగా అందెశ్రీ తన పాటలు, రచనలతో ప్రజలను చైతన్యం చేశారని కొనియాడారు. అందెశ్రీ, గద్దర్‌ల స్ఫూర్తితో తమ ప్రజాప్రభుత్వం ముందుకు వెళ్తుందని ప్రభుత్వ ఆర్థికస్థితి దయనీయంగా ఉన్నప్పటికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దశలవారిగా అమలు చేస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కారులో కేసీఆర్ కవులు, కళాకారులు, ఉద్యమకారులను అణచివేసే ధోరణితో నియంత పాలన సాగించారని విమర్శించారు. గద్దర్‌ను కేసీఆర్ ప్రజాభవన్ లోపలికి రాకుండా గేటు వద్ద ఎండలో నిలబెట్టి అవమానపరిచారని, అందెశ్రీ రచనలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్బంధాలతో అణచివేశారని అందెశ్రీ ఆత్మగౌరవంతో కేసీఆర్ వద్దకు వెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జయజయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి పాఠ్యపుస్తకాల్లో ప్రచురించామని, తమ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించిందని, వారి కుటుంబాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇచ్చి గౌరవించిందని, 9 మంది కవులకు కోటి రుపాయల చొప్పన ఆర్థికసాయం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసిందని ప్రశ్నాపత్రాలను అమ్ముకొని బీఆర్ఎస్ గ్రూపు-1 రాసిన వారికి 13 సంవత్సరాలు గడిచినా నియామకాలు చేయలేదని, ఏళ్ల తరబడి నిరుద్యోగులు కష్టపడి శిక్షణ తీసుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూసి ఆత్మహత్యలు >>2

కల్తీ నిరోధానికి కఠినచట్టం
క్యూర్ పరిధిలో పైలట్‌గా అమలు: సిఎం రేవంత్ 7



## 72వ జాతీయ సినీ అవార్డులు

ఉత్తమ తెలుగు చిత్రం: కమిటీ కుర్రోళ్లు

ఉత్తమ కన్నడ చిత్రం: మిధ్య

ఉత్తమ తమిళ చిత్రం: రాయన్

ఉత్తమనటులుగా ముమ్ముట్టి (భ్రమయుగం), కార్తీక్ ఆర్యన్ (చందూ చాంపియన్)

ఉత్తమ నటిగా యామిగౌతమ్ (ఆర్టికల్ 370)

**న్యూఢిల్లీ,జులై 18:** జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్రం శనివారం ప్రకటించింది. 72వ అవార్డులకోసం 2024 సంవత్సరానికిగాను మొత్తం 400 కిపైగా చిత్రాలు జ్యూరీముందుకు రాగా వాటిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాటిని ఎంపికచేసినట్లు కమిటీ వెల్లడించింది. ఉత్తమ నటుడు అవార్డు ఇద్దరికి లభించింది. చందూచాంపియన్ నటనకుగాను కార్తీక్ ఆర్యన్; భ్రమయుగం నటనకుగాను ముమ్ముట్టిలను ఈ అవార్డుకు ఎంపికచేసారు. అలాగే ఉత్తమనటిగా ఆర్టికల్ 370లో నటించిన యామిగౌతమ్ ఎంపికయింది. ఉత్తమ దర్శకుడుగా రాజ్‌కుమార్‌పెరియాసామి అమరన్‌చిత్రానికిగాను ఎంపికయ్యారు. ఉత్తమ తెలుగుచిత్రంగా కమిటీ కుర్రోళ్లు జాతీయ పురస్కారానికి ఎంపికకాగా ఉత్తమ తమిళ చిత్రంగా రాయన్‌ను ఎంపికచేసారు. >>2

## 70 వేల ఉద్యోగాలు నిరూపిస్తే..

# రాజీనామా చేస్తా

సిఎం రేవంత్‌కు మాజీ మంత్రి కెటిఆర్ సవాల్

యువత పక్షాన బిఆర్ఎస్ పోరాటం

సరూర్‌నగర్ స్టేడియంలో జంగ్‌సైరన్ మోగించిన నిరుద్యోగులు



సరూర్‌నగర్‌సభలో మాట్లాడుతున్న కెటిఆర్

**హుడాకాంప్లెక్స్,18జులై, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ 70 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు సవాల్ విసిరారు. సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన యువ సంగ్రామ సదస్సుకు వేలాదిగా నిరుద్యోగ యువత, విద్యార్థులు, మహిళలు, బీఅర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు హాజరై సభను విజయవంతం చేశారు. ఈ సభకు బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు, ఉద్యోగ కల్పన, జాబ్ క్యాలెండర్ ఉద్యోగ నోటిఫికేషన్లలో జరిగిన జాప్యాన్ని అయన తీవ్రంగా విమర్శించారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేంతవరకు, ప్రతి హామీ అమలుఅయ్యేంతేవరకు బీఅర్ఎస్ పార్టీ యువత పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సభకు హాజరైన నిరుద్యోగ యువత, విద్యార్థులు తమ సమస్యలను గళమెత్తి వినిపిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సభలో కనిపించిన అపూర్వ జన సందోహం ఉత్సాహం ప్రజల పోరాట స్ఫూర్తి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేసింది. ఈ సందర్భంగా కేటీఅర్ మాట్లాడుతూ 2023 లో ఇదే వేధికగా కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి యువతడెత్ డిక్లరేషన్‌తో బుద్ధి చెబుతుందని అన్నారు. కేసిఅర్, కేటీఅర్‌ను ఉద్యోగాల నుంచి తొలగిస్తే నిదుద్యోగులకు ఒక సంవత్సరంలోనే 2లక్షలఉద్యోగాలు ఇస్తామని మాయ మాటలతో గద్దెనెక్కిన ఈకేటుగాళ్లకు ఎంచేయాలని అయన ప్రశ్నించారు. >>2

# కరెంటు కొరత రానివ్వం

ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవాలి

విద్యుత్తు నిరంతరాయ సరఫరాకు ప్రణాళికలు: డి.సిఎం భట్టి



శనివారం విద్యుత్‌శాఖపై సమీక్షచేస్తున్న డి.సిఎం భట్టి

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున, భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా, ప్రజలకు నాణ్యమైన కరెంటును అందించేందుకు పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన సమావేశంలో ప్రధానంగా ప్రజల తాగునీటి అవసరాలకు,రైతుల వ్యవసాయ సాగుకు ఎటువంటి ఆటంకం కలగకుండా అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో విద్యుత్ రంగానికి ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కొనేలా అధికారులు ముందుచూపుతో అడుగులు వేయాలని దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన విద్యుత్‌బకాయిల వసుళ్ళపై దృష్టిసారించాలన్నారు. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని తెలిపారు. అలాగే,రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించేలా కార్యాచరణ సిద్ధంచేయాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌లో అభివృద్ధి చేసిన మోడల్ సబ్‌స్టేషన్‌ను ఆదర్శంగా తీసుకుని, ఎస్పీడీసీఎల్ పరిధిలోని అన్ని సబ్‌స్టేషన్లను దశలవారీగా ఆధునికరించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో భూమి కొరత దృష్ట్యా ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, తదితరులు పాల్గొన్నారు.

# మా లెక్కలు కరెక్ట్



ఇంటికో ఉద్యోగం పేరుతో బిఆర్ఎస్‌దే మోసం

తుంగతుర్తి, ఎల్‌బినగర్ వివాదంపై మీనాక్షి నటరాజన్‌తో సమీక్షిస్తాం

పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,జులై 18,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాకి లెక్కలు మేము చెపుతున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ నిందలు వేయడం తగదని, మేము కరెక్ట్ లెక్కలు చెపుతున్నామనీ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఉద్యోగాలు రికార్డు లో ఉన్నాయనీ టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం అన్నది కెసిఆర్ కాదా పదేండ్ల లో మీరు ఎన్ని ఇళ్ళకు ఉద్యోగాలు ఇచ్చారనీ నిలదీశారు.తెలంగాణ నినాదం మా నీళ్ళు మా ఉద్యోగాలు మాకు అన్నారు ఏమైందనీ ప్రశ్నించారు. నీళ్లు,నిధుల పేరిట మీరు దోపిడి చేశారనీ ఉద్యోగాలు అన్ని మీ ఇంటికి ఇచ్చుకున్నారనీ, నిధులు మీ ఇండ్ల లోకి మలపుకున్నారనీ ఆరోపించారు.ప్రజలు మీ దుష్ట పాలనను మరిచిపోలేదనీ గుర్తుచేశారు.మా పాలనలో 70 వేల కు పైగా నిరుద్యోగులకు ఎల్ బి స్టేడియంలో ఉద్యోగ పత్రాలు ఇచ్చామనీ వివరించారు.మీరు ఉద్యోగాలు ఇచ్చింది మీ కుటుంబ సభ్యులకే మాత్రమే అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అద్భుతంగా అమలు అవుతున్నాయనీ గొప్పలు చెప్పుకొన్నారు.కెటిఆర్ వార్తల్లో ఉండాలని మాట్లాడుతున్నారరీ విద్యార్థుల గురించి మాట్లాడే హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదనీ అన్నారు.మీరు పదేండ్ల పాలనలో గ్రూప్ వన్ ఉద్యోగం ఒక్కటి కూడా ఇవ్వలేదనీ >>2



శనివారం రాయదుర్గంలో హైడ్రా ఫెన్సింగ్ వేసిన ప్రభుత్వ భూమి

# హైడ్రా కొరడా

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లో ఒకే రోజు 840 ఎకరాలను కాపాడిన హైడ్రా

శంషాబాద్‌లో 650, రాయదుర్గంలో 84, కంటోన్మెంట్‌లో 106 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్

**హైదరాబాద్, జులై 18,ప్రభాతవార్త:** నగరం నలువైపులా హైడ్రా భారీ ఆపరేషన్లను నిర్వహించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఒకే రోజు 840 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. వీటి విలువ రూ. 30 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా..భారీ పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా ఈ భారీ ఆపరేషన్లను నిర్వహించింది. తప్పుడు పత్రాలతో, సర్వే నంబర్లతో వందల ఎకరాలు కాజేయాలని చేస్తున్న వారి ప్రయత్నాలకు చెక్ పెట్టింది. ఇందులో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలోని 25, 26 సర్వే నంబర్లలో 650 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇదేజిల్లాలోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో 84 ఎకరాల ప్రబుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల పరిధిలోని కంటోన్మెంట్ 106 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం విలేజ్‌లోని సర్వే నంబరు 46లో ఉన్న 84 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసింది. ఇలా మొత్తం 840 ఎకరాల ప్రభుత్వ భూమిని శనివారం హైడ్రా కాపాడింది. రాయదుర్గంలోని మల్కం చెరువు ఎదురుగా కొండలు, గుట్టలు, పచ్చని చెట్లతో సహజ సిద్ధంగా ఉన్న ప్రభుత్వ భూమిని కాజేయాలని చాలామంది ప్రయత్నం చేస్తుండగా.. ఆభూమికి శనివారం ఫెన్సింగ్ వేసింది.ఐటీ కారిడార్‌లో టి.హబ్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఈభూమికి ఆనుకుని ఉన్నప్రైవేటు పట్టాకు చెందిన అర ఎకరం భూమిని ఓ సంస్థకు ఆస్థల యజమాని అమ్మారు. ఆ పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి కూడా తక్కువ ధరకు అమ్మేయ్ నేను కొనేస్తాను అని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇలా సర్వే నంబరు 46లోని >>2



# ఎల్‌నినోపై నిపుణుల కమిటీ

చిన్నారెడ్డి నేతృత్వంలో 27 మంది సభ్యుల బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై18:** ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసి సమర్థంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసి ముందస్తు చర్యలు చేపట్టేందుకు రాష్ట్రస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈకమిటీకి ఏ >>2

ప్రపంచ వాతావరణాన్ని శాసించే ఎల్‌నినో వేగంగా బలపడుతోందన్న హెచ్చరికలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. జులైలో ముసురు పట్టాల్సిన వేళ ఏప్రిల్, మే నెలలను తలపించే ఎండలు దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే అధికఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులను ఆకాశం నిరాశపరుస్తోంది. ఇదే సమయంలో ఇప్పటికే తగ్గుతున్న వర్షాలు, పెరుగుతున్న వేడిరాబోయే రోజుల్లో దేశం మరో సంక్షోభాన్ని ఎదుర్కోనబోతోంది. 1950 తర్వాత అత్యంత శక్తివంతమైన ఎల్‌నినో ఘటనల్లో ఒకటిగా ఇది నిలిచేఅవకాశం ఉందని అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ సంస్థ హెచ్చరించింది. అక్టోబర్‌డిసెంబర్‌మధ్య 81శాతం అవకాశంతో వెరీ స్ట్రాంగ్ ఎల్‌నినోగా మారవచ్చని తాజాబులెటిన్లో వెల్లడించింది. ఈపరిణామం భారత్లో వర్షపాతం, వ్యవసాయం, ఉష్ణోగ్రతలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫలితంగా దేశానికి ఆహార సంక్షోభం, ఆర్థిక కష్టాలు వెంటాడే పరిస్థితులు ఎదురు కానున్నాయి. వర్షాలు లేకపోవడంతో ఆ ప్రభావం అన్ని రంగాలపై పడుతోంది. వ్యవసాయ రంగం కుంటుపడితే అనేక వ్యవస్థలు కుప్పకూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. నైరుతి రుతుపవనాలు కొంచెం లేటైనా తెలుగు రాష్ట్రాలతోపాటు, దేశమంతా విస్తరించాయి. కానీపరిస్థితులు మాత్రం చాలా భిన్నంగా వున్నాయి. వానల్లేక అల్లాడిపోయిన మహారాష్ట్రలో భారీ వర్షాలు కుమ్మేస్తున్నాయి. మహారాష్ట్రతోపాటు గుజరాత్, కేరళ వంటి రాష్ట్రాల్లో వర్షంబీభత్సం సృష్టిస్తుంటే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో మాత్రం వాన చినుకు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. మబ్బులు,గాలులు తప్ప వర్షం పడడంలేదు. అడపాదడపా కొన్ని చినుకులు పడిపోతున్నాయే తప్ప పెద్ద వానల్లేవ్. పరిస్థితి చూస్తుంటే కరవు కాటు తప్పదేమోననిపిస్తోంది.

# ఎల్‌నినో ప్రభావంతో కమ్ముకొస్తున్న కరవు

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

సూపర్ ఎల్‌నినో ప్రభావం, నైరుతి రుతుపవనాల బలహీనత కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌పై తీవ్ర కరవు ఛాయలు కమ్ముకుని పంటల సాగుపై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది. సకాలంలో రుతుపవనాలు రాకపోవడంతో చినుకు లేక రైతులు చిత్తయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. జూలై మొదటి వారంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినా ఆ తర్వాత మాత్రం రుతుపవనాల్లో హఠాత్తుగా స్తబ్దత ఏర్పడింది. దీని వల్ల దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణ స్థాయి కంటే పడిపోవడమే కాకుండా, ఎండ తీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు ఎగబాకాయి. దేశంలోని సుమారు 197 జిల్లాలపై ఎల్‌నినో ప్రభావం చాలా ఘోరంగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ఈసారి కరవు ఛాయలు నెలకొంటున్నాయి. ప్రధాన పంటల సాగు బాగా ఆలస్యమవుతుండగా, కొన్నిచోట్ల రైతులు పొలాల్లో వేసిన విత్తనాలు మొలకలు రాలేదు. మరికొన్ని చోట్ల మొలిచినా నీళ్లులేక ఎండిపోయే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు ప్రాణహిత మినహా ఇతర ప్రాజెక్టులకు ఇంకా వరదలే మొదలు కాలేదు. అప్పుడప్పుడు తేలికపాటి వర్షం పడుతుందే తప్ప వారం పాటు భారీవర్షాల ఊసే ఉండదని చెబుతోంది. వానలు పడతాయనే నమ్మకంతో దుక్కులు దున్ని, విత్తనాలు వేసిన రైతులు ఇప్పుడు మొలకలు ఎండిపోతుండటంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మరికొన్ని చోట్లనీరు లేక నారుమళ్లు ఎండిపోతుండగా, బావులు, బోర్లలో కూడా నీటిమట్టాలు పడిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. వర్షాలు ఆలస్యం కావడం పంటల సాగులో కొంత వెనుకబాటు కనిపిస్తోంది. దీనిని అధిగమించడానికి తక్కువ నీటితో, స్వల్పకాలంలో చేతికొచ్చే పంటలను ఎంచుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. మొక్కజొన్న,సజ్జలు, పెసర్లు వంటి పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలని చెబుతోంది. దేశవ్యాప్తంగా ముందస్తు సన్నాహాలు మొదలుపెట్టిన కేంద్రం, ప్రతి జిల్లాకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ఇచ్చింది. ఖేత్ బచావో అభియాన్ ద్వారా లక్షలాది మంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడైనా విత్తనాల కొరత రాకుండా 1.75లక్షల క్వింటాళ్ల జాతీయ విత్తన నిల్వలను అందుబాటులో ఉంచారు. రైతులకు పెట్టుబడి కష్టాలు రాకుండా కిసాన్ క్రెడిట్ కార్డ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన ఆమోదిస్తున్నారు. పంటనష్టపోతే ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన రిజిస్ట్రేషన్లను వేగవంతం చేస్తున్నారు.



విత్తనాలు, రుణాలు సకాలంలో అందేలా చూడటం ద్వారా రైతులపై భారం తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఎల్‌నినోతో పంటల సాగు తదితర ప్రభావిత రంగాలపై నిరంతర పర్యవేక్షణ, క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంపై పూర్తిస్థాయి నిఘాకోసం ప్రత్యేక మానిటరింగ్ సెల్ పనిచేస్తోంది. పంటల వాతావరణ నిఘా విభాగం, రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌లు 24గంటలు పనిచేస్తూ సాగు ప్రగతిని మానిటర్ చేస్తున్నాయి. ఏ చిన్నసమస్య తలెత్తినా వెంటనే స్పందించేలా క్షేత్రస్థాయిలో బృందాలను సిద్ధంగా ఉంచారు. తెలంగాణలో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. విస్తృతంగా వర్షాలు కురవాల్సిన ఈనెలలో ఇప్పటికే సగం రోజులు గడిచిపోయింది. అయినా వర్షాల జాడేలేకుండా పోయింది. దీంతో తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడి 35 శాతం వర్షపాత లోటును ఎదుర్కొంటోంది. తెలంగాణలోని33 జిల్లాల్లో 27జిల్లాల్లో వర్షపాత లోటు నమోదైంది. దాదాపు88 శాతం జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. అంతే కాకుండా, ఈ నెలలో ఇక మిగిలిన రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. సాగు సీజన్ జూన్ నెల మొదటి వారం నుంచి ఇప్పటి వరకు వర్షపాతం లోటు 35శాతంగా నమోదైంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 243.4 మిల్లీమీటర్లు కాగా, కేవలం 159.1 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. ఇది 35 శాతం వర్షపాత లోటు. మల్కాజిగిరి,హన్మకొండ జిల్లాలు వరుసగా 60శాతం, 67 శాతం వర్షపాత లోటును నమోదు చేస్తూ భారీ లోటు కేటగిరీలో ఉన్నాయి. ఓవైపు వర్షాలు లేకపోవడం, మరోవైపు జలాశయాల్లో నీళ్ల అడుగంటిపోతున్నాయి. రాష్ట్రంలోని ఎనిమిది ప్రధాన జలాశయాల్లో నీటినిల్వలు మొత్తం సామర్థ్యంలో కేవలం 1.261 బీసీఎం (బిలియన్ క్యూబిక్ మీటర్ల) నీరు మాత్రమే అందుబాటులో ఉంది. గతేడాది ఇదే సమయానికి రాష్ట్రంలో 30.31 శాతం నిల్వలుండగా, పదేళ్ల సాధారణ సగటు 19.26 శాతంగా నమోదయ్యేది. గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం ఏకంగా 33శాతం మేర నీటితగ్గుదల రికార్డయింది. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వ 3.62 శాతానికి పడిపోయింది. సింగూర్‌లో 15.56 శాతం, శ్రీరాంసాగర్‌లో 18.80 శాతం, కడెం ప్రాజెక్టులో 21.85 శాతం,లోయర్ మానేర్‌లో 26.02 శాతం, జూరాలలో 33.33శాతం నీరు మాత్రమే నిల్వఉంది. ఇక రాష్ట్రంలో 16 జిల్లాల్లో భూగర్భ జలాలు పడిపోయాయి. గత పోస్ట్‌మాన్‌సూన్ స్థాయిలతో పోల్చితే భూగర్భ జల మట్టాలు గణనీయంగా క్షీణించాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో దాదాపు 8,831 గ్రామాలపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండబోతోందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. నష్టం నివారణకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై మంత్రులు, ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాల ప్రారంభంలో అక్కడక్కడా స్వల్ప వర్షాలు కురిసినా, ఆ తర్వాత వర్షాలు దాదాపు పూర్తిగా నిలిచిపోయాయి. గత నెలన్నర కాలంలో రాష్ట్రానికి రావాల్సిన వర్షపాతం కంటే సుమారు 49 శాతం తక్కువ వర్షం మాత్రమే నమోదవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. సగటున 170.3 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా కేవలం 86.3మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం తీవ్ర కరవుతో అల్లాడుతోంది. జూలై తొలి పదిహేనురోజుల్లో దాదాపు 94 శాతం వరకు వర్షపాతంలోటు నమోదవడం అక్కడి రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. అదే సమయంలో కోస్తా ఆంధ్ర జిల్లాల్లో కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదు. అక్కడ కూడా సాధారణ స్థాయితో పోలిస్తే దాదాపు70శాతం తక్కువ వర్షం కురిసింది. రాష్ట్రంలోని 28జిల్లాల్లో ఏఒక్క జిల్లాలోనూ సాధారణ వర్షపాతం నమోదు కాకపోవడం పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో చెప్పకనే చెబుతోంది. రాష్ట్రంలోని 676 మండలాల్లో అధిక శాతం ప్రాంతాలు వర్షాభావాన్ని ఎదుర్కొంటున్నాయి. బోర్లు ఎండిపోవడం,చెరువులు నీరు కోల్పోవడం, రిజర్వాయర్లలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకోవడం రైతుల్లో మరింత ఆందోళన పెంచుతోంది. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వరి, వేరుశనగ, పత్తి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగు ఈసారి తీవ్రప్రభావానికి గురయ్యే అవకాశం కనిపిస్తోంది. ●

రాష్ట్రం

పశ్చిమ బెంగాల్

# రెండు రోజుల్లో..!

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయ వైకుంఠ పాళిలో ఇవాళ నిచ్చెన ఎక్కిన వారు రేపు పాము నోట పడవచ్చు. మళ్లీ బయటకు రావచ్చు, రాకపోవచ్చు. చెప్పలేం. ప్రస్తుతం మమతా బెనర్జీ పరిస్థితి కూడా అలాగే ఉందనిపిస్తుంది. పాము నోట పడినా, అది పాము కాదు.. గజమాల అనుకుంటారుకొందరు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఓ వెలుగు వెలిగిన మమతా బెనర్జీ ఎన్నికలు గడిచి రెండునెలలైనా ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొనకపోవడం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. తన నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు రోజురోజుకు ముదురుతున్నా ఆమె మొక్కవోని ధైర్యంతోనే కనిపిస్తున్నారంటే అది కూడా ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. పార్టీ అంతిమ దశకు చేరుతున్నా, అందుకు అంగీకరించకుండా, మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఏదోఒక మంత్రంవేసి కాపాడుతాడులే అనుకోవడం కూడాఆశ్చర్యకరమే. గత పదిహేను సంవత్సరాలుగా ఆమెకు ఎంతో అండగా నిలిచిన పార్టీలోని సీనియర్ నేతలందరు ఒక్కొక్కరుగా ప్రత్యర్థి శిబిరంలోకి జారుకొంటున్నారు. కమర్ హాటి ఎమ్మెల్యే మదన్ మిత్రా గతవారం మమత వర్గం నుంచి బయటకొచ్చిన తర్వాత పార్టీ పరిస్థితి మరింత క్షీణించిట్లేఉంది. మిత్రా తిరుగుబాటు వర్గంలో చేరడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. పార్టీ ఆవిర్భావం నుంచి కీలక నేతగా ఎదిగిన మిత్రా హఠాత్తుగా శత్రు శిబిరంలలోకి వెళ్లడం టిఎంసికి గట్టిఎదురు దెబ్బేనని చెప్పాలి. పాఠశాల నియామకాల కేసులో ఆయన కుటుంబ సభ్యులకు ఇడి నోటీసులు జారీ కావడం,వెంటనే పార్టీ నుంచి ఆయననిష్క్రమించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. వారం క్రితం అలీపూర్ కోర్టు ఇచ్చిన తీర్పు తిరుగుబాటు వర్గంలో మరింత బలాన్ని పెంచింది. అయితే దానిని కూడా తిరస్కరించడం ఆమెలోని అసహనాన్ని తెలియజేస్తుంది. రెబెల్ నేత రితబ్రత వర్గాన్నే తృణమూల్ కాంగ్రెస్ ఏకైక చట్టబద్ధమైన విభాగంగా కోర్టు తీర్పు చెప్పడం రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం కలిగించింది. జూన్ 22న జాతీయ కార్యవర్గ సమావేశంలో ఏర్పాటు చేసిన కమిటీయే చట్టబద్ధమైనదనికూడా కోర్టు పేర్కొనడం ప్రకంపనలు సృష్టించింది. పార్టీ కార్యాలయాలు, నిధులపై ఆ వర్గానికేనియంత్రణ కలిగిస్తున్నట్లుగా కోర్టుతీర్పు చెప్పింది. ఈ తీర్పు మమత గొంతులో పచ్చి వెలక్కాయలా చిక్కుకొంది. కోర్టు తీర్పును రితబ్రత ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు నివేదించి తగిన నిర్ణయం తీసుకోవలసిందిగా కోరారు. మమత కూడా తన కౌంటర్‌ను ఇసికి సమర్పిస్తూ తన నాయకత్వం లోనిదే అసలైన పార్టీగా పేర్కొ న్నారు. దీనిపై ఎన్నికల సంఘం తన నిర్ణయాన్ని ప్రకటించవలసి ఉంది.



మమతా బెనర్జీ

ఈ దశలో మమతకు అత్యంత సన్నిహితురాలైన మరో రాజ్యసభ ఎంపీ నటి కోయల్ మల్లిక్ కూడా గత వారం పార్టీని వదిలి వెళ్లడం టిఎంసికి మరో దెబ్బ. దీనితో రాజ్యసభ లో టిఎంసి బలం 13నుంచి 9కి పడిపోయింది. ఈ పరిస్థితిలో మరో రెండు రోజుల్లో జరిగే ‘ షహీద్ దివస్’ పైనే ఇప్పుడు అందరి దృష్టికేంద్రీ కృతమై ఉంది. ఆ రోజున ఏదో అద్భుతం జరగబోతోందంటూ మమత అనుచరులు ప్రచారం చేస్తుండడంతో అందరిలో ఆసక్తి మరింత పెరిగింది. కోలకతాలోని షహీద్ మినార్‌వద్ద భారీ కార్యక్రమం నిర్వహించేందుకు కాంగ్రెస్ కూడాఏర్పాట్లు చేస్తోంది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ వేర్వేరుగా చేసే ఈ రెండు కార్యక్రమాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. కాంగ్రెస్ మమతను ఆహ్వానించినట్లుగా బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శుభంకర్ నర్కర్ ప్రకటించడంతో అందరిలో ఆసక్తి మరింత పెరిగింది. అయితే ప్రతి సంవత్సరం మాదిరిగా తాము సొంతంగా షాహిద్ దివస్ జరుపుతామని మమత అంటున్నారు. ఆమె రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పిన రోజు అది. 1993 జులై 21న ఓటరు గుర్తింపుకార్డులు తప్పనిసరి చేయాలనే డిమాండ్‌తో అప్పటియువజన కాంగ్రెస్ నాయకురాలైన మమత భారీ ఆందోళన నిర్వహించారు. ఆ సందర్భంగా జరిగిన పోలీసు కాల్పుల్లో 13మంది కార్యకర్తలు మరణించిన దుర్ఘటన అప్పట్లో తీవ్రసంచలనంసృష్టించింది. ఆ ఘటన మృతులకు సంస్మరణగా మమతా బెనర్జీ యేటా జులై 21న షహీద్‌దివస్‌గా నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా ఆ కార్యక్రమం భారీగా నిర్వహించేందుకు అటు కాంగ్రెస్, ఇటు టిఎంసి కూడా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఆమె ఆరోజున కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటిస్తారని ప్రచారమవుతోంది. కాదు,పార్టీని బలోపేతంచేసే ప్రణాళిక ప్రకటిస్తారని కొందరు అంటున్నారు. దీనితో అందరిలో ఉత్కంఠ పెరుగుతోంది. టైమ్ పత్రిక గతంలో, ప్రపంచంలోని 100 మంది అత్యంత ప్రభావశీల నేతల్లో ఒకరుగా మమతను పేర్కొంది. అప్పటి ఆమె రాజకీయ శక్తికి అదొక ఉదాహరణ. కానీ ఇప్పటి మమత పరిస్థితివేరు. ఓటమితర్వాత ఊహించని విధంగా పార్టీ క్షీణించింది. ఎవరినీ ప్రభావితం చేయగలిగే శక్తి ఇప్పుడు ఆమెకు లేదు. పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు తమను పార్లమెంటులో ఒక ప్రత్యేక వర్గంగా గుర్తించాలంటూ స్పీకర్‌కు లేఖఇవ్వడాన్ని ఆమె నివారించలేకపోయారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఒక అనామక పార్టీలోకి తరలివెళ్లడాన్ని కూడా అడ్డుకోలేకపోయారు. టిఎంసిపార్టీకి‘మమత బ్రాండ్’ ఒక కీలక శక్తిగా ఉండేది. అది కూడా ఇప్పుడు కరవైంది. టిఎంసి నాయకులను అవినీతి ఆరోపణలపై పెద్దసంఖ్యలో అరెస్టు చేస్తుంటేఆమె గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారు కూడా. పార్టీని తిరిగి పటిష్టం చేసేందుకు తన వద్ద గల ప్రణాళిక ఏమిటో చెప్పలేకపోతున్నారు. పార్టీ రోజురోజుకు అస్తిత్వ సంక్షోభంలోకి జారిపోతున్నా ఏమీ చేయలేకపోతున్నారు. ‘పార్టీకి కొత్త జవసత్వాలు కల్పిస్తాం. అందుకు నాంది జులై 21’ అని రెండురోజుల క్రితం ఆమె చేసిన ఒప్రకటనే పార్టీ కార్యకర్తల్లో ఇప్పుడు ఆశలు పెంచుతోంది. మరో రెండు రోజుల్లో ఏం జరుగుతుందో! అది కేవలం ప్రకటనో, లేక నిజంగా సంచలన నిర్ణయం తీసుకొంటారో చూడాలి మరి. ●

దేశం

ఇజ్రాయెల్

# నెతన్యాహుకు ఎన్నికల పరీక్ష..!

**గన్ని మోహన్**

మూడు ఖండాలకు క్రాస్‌రోడ్స్‌గా ఉన్న పశ్చిమాసియా దేశంలో అంతర్గత సంక్షోభం పేరుకుంది. మధ్యప్రాచ్యంలో నిఘా విభాగం ఎంతటి శత్రువునైనా వ్యూహాత్మక విధానంతో మట్టుబెట్టగలిగే దేశంగా ఉన్న ఇజ్రాయెల్‌లో ఇప్పుడు ఎన్నికలు అనివార్యం అయ్యాయి. మధ్యప్రాచ్యంలోని ఈ దేశంలో బెంజమిన్ నెతన్యాహుపై పెరుగుతున్న అసమ్మతితోపాటు ఇరాన్‌తో సుదీర్ఘకాలంగా జరుగుతున్న యుద్ధంలో అమెరికాను తప్పుదారి పట్టించిందన్న భావన కూడా ఇపుడున్నప్రధానిపై వ్యక్తం కావడంతో ఆదేశంలో ప్రతిపక్షాలు ఇదే సాకుగా తీసుకుని నెతన్యాహు ప్రజల్లో తన విశ్వాసాన్ని నిరూపించుకోవాలని పట్టుబడుతున్నాయి. దీనితో అనివార్యంగా ఎన్నికల ప్రకటన వెలువడింది. ఇజ్రాయెల్‌లో నాలుగేళ్ల పదవీకాలాన్ని పూర్తిచేసిన పార్లమెంట్ అత్యంత అరుదుగా కనిపిస్తుంది. 1988 తర్వాత ముందస్తు ఎన్నికలు లేకుండా పూర్తికాలం కొనసాగిన పార్లమెంటు ఇదే కావచ్చేమో. 2019 నుంచి 2022 మధ్యకాలంలో ఇజ్రాయెల్‌ప్రజలు ఐదుసార్లు ఎన్నికల్లో పాల్గొనాల్సి వచ్చింది. సగటున ప్రతి 2.4ఏళ్లకు ఒకపర్యాయం ఎన్నికలు నిర్వహించారు. రాజకీయ అస్థిరతకు ఇదే ప్రత్యక్షనిదర్శనంగా ఇజ్రాయెల్‌లోని డెమొక్రసీ ఇన్‌స్టిట్యూట్ వెల్లడించింది. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం, మరోవైపు దక్షిణ లెబనాన్‌వైపు దాడులు, పాలస్తీనా గాజాపై నిరంతర పోరాటం వంటి వాటితో ఇజ్రాయెల్‌ప్రజలు నిరంతరం యుద్ధాలతో విసిగిపోయారు. మూడేళ్లక్రితం జరిగిన హమాస్ దాడితో దేశప్రజలు మళ్లీ యుద్ధం వస్తుందేమోనన్నంతగా భయపడిపోయారు. ఇప్పుడు అమెరికాతో జతకట్టి ఇరాన్‌పై దాడులు చేస్తుండటంతో ఆ భయాలు ఇంకా వారిలో గూడుకట్టుకునే ఉన్నాయి. పార్లమెంటును రద్దుచేసిన వచ్చే అక్టోబరు 27న 120 మంది సభ్యులున్న పార్లమెంట్‌కు ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పీకర్ అమీర్ ఓహానా ప్రకటించడంతో ఇజ్రాయెల్‌లో ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల ప్రకటన వెలువడటానికి ముందే నెతన్యాహు ఆధ్వర్యంలోని అధికార పార్టీ అనేక అత్యవసర చట్టాలను అమలులోకి తీసుకువచ్చింది. డజనుకుపైగా బిల్లులను అత్యవసరంగా ఆమోదింపచేసుకోడం వెనుక ఎన్నికల్లో మరోసారి తన పట్టు నిరూపించుకునేందుకేనని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ప్రధాని నెతన్యాహుకు గట్టిప్రత్యర్థిగా మాజీ ప్రధాని నఫ్తాలీ బెన్నెట్ ముందువరుసలో ఉన్నారు. ఆయనతోపాటే మాజీ సైనికాధికారి నాయకత్వంలోని మధ్యేవాద శక్తులు కూడా కొన్ని దేశంలో బలపడుతూ వస్తున్నాయి. కేవలం 91.41 లక్షల మంది మాత్రమే జనాభా ఉన్న ఈదేశం ప్రపంచ దేశాల నిఘావ్యవస్థల్లో అత్యున్నత వ్యవస్థను కొనసాగిస్తుందన్నది తెలిసిందే.



బెంజమిన్ నెతన్యాహు

మొస్సాద్ రంగంలోకి దిగిందంటే పని అయిపోయినట్లే అన్న భావన సర్వత్రా వ్యక్తం అవుతుంది. అణ్వాయుధ తయారీకి సంబంధించి ఇరాన్‌ను ముందునుంచీ వ్యతిరేకిస్తున్న ఈ దేశం అమెరికాతో కలిసి పోరాటంచేస్తున్నసంగతి తెలిసిందే. ఒకదశలో యుద్ధవిరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నుంచి నెతన్యాహు చీవాట్లు కూడా తిన్న సందర్భాలు మీడియా పతాక శీర్షికలకు ఎక్కాయి. ఉత్తరాన లెబనాన్, ఈశాన్యంలో సిరియా, ఆగ్నేయంలో జోర్డాన్, నైరుతిలో ఈజిప్టు పశ్చిమాన మధ్యధరా సముద్రం సరిహద్దులుగా ఉన్న ఈ దేశం జెరూసలెంను తన రాజధానిగా కొనసాగిస్తోంది. ఎన్నికలకు ముందుగా నెతన్యాహు సర్కారు న్యాయవ్యవస్థలోసంస్కరణలు, మీడియా నియంత్రణ, అటార్నిజనరల్ అధికారాలు పరిమితం చేయడం వంటివి ప్రతిపక్షాలకు అస్త్రాలుగా లభించాయి. నెతన్యాహు ఆధ్వర్యంలోని సంకీర్ణ ప్రభుత్వం నిజానికి అనేక వివాదాస్పద బిల్లులు ఆమోదించింది. అనేక ఏళ్లుగా కొనసాగుతున్న యూదు యువకులను సైనిక సేవల్లోకి తప్పనిసరిగాచేర్చే ప్రక్రియను నిలిపివేస్తూ వచ్చిన బిల్లును ఆమోదించడం చూస్తే అతిసాంప్రదాయవాదుల మద్దతును కూడగట్టుకునేందుకు నెతన్యాహు వేసిన ఎత్తుగడల్లో భాగమేనని అర్థం అవుతోంది. నాలుగేళ్ల పదవీ కాలంలో తొమ్మిది బడ్జెట్లు వందలాది బిల్లులు ఆమోదించామని, మాపై విశ్వాసం ఉంచినందు వల్లనే మళ్లీ ఎన్నికల్లో మేమే గెలుస్తామంటూ నెతన్యాహు పార్టీనేతలు ధీమాతోఉన్నారు. నిజానికి నెతన్యాహుకు సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన రికార్డుఉంది. ప్రధానికి పదవీకాల పరిమితులు లేకపోయినా చరిత్రలో అత్యధిక కాలం కొనసాగారు. నాలుగేళ్ల పదవీకాలం పూర్తిచేసిన సందర్భాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వాలు కుప్పకూలినా మళ్లీ సంకీర్ణ ప్రభుత్వంలో నెతన్యాహు ప్రధాని పీఠంపై కొనసాగి తన పట్టును నిరూపించుకోగలిగారు. ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే ఆర్థికసహకారం అభివృద్ధిసంస్థ (ఓఇసిడి) దేశాల జాబితాలో ఎన్నికల మధ్య అత్యల్ప వ్యవధి ఉన్న దేశాల్లో ఇజ్రాయెల్ రెండో స్థానంలో ఉంది. దేశంలోని రాజకీయ అస్థిరతకు ఇదే నిదర్శనమని అక్కడి డెమొక్రసీ సంస్థకూడా విశ్లేషిస్తోంది. ప్రస్తుతం ఆదేశ జిడిపి 719.85 బిలియన్ డాలర్లుగా ఉంది. తలసరి ఆదాయం కూడా 69,804 డాలర్లుగా లెక్కలు వేసారు. చుట్టూ శత్రుమూకలు ఉన్నప్పటికీ సాహసోపేతమైన దాడులకు పూనుకుంటూ తన ఉనికిని కాపాడుకుంటూ వస్తున్న ఇజ్రాయెల్‌లో ఈసారి జరిగే ఎన్నికలు నెతన్యాహుకు ఒక సవాలు వంటిదేనని చెప్పాలి. ఎన్నికల్లో విదేశీ ప్రమేయం కనిపించకపోయినా మిత్రదేశాల సహకారం అంటూ ఇజ్రాయెల్‌కు అందుతూనే ఉంటుంది. ఓపక్క ఆర్థికవృద్ధి, దేశంలో సంక్షేమం, ప్రజాభ్యుదయానికి ప్రాధ్యాం ఇస్తూనే మరోపక్క ఇరాన్, సిరియా,లెబనాన్ వంటి దేశాలనుంచి ఎదురయ్యే దాడుల ముప్పును ఎదుర్కొనడం నెతన్యాహుముందున్న అతి పెద్దసవాల్. యుద్ధంపై విసిగిపోయిన ప్రజలు నెతన్యాహుకే తిరిగిపట్టం కడతారా లేక కొత్తనేతకు పట్టం కడతారా అన్నది రానున్న ఎన్నికలే నిర్ణయిస్తానడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# విద్యారంగం నాణ్యత పెంచే కొత్త సంస్కృతి అవసరం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

మానవ మేధస్సుకు పదును పెట్టి, సత్ప్రవర్తనను నేర్పి, సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించే ఒక దివ్యమైన సాధనం విద్య. ఒకప్పుడు పాఠశాల విద్య అంటే కేవలం అక్షరాల గుర్తింపు మాత్రమే కాదు, విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం, ఆలోచనా శక్తిని విశ్వవ్యాప్తం చేయడం, నిశిత విమర్శనాత్మక జ్ఞానాన్ని పెంపొందించడం, వ్యక్తిత్వ వికాసానికి సుదృఢమైన పునాది వేయడం అనే మహోన్నతమైన, పవిత్రమైన భావన ఉట్టిపడేది. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పే బోధకుడు కాదు, విద్యార్థి జీవితాన్ని సమున్నతంగా తీర్చిదిద్దే శిల్పిగా విరాజిల్లాడు. కానీ, నేటి ఆధునిక, ప్రపంచీకరణ యుగంలో మార్కెట్ శక్తుల ప్రవేశంతో విద్యా వ్యవస్థ తన ప్రాథమిక నైతిక అస్తిత్వాన్ని కోల్పోతూ ఆందోళనకరమైన రీతిలో వ్యాపారీకరణ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. మార్కుల వేట, ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలనే తాపత్రయం, కార్పొరేట్ విద్యాసంస్థల అహంకార పూరితమైన ర్యాంకుల పోటీలమధ్య అసలైన విద్యా ప్రమాణాలు నిలువునా బలైపోతున్నాయి. విద్యార్థుల హృదయాలలో జ్ఞాన తృష్ణను, జిజ్ఞాసను రేకెత్తించాల్సింది పోయి, కేవలం అంకెలు, శాతాల చుట్టూ తిరిగే ఒక కృత్రిమ ఫలితాల సంస్కృతిని రుద్దడం వల్ల, విద్య అనేది నిరంతర ఆనందదాయకమైన ప్రక్రియ కాస్తా, అత్యంత భయంకరమైన మానసిక బంధనంగా మారిపోతోంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు ఒక కోటి యాభై లక్షల మంది విద్యార్థులు తత్సమాన బోర్డు పరీక్షల వేదికలపై తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా, అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి ప్రతి ఏడాది దాదాపు పది లక్షలకు పైగా బాల్యప్రాయపు విద్యార్థులు పరీక్షల పీఠం ఎక్కుతున్నారు. అయితే ప్రతి ఏటా ఈ పరీక్షల ఫలితాలు వెలువడినప్పుడు సమాజంలో కనిపించే దృశ్యాలు అత్యంత విచిత్రంగా, దారుణంగా ఉంటున్నాయి. ప్రభుత్వాలు, విద్యా శాఖ ఉన్నతాధికారులు, పాఠశాల యాజమాన్యాలు తాము సాధించిన ఉత్తీర్ణత శాతాలనే ఒక గొప్ప విజయంగా, అట్టహాసంగా చాటుకుంటూ ప్రచార ఆర్భాటాల్లో మునిగిపోతున్నాయి. ఏ జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది, ఏ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డులకెక్కింది, ఎవరికి పదికి పది జీపీఏ గ్రేడింగ్ వచ్చింది అనే అంశాలే పత్రికల ముఖ్యాంశాలుగా, దృశ్య మాధ్యమాల చర్చలుగా మారుతున్నాయి. దురదృష్టవశాత్తూ, ఈ సంఖ్యాపరమైన ఆరాటంలో అసలైన ప్రాథమిక ప్రశ్నలు పూర్తిగా అణచివేయబడుతున్నాయి. ఆయా పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు నిజంగా ఆయా సబ్జెక్టులలో ఎంత మేర ప్రాథమిక అవగాహనను, లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారనే శోధన ఎక్కడా జరగడం లేదు. చదివిన అంశాన్ని నిత్య జీవితంలో అన్వయించుకునే సృజనాత్మక నైపుణ్యాలు వారిలో వికసించాయా, రేపటి సమాజంలో ఎదురయ్యే ఆర్థిక, సామాజిక సవాళ్లను ఎదుర్కొనేందుకు సరిపడా వివేకాన్ని వారు సంపాదించగలిగారా అనే మౌలిక ఆశయాలు ఈ శాతాల హోరులో కొట్టుకుపోతున్నాయి. ఈఉత్తీర్ణత శాతం పెంచాలనే అదృశ్య, నిరంకుశ ఒత్తిడి అటు ప్రభుత్వ పాఠశాలలపై, ఇటు ప్రైవేటు పాఠశాలలపై తీవ్రమైన దుష్ప్రభావాన్ని చూపుతోంది. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళికను విద్యార్థులకు క్షుణ్ణంగా, హృదయాలకు హత్తుకునేలా బోధించి వారిలో జిజ్ఞాసను రేకెత్తించాల్సింది పోయి, కేవలం పరీక్షా సన్నద్ధతకే సింహాభాగం సమయాన్ని ధారపోస్తున్నారు. ఫలితంగా సిలబస్‌ను సంపూర్ణంగా బోధించకుండా, కేవలం పరీక్షల్లో మార్కులు తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రశ్నలు, రెడీమేడ్ గెస్ పేపర్లు, ప్రశ్న బ్యాంకులు, నమూనా పత్రాల కంఠస్థీకరణకే పరిమితం చేస్తున్నారు. ఇది విద్యార్థుల్లోని ఆలోచనా శక్తిని చంపేసి, కేవలం తాత్కాలిక జ్ఞాపకశక్తి ఆధారిత క్షుద్ర విద్యను మాత్రమే ప్రోత్సహిస్తోంది. ఈ భయానకమైన పోటీ ప్రపంచంలో కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ



వ్యాపార సామ్రాజ్యాల విస్తరణకు, కొత్త అడ్మిషన్ల వేటకు విద్యార్థుల మార్కులను అంగడి సరుకులుగా వాడుకుంటున్నాయి. టాప్ ర్యాంకులను సాధించడమే లక్ష్యంగా, పదో తరగతి వయసులో ఉన్న పసివాళ్లపై అమానవీయమైన, అసాధారణమైన మానసిక ఒత్తిడిని నూరిపోస్తున్నాయి. తెల్లవారుజాము ఐదు గంటల నుంచే ప్రత్యేక తరగతులు, రాత్రి పది గంటల వరకు స్టడీ అవర్ల పేరిట విద్యార్థులను ఇనుప గదుల్లో బందీలను చేస్తున్నాయి. బాల్యానికి సహజ సిద్ధమైన ఆటపాటలు, శారీరక శ్రమ, మానసిక వికాసానికి కనీస స్థానం కూడా లేకుండా, కేవలం పరీక్షల్లో మార్కులు గుంజడమే ధ్యేయంగా సాగుతున్న ఈ యాంత్రిక విధానం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక వైకల్యానికి, నిరాశకు లోనవుతున్నారు. జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) ఏటా విడుదల చేస్తున్న నివేదికలు ఈ భయంకరమైన వాస్తవాన్ని కళ్లముందు ఉంచుతున్నాయి. పరీక్షల ఒత్తిడిని తట్టుకోలేక, తల్లిదండ్రుల మితిమీరిన అంచనాలను అందుకోలేక, ఆశించిన గ్రేడింగ్ రాదేమోననే తీవ్రమైన భయాందోళనలతో దేశవ్యాప్తంగా ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యల వంటి దారుణమైన నిర్ణయాలు తీసుకుని కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు. మార్కుల కోసం ఆరాటపడే ఈ క్రూరమైన విద్యా వ్యవస్థ పసివాళ్ల బాల్యాన్ని బలి తీసుకుంటున్న వైనం సమాజ విజ్ఞతకే ఒక పెద్ద సవాలుగా నిలుస్తోంది. ఉత్తీర్ణత శాతం కోసం సాగుతున్న ఈఅడ్డగోలు రేసు మరో ప్రమాదకరమైన, అనైతికమైన ధోరణికి దారితీస్తోంది. అదే పరీక్షల నిర్వహణలో వ్యవస్థాగతంగా జరుగుతున్న అపసవ్యాలు, అవకతవకలు. కొన్నిపాఠశాలలు,విద్యాసంస్థలు, ఆఖరికి కొన్ని ప్రాంతాల్లోని విద్యాశాఖ యంత్రాంగాలు కూడా తమ పరిధిలోని ఫలితాలు మెరుగ్గా చూపించుకోవడానికి పరీక్షల నిర్వహణలో అవాంఛనీయమైన జోక్యానికి, అక్రమాలకు పాల్పడుతున్నాయనే నగ్నసత్యాలు నిరంతరం వెలుగుచూస్తూనే ఉన్నాయి. పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక శక్తుల ప్రయోజనాల కోసం సామూహిక కాపీయింగ్‌ను పరోక్షంగా ప్రోత్సహించడం, ఇన్విజిలేషన్ విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించడం లేదా చూసీచూడనట్లు వ్యవహరించడం, విద్యార్థులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సమాధానాలు చేరవేయడం వంటి ఘటనలు తరచూ విద్యావ్యవస్థ నైతికతను ప్రశ్నిస్తున్నాయి. ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత, పరీక్షా కేంద్రాల వెలుపల నుండి మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్ష ప్రారంభమైన కొద్ది నిమిషాలకే సమాధానాలు లోపలికి చేరవేయడం వంటి సంఘటనలు దేశవ్యాప్తంగా పరీక్షల విశ్వసనీయతను నిలువునా దెబ్బతీస్తున్నాయి. గత రెండు దశాబ్దాల కాలంలో వివిధ రాష్ట్రాల్లో వెలుగుచూసిన సామూహిక కాపీయింగ్ ఉదంతాలు, ముఖ్యంగా పాఠశాల భవనాల కిటికీలు, గోడలు ఎక్కి మరీ బంధువులు విద్యార్థులకు కాపీ చీటీలను అందిస్తున్న అపురూప దృశ్యాలు అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. ఇటువంటి అక్రమాల ద్వారా, కాపీయింగ్ సాయంతో బోర్డుపరీక్షల గండం గట్టెక్కుతున్న విద్యార్థులు, భవిష్యత్తులో ఉన్నత విద్యా కోర్సులలోనూ, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలోనూ, అత్యంత పోటీతో కూడిన ఉపాధి రంగాలలోనూ తీవ్రమైన అసమర్థతను ప్రదర్శిస్తూ నిలువునా కుప్పకూలిపోతున్నారు. పునాది లోపించిన ఈ విద్యావిధానం దేశ మానవ వనరుల నాణ్యతను ఎంతగా దిగజారుస్తుందో చెప్పడానికి ఇదొక సజీవ సాక్ష్యం. పరీక్షల నిర్వహణను,విద్యార్థుల భవిష్యత్తును పట్టిపీడిస్తున్న మరో ప్రధాన రుగ్మత ‘మార్కుల దాహం’. ప్రస్తుతం అమలులో ఉన్న గ్రేడింగ్ విధానంలో 10 జీపీఏ సాధించడం, లేదా 600మార్కులకుగానూ 600 మార్కులు సాధించాలనే అహేతుకమైన, కృత్రిమమైన లక్ష్యాలను విద్యార్థులపై రుద్దడం వల్ల సమాజంలో ఒక అనారోగ్యకరమైన పోటీ వాతావరణం నెలకొంది. పరీక్షలు అనేవి విద్యార్థి మేధస్సుకు ఒక ఆరోగ్యకరమైన కొలమానం కావాలి తప్ప, విద్యను పరీక్షల గదికే పరిమితం చేసే ఒక నిర్బంధ సాధనంగా మారకూడదు. ఉత్తీర్ణత శాతం కన్నా విద్యా నాణ్యతకు, మానవత్వానికి ప్రాధాన్యమిచ్చే ఒక నూతన సంస్కృతి ఏర్పడినప్పుడే విద్యా రంగం సరైన గాడిలో పడి, దేశ భవిష్యత్తుకు నిజమైన భరోసా లభిస్తుంది. ●

## సిపిగెట్-2026 ప్రాథమిక కీ విడుదల

### 20 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2026 పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేసినట్లు సీపీగెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీగెట్‌కు సంబంధించిన ప్రాథమిక (ప్రొవిజనల్) కీని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యర్థులు ప్రాథమిక కీపై అభ్యంతరాలు, సందేహాలుంటే ఈ నెల 20 మధ్యాహ్నం 1.40 గంటలలోపు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ప్రశ్నకు రూ.200 రుసుము చెల్లించి అభ్యంతరాలను సమర్పించవచ్చని, నిర్ణీత గడువు అనంతరం అందిన అభ్యంతరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబడవని ఆయన ప్రకటనలో స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ విశ్వవిద్యాలయాలలోని పీజీ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన సీపీగెట్-2026 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు ఈ నెల 8న ప్రారంభమై ఈ నెల 16 ఉదయం సెషన్‌తో ప్రశాంతంగా ముగిసిన విషయం తెలిసిందే. 39 సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు మూడు సెషన్లలో విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 52,697 మంది అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోగా, రాష్ట్రంలోని 22 పరీక్షా కేంద్రాలలో 45,462 మంది అభ్యర్థులు కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) ప్రవేశ పరీక్షలకు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 82.27 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు.

# తెలంగాణ భవిష్యత్‌కు బ్రాండ్ అంబాసిడర్లు గురుకుల విద్యార్థులే

### సాయిప్రవల్లికను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** గురుకుల విద్యార్థులే తెలంగాణకు భవిష్యత్ బ్రాండ్ అంబాసిడర్లుగా మారనున్నారని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పేదరికం ప్రతిభకు ఎప్పుడూ అడ్డంకి కాదని, సరైన అవకాశం, నాణ్యమైన విద్య, ప్రభుత్వ అండ ఉంటే గురుకుల విద్యార్థులు ప్రపంచస్థాయిలోనూ సత్తా చాటగలరని అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో జరిగిన కార్య క్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో చదివి నీట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతోపాటు చైనాలోని ఒర్డోస్ లో నిర్వహించిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2026లో మహిళల 4 ఇంటు 400 మీటర్ల రిలేపోటీలో భారత జట్టు స్వర్ణ పతకాన్ని సాధించిన సాయిప్రవల్లికతో కలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని మంత్రి అడ్లూరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'గురుకులాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విజయం వెనుక ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లి దండ్రుల విశ్వాసం కలిసి ఉన్నాయన్నారు. ఈ విజయాలు ఒక్క విద్యా ర్థుల కుటుంబాలకు మాత్రమే కాకుండా తెలంగాణ సమాజానికే గర్వ కారణమన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, ఆత్యాధునిక వసతి, డిజిటల్ విద్య, ఉచిత నీట్, జేఈఈ, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, అనుభ వజ్ఞులైన అధ్యాపకులు, సక్రమ్మ నిపుణుల పర్యవేక్షణను ప్రభుత్వం అందిస్తోంద'ని మంత్రి తెలిపారు. 'సామాజిక న్యాయం అంటే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదని, పేదపిల్లలను దేశ అత్యున్నత విద్యాసంస్థల్లో చదివించి నాయకత్వ స్థానాలకు తీసుకెళ్లడం కూడా సామాజిక న్యాయమేనని ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తోంద'ని మంత్రి స్పష్టం చేశారు. ఆసియా స్థాయిలో స్వర్ణపతకం సాధించిన సాయి ప్రవల్లికను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి.. 'విద్యతో పాటు క్రీడ ల్లోనూ గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో రాణించడం తెలంగాణ గురుకుల విద్యా వ్యవస్థ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. భవిష్యత్తులో మరింత మంది ఒలింపియన్లు, వైద్యులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లు ఈ గురుకులాల నుంచే



రావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిడిడి ముఖ్య కార్యదర్శి వినోద్‌కుమార్ బోయి, గురుకుల సొసైటీ కార్యదర్శి కంభంపాటి శారద, జాయింట్ సెక్రెటరీ (అకాడమిక్) సక్రునాయక్ పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో నిరుద్యోగులకు పాతర

### సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో కొలువుల జాతర

### ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** నిరుద్యోగుల గురించి మాట్లాడే హక్కు బిఆర్ ఎస్ నేతలకు లేదని గత పదేళ్ల రాక్షస పాలనలో, నిరుద్యోగుల ఉసురుపోసుకున్నది మీరేనని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మీ హయంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన 16 పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయనీ ఆరోపించారు. ఆత్మహత్యలు చేసుకున్న నిరు ద్యోగుల కుటుంబాలను మీరు ఏనాడు పరామర్శించలేదు, పట్టించు కోలేదనీ ఆవేదన చెందారు. రాజకీయ స్వార్థం కోసం, ఇవాళ నిరుద్యోగులపై బిఆర్ఎస్ నేతలు కపట ప్రేమ చూపిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో సానుకూలంగా ఉంది.ఇప్పటికే 80వేల ఉద్యోగాలు భర్తీ చేసింది, మరో 30 వేల ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందనీ వివరించారు.నేను ప్రభుత్వానికి, నిరుద్యోగుల మధ్య వారధిగా ఉంటాను.మీ ప్రతీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అన్నారు.దయచేసి నిరుద్యోగులు బిఆర్ఎస్ ట్రాప్ లో పడొద్దు అని కోరారు.నేను కూడా మీతో ఉద్యమాలు చేసిన వ్యక్తినే, గతంలో నిరుద్యోగులు, కలుస్తామంటే కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని బిఆర్ఎస్ నేతలు, ఇవాళ అధికారం పోగానే, నిరుద్యోగుల పంచానా చేరారనీ ఎద్దేవా చేశారు.కోర్టు కేసులు,ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్లు ఇలా కొన్ని సమస్యల కారణంగా కొన్ని నోటిఫికేషన్లు ఆలస్య మవుతున్నాయి. కాస్త ఆలస్యమైనా నోటిఫికేషన్లు, వేసి, ఉద్యోగాలు భర్తీ చేస్తామనీ తెలిపారు.

# కీలక పోస్టుల్లో తెలంగాణ కేడర్ అధికారులు

### షిప్పింగ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా ప్రశాంత్

### హోం శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఇషాన్‌శర్మ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** కేంద్ర సిబ్బంది నియామక పథకం కింద కీలక నియామకాలకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఐఆర్ఏఎస్ అధికారి ఇషాన్ శర్మలను కేంద్ర మంత్రిత్వ శాఖ లకు నియమించినట్లు కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ (డిపిటి) జారీ చేసిన రెండు వేర్వేరు ఉత్తర్వులలో పేర్కొంది. ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ముంబైలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్‌లో డైరెక్టర్ స్థాయి డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా పాటిల్ నియామకాన్ని సమర్థ అధికారి ఆమోదించినట్లు సిబ్బంది, శిక్షణ శాఖ ఒక ఉత్తర్వులో తెలిపింది.

పాటిల్‌ను పదవి బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు, ఏది ముందుగా జరిగితే అది అనే పద్ధతిన ఐదేళ్ల కాలానికి నియమించారు. ముంబైలో తన కొత్త బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలతో, ఆయనను తక్షణమే విధులనుండి రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రైల్వే మంత్రిత్వ శాఖ ద్వారా కేంద్ర డిప్యుటేషన్‌కు సిఫార్సు చేయబడిన ఇషాన్ శర్మ, ఢిల్లీలోని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలో డిప్యూటీ సెక్రటరీగా నియామకానికి ఎంపికైనట్లు డిపిటి ఒక ప్రత్యేక కార్యాలయ మెమోరాండంలో తెలిపింది. శర్మ పదవీకాలం నాలుగు సంవత్సరాల పాటు ఉంటుంది, పదవి బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు, ఈ రెండింటిలో ఏది ముందుగా జరిగితే అది వర్తిస్తుందని వెల్లడించింది. ఢిల్లీలోని అతని కొత్త పోస్టింగ్ కోసం అతడిని తక్షణమే రిలీవ్ చేయాలని రైల్వే బోర్డును ఆదేశించడం జరిగింది. పాటిల్, శర్మల నియామక నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే, దాని కాపీని వరుసగా ఓడరేవులు, నౌకాయానం మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపవలసిందిగా సంబంధిత శాఖను డిఓపిటి కోరింది. పాటిల్ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో పనిచేస్తుండగా, శర్మ రైల్వే మంత్రిత్వ శాఖలో ఉన్నారు.

# జమ్మూకాశ్మీర్‌లోని ఎల్‌ఒసి వద్ద కాల్పులు

### ఉగ్రవాదుల చొరబాటు యత్నాన్ని భగ్నం చేసిన భారత్ సైన్యం

**న్యూఢిల్లీ, జులై 18:** జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి శుక్రవారం రాత్రి దాదాపు రెండు గంటల పాటు భారీ సరిహద్దు కాల్పులు చోటుచేసుకున్నాయి. పాకిస్థాన్ వైపు నుంచి ఉగ్రవాదులను భారత్‌లోకి చొరబాటుకు పంపే ప్రయత్నాన్ని భారత సైన్యం అప్రమత్తంగా గుర్తించి విజయ వంతంగా తిప్పి కొట్టిందని అధికార వర్గాలు తెలిపాయి. అధికారుల వివరాల ప్రకారం, పాకిస్థాన్ వైపు నుంచి ఎలాంటి రెచ్చగొట్టింపు లేకుం డానే కాల్పులు ప్రారంభ మయ్యాయి. సరిహద్దులో విధులు



నిర్వహిస్తున్న భారత సైనికులు అను మానాస్పద కదలికలను గుర్తించడంతో వెంటనే ప్రతిదాడికి దిగారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు.ఘటన అనంతరం శనివారం ఉదయం భద్రతా బలగాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరబడే ప్రయత్నం చేశారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

సరిహద్దు ప్రాంతమంతా ప్రస్తుతం అత్యంత అప్రమత్త నిఘాలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. భద్రతా విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, పాకిస్థాన్‌లో నెలకొన్న అంతర్గత రాజకీయ, భద్రతా సంక్షోభాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎల్‌ఓసీ వెంట కాల్పులకు పాల్పడినట్లు భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌ఖి అనంతరం ఎల్‌ఓసీ వద్ద చోటుచేసుకున్న తొలి ప్రధాన కాల్పుల విరమణ ఉల్లంఘన ఇదేనని అధికారులు పేర్కొన్నారు. ఇంతకుముందు ఎనిమిది నుంచి పది రౌండ్ల కాల్పులతో కూడిన చిన్నచిన్న ఘటనలు మాత్రమే నమోదయ్యాయి.

# నిషిద్ధ నిట్రావిట్ మాత్రలు, చోకో కాఫ్‌సిరప్ భారీగా స్వాధీనం

### సిసిఎస్‌కు పట్టుబడిన ఇద్దరు నేరగాళ్లు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** వైద్యుల సిఫార్సు లేనిదే విక్రయించకూడని నిషిద్ధ నిట్రావిట్ దాని అనుబంధ మాత్రలతోపాటు చోకో కాఫ్‌సిరప్ బాటిళ్లను మార్కెట్లో విక్రయిస్తున్న ఇద్దరు నేరగాళ్లను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నిషిద్ధ ని ట్రావిట్ మాత్రలతో పాటు చోకో కాఫ్ సిరప్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను నగర అదనపు పోలీసు కమి షనర్ (క్రైం అండ్ సిట్) ఎం.శ్రీనివాస్ శనివారం మీడియాకు వెల్లడించారు. పశ్చిమ మండల పరిధిలోని మల్లెపల్లిలో గల అఫ్జల్‌సాగర్‌కు చెం దిన మహమ్మద్ సర్వర్ అలియాస్ రహీం (30), మహమ్మద్ రబ్బాని (32)తో పాటు మరికొందరు కొంతకాలంగా నిషిద్ధ నిట్రావిట్ సహా దాని అనుబంధ మాత్రలతో పాటు చోకో కాఫ్ సిరఫ్ బాటిళ్లను పెద్ద సంఖ్యలో కర్నాటకలోని బీదర్ సహా ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి వా టిని హైదరాబాద్‌లో మత్తుకు బానిసలుగా మారిన వారు, డ్రగ్స్ అలవాటు వున్న యువతకు అధిక ధరలకు అమ్ముతున్నారు. పట్టుబడ్డ వారిలో సర్వర్ డ్రైవర్‌గా వుండగా రబ్బాని బ్యాండ్ మేళం వాయిస్తుం టాడు. నిబంధనల మేరకు నిషిద్ధ నిట్రావిట్ మాత్రలతో పాటు చోకో కాఫ్ సిరఫ్‌ను వైద్యుల సిఫార్సుతో మాత్రమే తగిన మోతాదులో వాడాల్సి వుంటుంది. అంతకుమించి వాడితే మెదడుపై ప్రభావం చూపుతుంది. అయితే కొందరు మానసికంగా ఒత్తిడికి గురైనపుడు, మత్తుకు అలవాటు పడినవారు దీనిని అక్రమంగా కొనుగోలు చేస్తూ వాడుతున్నారు. శరీరానికి వెంటనే శక్తిని ఇవ్వడంలో నెట్రావిట్ దాని అనుబంధ మాత్రలు బాగా ఉపకరిస్తాయి. ఇదే సమయంలో మానసి ఆందోళనను వెంటనే నివారించడం దీని ప్రత్యేకత. నేర స్వభావం కలిగిన వారు ఆవేశంతో ఏదైనా నేరం చేయాలనుకునే సమయంలో ఈ మాత్రలను వాడుతున్నారని తేలింది. ముఖ్యంగా ప్రత్యర్థులపై గొడవలకు దిగాలనుకునే వారు వీటిని ఎక్కువగా వాడుతున్నారని తేలింది. ఈ సందర్భంగా సర్వర్‌తోపాటు రబ్బాని పట్టుబడగా వీరి వద్ద నుంచి నెట్రావిట్‌తో పాటు దాని అ నుబంధ మాత్రలు 77,700తో పాటు చాకో సిరప్ (100 ఎంఎ ల్) 170 సీసాలు పట్టుబడ్డాయి, పట్టుబడ్డ సరుకు విలువ పది లక్షల రూపా యలుగా తేలింది. ఈ కేసుకు సంబంధించి జమ్ము బాయ్, మహదారి, వీర్దారి, ఇచ్చాదారి (వీరంతా అఫ్జల్‌సాగర్ వాసులు), అమన్‌లాల్, కోహినూర్ (వీరిద్దరు బీదర్ వాసులు)లు పరారీలో వుండగా వారి కోసం గాలిస్తున్నారు. ఈ తరమా మాత్రలకు యువత దూరంగా వుండాలని, చెడు అలవాట్లకు బానిసలుగా మారరాదని అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఎం.శ్రీనివాస్ కోరారు.



సిసిఎస్ పోలీసులు పట్టుకున్న నిట్రావిట్ మాత్రలు, చోకో కాఫ్‌సిరప్‌ను పరిశీలిస్తున్న అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఎం.శ్రీనివాస్. చిత్రంలో సిసిఎస్ డిసిపి చైతన్య కుమార్ తదితరులు

# విద్యుత్ శాఖలో నకిలీల కలకలం

### విచారణ వేగవంతం చేసిన ఎస్పీడిసిఎల్

### ఆంధ్రలో ఇప్పటికే 69 మంది తొలగింపు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో నకిలీ సర్టిఫికెట్లు కలకలం సృష్టిస్తున్నాయి. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన ఆరోపణలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిజిఎస్పీడీసీఎల్) సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఏపిఎస్పీడీసీఎల్) విచారణను ముమ్మరం చేశాయి. ఏపీలో ఇప్పటికే నకిలీ ఐటీఐ సర్టిఫికెట్లు సమర్పించి విధుల్లో చేరిన 69 మంది షిఫ్ట్ ఆపరేటర్లను గుర్తించి ఇటీవల కాలంలో తొలగించారు. ఈ ఉద్యోగులు అసలు ఐటీఐ చదవకుండానే దొంగ సర్టిఫికెట్లు ఇచ్చి షిఫ్ట్ ఆపరేటర్లుగా చేరినట్లు తేలింది. ఉద్యోగుల పూర్వాపరాలను పరిశీలించేందుకు ఎపి ఎస్‌పీడీసీఎల్ యాజమాన్యం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిబ్బంది అంతా మీసేవ ద్వారా పోలీస్ ఎన్ఓసీ సమర్పించాలని, క్రిమినల్ రికార్డులు ఉంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. తెలంగాణలోనూ అలాంటి మోసాలు జరిగాయన్న అనుమానాలతో అధికారులు సర్టిఫికెట్ల పరిశీలనకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో సైతం ఫేక్ సర్టిఫికెట్లతో కొందరు ఉద్యోగం పొందారన్న సమాచారంతో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అప్రమత్తమైంది. అనుమానిత సర్టిఫికెట్లపై సర్కిల్ స్థాయి పరిశీలన కమిటీలను ఏర్పాటు చేసి లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఇందుకుగాను సర్కిల్ స్థాయిలో ఐదుగురు సభ్యులతో కమిటీలు వేసింది. ఈ కమిటీలో డీఈ చైర్మన్‌గా, ఎస్ఏఓ, డీఈ (డీపీఈ), ఏపీటీఎస్పీ, కార్పొరేట్ ఆఫీస్ నుంచి అసిస్టెంట్ సెక్రటరీని సభ్యులుగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈ కమిటీ అన్ని విభాగాల్లో అధికారులు, సిబ్బంది అందజేసిన సర్టిఫికెట్లను మరోసారి పరిశీలించనుంది. కొంతమంది సిబ్బంది పదోన్నతులతో పాటు ఎక్కువకాలం సర్వీసులో కొనసాగేందుకు బర్త్ సర్టిఫికెట్లలో మార్పులు చేశారనే విమర్శలున్నాయి. శివారు సర్కిళ్లలో కొంతమంది నకిలీ ఐటీఐ సర్టిఫికెట్లతో జేఎల్ఎంలుగా, ఓ అండ్ ఎం సిబ్బంది డిప్లమా సర్టిఫికెట్లతో సబ్‌ఇంజినీర్లుగా, కొంతమంది సబ్ ఇంజనీర్లు ఏఈలుగా పదోన్నతులు పొందేందుకు నకిలీ సర్టిఫికెట్లు పెట్టారనే ఆరోపణలున్నాయి.

# అర్ధరాత్రి మహిళ నగ్నంగా వీధుల్లో పరుగులు

### పీర్జాదిగూడలో కలకలం

### చెరువులో మృతదేహం లభ్యం

**హైదరాబాద్ (ఉప్పల్), జులై 18, ప్రభాతవార్త :** నగర శివారులోని బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ శంకర్‌నగర్‌లో ఒక యువతి అను మానాస్పద మృతి స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. అర్ధరాత్రి నగ్నంగా వీధుల్లో పరుగులు తీసిన ఆ యువతి, అనంతరం సమీపంలోని ఆలయం నుంచి విగ్రహాన్ని తీసుకెళ్లి కొద్దిసేపటికే పక్కనే ఉన్న పీర్జాదిగూడ చెరువులో శవంగా బయటపడింది. ఆమె మృతదేహం చెరువులో లభించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా, గజిత్‌నగర్ మండలం, దేవులపల్లి గ్రామానికి చెందిన వక్కలగడ్డ తేజస్విని (27), తన తల్లి అరుణ (52)తో కలిసి పీర్జాదిగూడ శంకర్ నగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. తేజస్విని తండ్రి వక్కలగడ్డ ఈశ్వరరావు (55) విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. తేజస్విని గతంలో బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసి ప్రస్తుతం తల్లి వద్దే ఉంటున్నది. కాగా తల్లి, కూతుళ్లు కొంతకాలంగా ప్రత్యేక యాప్ ద్వారా అద్దె ఇళ్లలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట కాప్రా చెరువు సమీపంలో నివసించి, అనంతరం పీర్జాదిగూడ శంకర్‌నగర్‌కు మారినట్లు పోలీసులు తెలిపారు.

కాగా శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత, శనివారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటల సమయంలో తేజస్విని తన తల్లిని ఇంట్లో ఉంచి, బయట నుంచి తాళంవేసి నగ్నంగా వీధుల్లో పరుగులు తీసినట్లు పోలీసులు పేర్కొం టున్నారు. అనంతరం సమీపంలోని ఓ ఆలయానికి వెళ్లి అక్కడి అమ్మవారి విగ్రహాన్ని, చీరను తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. ఈ దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. అనంతరం కొద్దిసేపటికే పక్కనే ఉన్న పీర్జాదిగూడ చెరువులో తేజస్విని మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చెరువులో పడేసినట్లు భావిస్తున్న ఆలయ విగ్రహం కోసం డిఆర్ఎఫ్ బృందాల సహాయంతో పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

**రక్తంతో పీడకలలు వస్తున్నాయని..**

ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అకస్మాత్తుగా మానసిక సమస్యలతో బలవన్మరణం చెందడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కాగా తేజస్విని మానసిక రోగంతో బాధపడుతున్నదని, తల్లి, తండ్రి విడివిడిగా ఉంటున్నారని, అనారోగ్యంతోనే ఆత్మహత్య చేసుకుందని సిఐ జలంధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
నం. CE/29/I/GS/KZJ-KI/DKJ, తేది 16.07.2026

భారత రాష్ట్రపతి తరఫున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (నిర్మాణం) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో దిగువ పనుల కొరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం. 1 NIT No. టెండరు నం: 03-2026-27-E-GS-CN 16.07.2026 పని పేరు: టెండరు నం: 03-2026-27-E-GS-CN -విద్యుత్ నిర్మాణం- కెజెడ్‌జె-కెఐ సెక్షన్; దికెఐ యార్డ్‌లో సర్వీస్ భవనాలు మరియు రోడ్ నం.07 నుండి రోడ్ నం.15 వరకు నూతనంగా నిర్మిస్తున్న రోడ్‌కు విద్యుత్ సదుపాయాలు. 2. ఖాజీపేట యార్డు మార్పులలో భాగం ఫేజ్-2గా సర్వీస్ భవనాలతో SPART & SPAMRV షెడ్ 3. కెజెడ్‌జె టిఎక్స్: టిఎక్స్-కెజెడ్‌జె వద్ద వీల్ పార్కింగ్ షెడ్, టాయిలెట్ కాంప్లెక్స్. వివరాలు: అంచనావ్యయం: రూ.6,78,53,031/-. బయానా: రూ.1357100.00, డాక్యుమెంట్ ధర: లేదు. పూర్తి చేయాల్సిన కాలం: 06 నెలలు. ముగింపు తేది: 10.08.2026న 15.00 గం.లకు.

క్ర.సం.2 NIT No. టెండరు నం: 05-2026-27-E-GS-CN 16.07.2026 పని పేరు: టెండరు నం. 05-2026-27-E-GS-CN- KYOP-PDPL (కిమీ 292/35-37) వద్ద పవర్ లైన్ క్రాసింగ్స్ 33కెవి ఐడీలీ/మార్పులు. వివరాలు: అంచనా వ్యయం: రూ.1,23,57,994.40, బయానా: రూ.247200.00, డాక్యుమెంట్ ధర: లేదు. పూర్తి చేయాల్సిన కాలం: 06 నెలలు. ముగింపు తేది: 11.08.2026 న 15.00 గం.లకు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http://ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2. బయానా మరియు టెండరు డాక్యుమెంట్ ధర కేవలం IREPS వద్ద ఆన్‌లైన్‌లో లభించే బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చెల్లించవలెను.
3. టెండరుదారు టెండరు ముగింపు కాలం అయినప్పటికీ సదరు పదిహేను రోజుల కాలం లోగా మాత్రమే వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను.
4. టెండరుదారులు టెండరు దాఖలు కాలం ప్రారంభ తేది వరకు ఏదేని సవరణను (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) గమనించగలరు.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (నిర్మాణం), సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం.N-SG-36-2026-27-CCTV-24, తేది:14.07.2026

భారత రాష్ట్రపతి తరఫున Sr.DSTE/NED వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం. మరియు తేది: N-SG-36-2026-27-CCTV-24, తేది:14.07.2026, పని పేరు: నాందేడ్ డివిజన్‌లో ఛత్రపతి శంభాజీనగర్, జల్నా మరియు పర్బని గూడ్స్ షెడ్స్ వద్ద ఐపీ బేస్డ్ వీడియో సర్వియలెన్స్ సిస్టమ్ (సిసిటివి కెమెరాలు) ఏర్పాటు. ప్రాజెక్టు అంచనా వ్యయం: రూ.77,08,707/- బిడ్ సెక్యూరిటీ: రూ.1,54,200/- పని పూర్తి చేయు కాలం: 12 నెలలు, బిడ్ ముగింపు తేది (బిడ్ గడువు తేది): 05.08.2026న 15.00 గం.లకు, బిడ్ తెరుచు తేది: 05.08.2026న 15.00 గం.ల తర్వాత, ఆఫర్ చెల్లుబాటు: బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు, టెండరు ఐకిలెట్ ధర: రూ.0/-

అన్ని బిడ్డింగ్ భారతీయ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉండును. ఈ టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలు www.ireps.gov.in లో చూడవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, నాందేడ్

ఇ-టెండరు ప్రకటన నం.N-SG-36-2026-27-COP-25, తేది:14.07.2026

భారత రాష్ట్రపతి తరఫున Sr.DSTE/NED వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం. మరియు తేది: N-SG-36-2026-27-COP-25, తేది:14.07.2026, పని పేరు: నాందేడ్ డివిజన్‌లో ఆదిలాబాద్, కిన్వట్, హిమాయత్‌నగర్, భోకర్, ముద్ఖేడ్ రోడ్, సేలు, పర్భూర్, లోహోగావ్ మరియు వాషిం స్టేషన్ల వద్ద ప్లాట్‌ఫారం మొత్తం పొడవుకు కవర్ చేయుటకు సిఓపి విస్తరణతో సంబంధం కలిగిన S&T పనులు. ప్రాజెక్టు అంచనా వ్యయం: రూ.1,44,90,622/- బిడ్ సెక్యూరిటీ: రూ.2,89,800/- పని పూర్తి చేయు కాలం: 12 నెలలు, బిడ్ ముగింపు తేది (బిడ్ గడువు తేది): 05.08.2026న 15.00 గం.లకు, బిడ్ తెరుచు తేది: 05.08.2026న 15.00 గం.ల తర్వాత, ఆఫర్ చెల్లుబాటు: బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు, టెండరు ఐకిలెట్ ధర: రూ.0/-

అన్ని బిడ్డింగ్ భారతీయ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉండును. ఈ టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలు www.ireps.gov.in లో చూడవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, నాందేడ్

No.NW/148/WIII/Tender notice/2026-27 తేది: 15.07.2026

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం: 1 టెండరు నం: T-202627-2-027 అథారిటీ : Co-ord టెండరు విలువ: రూ.10385414.98 బయానా: రూ.207700.00 పూర్తిచేయు కాలం: పన్నెండు నెలలు పని వివరణ: నాందేడ్ డివిజన్: DEN/NE/NED అధికార పరిధిలోని SW-I:- మన్మాడ్ - ముద్ఖేడ్ (UP) - TRR(P) - 1.47km & ముద్ఖేడ్ - పింపల్‌కుట్టి (SL) - RR(P) 12.813 Tkm (PWP No.31057/ 2026-27). SW-II:- ముద్ఖేడ్ - పింపల్‌కుట్టి (SL) - TRR(P) 4.00 Tkm (PWP No.31064/ 2026-27). SW-III:- మన్మాడ్ - ముద్ఖేడ్ (UP& DN) - TRR(P) - 8.177km (PWP No.31056/2026-27). టెండరు ఫారం ధర: రూ.0

క్ర.సం:01 టెండరు నం: T-202627-2-027 ఇదే తరహా పని స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ విలువైన పనుల కోసం) ఏదైనా రైల్వే ట్రాక్ పని మరియు ట్రాక్ నిర్వహణ పని.

పైన తెలిపిన టెండరు 10.08.2026న 15.00 గం.కు ముగుస్తుంది.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం లాగిన్ అవ్వండి: https://www.ireps.gov.in. ఏదైనా సవరణ ఉంటే ఆన్‌లైన్‌లోనే జారీ చేయబడుతుంది.

Sr.DEN/Co-ord/నాందేడ్

ఇ-టెండరు ప్రకటన నం.08/Dy.CSTE/C-I/SC/2026-27, తేది: 17.07.2026

భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్-I) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సమర్థ ప్రాధికారి ఆమోదంతో దిగువ తెలిపిన పని కోసం 19.08.2026న 15.00 గంటల వరకు ఇ-టెండరు (బహిరంగ) కోరుచున్నారు.

క్ర.సం: 1 టెండరు నం: C-SG-C-36-5-235A-2026-27 పని పేరు: ద.మ.రైల్వే యొక్క హైదరాబాద్ డివిజన్ యొక్క ముద్ఖేడ్-మేడ్చల్ డబ్లింగ్ పనికి సంబంధించి MED-AKE & IDL-BSX సెక్షన్ల మధ్య EI లో ఇన్-బిల్ట్ ట్రాక్ కొరకు డెడికేటెడ్ OFC ఏర్పాటు. సుమారు విలువ: రూ.148922170.60 పై. బిడ్ సెక్యూరిటీ: రూ.2978500/- పూర్తిచేయు కాలం: 12 నెలలు

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం https://ireps.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి.
2) బిడ్ సెక్యూరిటీని ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా జమ చేయవలెను లేదా భారతీయ వాణిజ్య బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా సమర్పించవలెను.
3) టెండరుదారులు తమ ఆఫర్లను టెండరు దాఖలు/ బిడ్డింగ్ కాలంలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయవచ్చును. అది టెండరు ముగింపుకు ముందు పదిహేను రోజుల గడువు ఉంటుంది.
4) టెండరుదారులు టెండరు దాఖలు/ బిడ్డింగ్ ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణను (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) గమనించవలెను.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్-I), సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in



**IDBI BANK** ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్: ఐడిబిఐ టవర్స్, డబ్ల్యూటీసి కాంప్లెక్స్, కఫ పరేడ్, ముంబై-400005, CIN No: L65190MH2004GOI148838

**టెండర్ నోటీస్**

ఎన్ఐటీ.నెం.01/అడ్మిన్&ఐఎండి/ఎఫ్.ఎం.ఎస్ సర్వీసెస్-హైదరాబాద్ జోన్/2026-27.
హైదరాబాద్ జోన్ లోని బ్యాంక్ శాఖలు/కార్యాలయాలకు హౌస్ కీపింగ్ మరియు ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సేవల కోసం ముందస్తు అర్హత పరిశీలన
హైదరాబాద్ జోన్ లోని (తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు) బ్యాంక్ శాఖలు/కార్యాలయాలలో హౌస్ కీపింగ్ మరియు ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సేవల కోసం ముందస్తు అర్హత కొరకు హైదరాబాద్ జోనల్ కార్యాలయం సీల్డ్ దరఖాస్తులు ఆహ్వానిస్తుంది.
టెండర్లను సమర్పించుటకు చివరి తేది: జులై-31-2026 – 15:00 గం॥ల వరకు ( సా॥03:00)
ఇతర వివరాల కోసం బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: www.idbibank.in ను సందర్శించగలరు.
గమనిక: పైన పేర్కొన్న టెండరుకు సంబంధించి ఏవైనా తదుపరి అనుబంధం/సవరణలు/తేదీ పొడిగింపులు/వివరణలు/బిడ్డర్ల ప్రశ్నలకు సమాధానాలు కేవలం బ్యాంక్ యొక్క వెబ్‌సైట్‌లో మాత్రమే పోస్ట్ చేయబడతాయి మరియు పత్రికలలో ప్రత్యేక ప్రకటన ఏదీ జారీచేయబడదు. ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, ఏవైనా లేదా అన్ని దరఖాస్తులను ఎటువంటి కారణాలు తెలుపకనే ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు కలదు.
తేది: జులై 19, 2026 — సం/- జనరల్ మేనేజర్ & డిప్యూటీ జోనల్ హెడ్, హైదరాబాద్ జోన్.



**హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 09, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057,
శాఖ కార్యాలయం: హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ నం: 407, 408 & 409, 4వ అంతస్తు, అశోక మై హోమ్ ఛాంబర్, కమర్షియల్ కాంప్లెక్స్, సింధీ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ - 500003.

**బహిరంగ ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కోసం ఇ.-వేలం)**

[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం]
ఫైనాన్షియల్ అస్సెట్ల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చట్టం, 2002 ప్రకారం హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వద్ద తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకానికి సంబంధించిన నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/ఛార్జ్ చేయబడిన, మరియు హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న, క్రింద వివరించబడిన స్థిరాస్తులు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు లేదా హామీదారుల నుండి బకాయి ఉన్న మొత్తాలను వసూలు చేయడం కోసం 21-ఆగస్టు-2026 (ఇ-వేలం తేదీ) నాడు "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉన్నదో అలాగే" మరియు "ఏది ఎలా ఉందో అది" అనే ప్రాతిపదికన అమ్మబడతాయి. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనబడ్డాయి. పబ్లిక్ ఇ-వేలంలో పాల్గొనడానికి, బిడ్ ఫారంతో పాటు డిమాండ్ డ్రాఫ్ట్/RTGS/NEFT ద్వారా EMD చెల్లించాలి. ఈ బిడ్ ఫారాన్ని 20-ఆగస్టు-2026 తేదీన సా.5.00 గం.ల లోపు హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి బ్రాంచ్ కార్యాలయంలోని అధీకృత అధికారికి సమర్పించాలి; శాఖ కార్యాలయం: హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ నం: 407, 408 & 409, 4వ అంతస్తు, అశోక మై హోమ్ ఛాంబర్, కమర్షియల్ కాంప్లెక్స్, సింధీ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ – 500003.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు)/చట్టవారసుడు(లు) చట్టప్రతినిధి(లు) యొక్క పేరు | డిమాండ్ నోటీసు తేదీ / తేదీ ప్రకారం మొత్తం | స్వాధీన రకం (నిర్మాణాత్మక/ భౌతికం కింద) | రిజర్వ్ ధర / బయానా |
|---|---|---|---|---|
| HHFHYDHOU24000049034 // HHFHYDHOU24000048990 | అవంచ శ్రీదేవి, అవంచ శ్రీనివాస్ | 10-03-2026 రూ.58,94,926.63/- 13.07.2026 నాటికి | నిర్మాణాత్మకం | రూ.54,10,000/- / రూ.5,41,000/- |

ఆస్తి వివరాలు: "GVR ప్యారడైజ్" అని పిలువబడే కాంప్లెక్స్‌లోని 5వ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నం. 504 (1082 చదరపు అడుగుల విస్తీర్ణం – కామన్ ఏరియాతో సహా మరియు కార్ పార్కింగ్ కోసం 100 చదరపు అడుగుల స్థలం; దీనితో పాటు మున్సిపల్ నం. 18-8-396 నరహరి నగర్, ఉప్పుగూడ, హైదరాబాద్ వద్ద ఉన్న మొత్తం 630 చదరపు గజాల స్థలంలో 31.5 చదరపు గజాల అవిభాజ్య భూ వాటా కూడా ఇందులో ఉన్నాయి. ఫ్లాట్ నం. 504 సరిహద్దులు (PTIN నం. 1041812000): ఉత్తరం: ఫ్లాట్ నం: 503; దక్షిణం: బహిరంగ ప్రదేశం, తూర్పు: లిఫ్ట్, కారిడార్ & మెట్ల దారి; పడమర: బహిరంగ ప్రదేశం.

| రుణ ఖాతా నం. | పేరు | డిమాండ్ నోటీసు తేదీ / మొత్తం | స్వాధీన రకం | రిజర్వ్ ధర / బయానా |
|---|---|---|---|---|
| HHFHYDHOU24000050714 | మహేష్ కుమార్ గోయల్, హన్సా దేవి గోయల్, రాధా కృష్ణా ట్రేడర్స్ | 30-08-2025 రూ.87,30,834.41/- 13.07.2026 నాటికి | నిర్మాణాత్మకం | రూ.1,06,08,000/- / రూ.10,60,800/- |

ఆస్తి వివరాలు: 'పల్లవి DBR గార్డేనియా' లోని బ్లాక్-జి, 5వ అంతస్తులో ఉన్న నివాస ఫ్లాట్ నం. 504; 1632 చదరపు అడుగుల విస్తీర్ణం - కామన్ ఏరియాలతో సహా మరియు అన్ని సౌకర్యాలతో కూడిన ఒక కార్ పార్కింగ్ స్థలం; దీనితో పాటు మొత్తం 12,697 చదరపు గజాల లేదా 10,614.69 చ.మీ. స్థలంలో, 4232.3 చదరపు గజాల స్థలంలో భాగమైన 66.7 చదరపు గజాల లేదా 55.76 చ.మీ. అవిభాజ్య భూ వాటా కూడా ఇందులో ఉన్నాయి. హైదరాబాద్, తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, ఎల్.బి.నగర్ సర్కిల్, GHMC పరిధిలోని బండ్లగూడలో ఉన్న సర్వే నంబర్ 36/6లోని భూమి; దీనిపై 12-1-177/F, 12-1-177/D మరియు 12-1-177/E నంబర్లు కలిగిన కూల్చివేసిన ఇళ్లు ఉన్నాయి. సరిహద్దులు: ఉత్తర దిశ: సర్వే నంబర్ 36/6లోని భూమి. దక్షిణ దిశ: 40 అడుగుల వెడల్పు గల రహదారి, సర్వే నంబర్ 36/5లోని భూమి మరియు ప్లాట్ నంబర్లు 173 నుండి 191 వరకు. తూర్పు దిశ: ప్రభుత్వ భూమి. పశ్చిమ దిశ: సర్వే నంబర్ 36/6లో యజమానులకు చెందిన మిగిలిన భూమి.

నిబంధనలు మరియు షరతులు: ఈ-వేలం 21-ఆగస్టు-2026 (ఈ-వేలం తేదీ) నాడు ఉ.11:00 గం. తర్వాత పోర్టల్ ద్వారా జరుగుతుంది, ప్రతి 10 నిమిషాలకు పరిమిత పొడిగింపు ఉంటుంది. కొనుగోలుదారులు/బిడ్డర్లు EMD మొత్తాన్ని RTGS/NEFT ద్వారా గానీ లేదా "హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్/RTGS/NEFT రూపంలో గానీ జమ చేయవలసి ఉంటుంది. ఇ-వేలం ముగిసిన తర్వాత, విజయం సాధించని బిడ్డర్లకు EMD మొత్తం వాపసు ఇవ్వబడుతుంది. ఈ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులు: 1. ఈ-వేలం "ఉన్నది ఉన్నట్టుగా" & "ఉన్నది ఉన్నట్టుగా" & "ఏది ఉంటే అది" & "ఎటువంటి ఆధారం లేకుండా" అనే ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు "ఆన్‌లైన్‌లో" నిర్వహించబడుతుంది. 2. రిజర్వ్ ధర 25 లక్షల వరకు ఉంటే బిడ్ పెంపు మొత్తం రూ. 15,000 (పదిహేను వేలు మాత్రమే), రిజర్వ్ ధర 25 లక్షల పైన 50 లక్షల వరకు ఉంటే రూ. 25,000 (ఇరవై ఐదు వేలు మాత్రమే), రిజర్వ్ ధర 50 లక్షల పైన 1 కోటి వరకు ఉంటే రూ. 50,000 (యాభై వేలు మాత్రమే), మరియు రిజర్వ్ ధర 1 కోటి దాటితే రూ. 1,00,000 (1 లక్ష మాత్రమే) ఉంటుంది. 3. ఈ-వేలం M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిర్వహించబడుతుంది. శ్రీ ధరణి కృష్ణ – 9948182222 (హెల్ప్‌లైన్ నంబర్(లు): సపోర్ట్ ల్యాండ్‌లైన్ నంబర్ +91 1244302020/2021/2022/2023/2024) సపోర్ట్ మొబైల్ నంబర్లు: +917291981124/25/26 మరియు support@bankeauctions.com / andhra@c1india.com కు ఇ-మెయిల్ చేయండి) వారి వెబ్ పోర్టల్ https://bankeauctions.com లో. 4. సెక్యూర్డ్ క్రెడిటర్లకు తెలిసినంత వరకు ఆస్తిపై ఎటువంటి భారం లేదు. అయినప్పటికీ, బిడ్లు వేయాలనుకునే వారు తమ బిడ్లను సమర్పించే ముందు, ఆస్తిపై ఉన్న భారాలు, వేలం వేయబడిన ఆస్తి యొక్క టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల గురించి వారి స్వంతంగా విచారణ చేసుకోవాలి. ఈ విషయంలో, ఇ-వేలం ప్రకటన హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఎటువంటి నిబద్ధతను లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు అలా పరిగణించబడదు. 5. అధీకృత అధికారి/సురక్షిత రుణదాత ఏ మూడవ పక్షం వారి క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. ఈ అమ్మకం, ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ వడ్డీ అమలు చట్టం, 2002 క్రింద నిర్దేశించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది. ఈ-వేలం యొక్క ఇతర నిబంధనలు మరియు షరతులు ఈ క్రింది వెబ్‌సైట్‌లో ప్రచురించబడ్డాయి: www.herohousingfinance.com 6. ఆస్తి వివరాలు మరియు ఆస్తిని సందర్శించడానికి, శేఖర్ సింగ్/9711522275/ shekhar.singh@herohfl.com, ప్రథమేష్ తపసే/7304501990/prathmesh.tapase@herohfl.com లను సంప్రదించండి. 7. కాబోయే బిడ్డర్లు ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని, 13-ఆగస్టు-2026న ఉ.11.00 గం. నుండి మ.2.00 గం. మధ్య ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

**రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు 30 రోజుల అమ్మకం నోటీసు**

పైన పేర్కొన్న రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని, నేటి వడ్డీ మరియు ఖర్చులతో సహా వేలం తేదీకి ముందే చెల్లించాలి. అలా చేయడంలో విఫలమైతే, ఆస్తి వేలం వేయబడుతుంది మరియు ఏవైనా మిగిలిన బకాయిలు ఉంటే, వాటిని వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి వసూలు చేయడం జరుగుతుంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వెబ్‌సైట్ అయిన www.herohousingfinance.com లోని https://uat.herohomefinance.in/hero_housing/other-notice లో అందించిన లింక్‌ను చూడండి.
తేది : 19/07/2026 — హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి తరఫున
ప్రదేశం : హైదరాబాద్ — ప్రథమేష్ తపసే/7304501990/prathmesh.tapase@herohfl.com

# 24న భద్రాచలం కోర్టుకు డి.సిఎం భట్టి, మంత్రులు

## సీతారామ ప్రాజెక్టు సందర్శన కేసులో కోర్టు సమన్లు

**భద్రాచలం, జులై 18, ప్రభాతవార్త:** మూడేళ్ల క్రితం నమోదైన సీతారామ ప్రాజెక్టు సందర్శన కేసు మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలు ఈ నెల 24న భద్రాచలం కోర్టుకు హాజరుకానుండటంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ మొదలైంది. అధికారంలో ఉన్న మంత్రులు కోర్టుకు హాజరు కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. 2022లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ సీఎల్పీ పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టును సందర్శించేందుకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలను మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకోగా, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో మొత్తం 22 మంది కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదైంది. ఆ కేసు ఇప్పుడు విచారణ దశకు చేరుకుంది. శనివారం భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ కోర్టులో విచారణ జరిగింది. మొత్తం 22 మంది ముద్దాయిల్లో 12 మంది మాత్రమే కోర్టుకు హాజరయ్యారు. గైర్హాజరైన మిగిలిన ముద్దాయిలకు కోర్టు సమన్లు జారీ చేస్తూ జెలై 24న తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించింది. దీంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, దినసరి అనసూయ( సీతక్క) కోర్టుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు సంఘటితం కావాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు సంఘటితం కావాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రులకు లేఖలు రాసినట్లు మంత్రి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. జాతీయ వంట నూనెల మిషన్-ఆయిల్ పామ్ విజయవంతంగా కొనసాగి, ఆయిల్ పామ్ రైతులకు స్థిరమైన ఆదాయం లభించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ విధానపరమైన జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని వాటిలో పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల తరఫున సంయుక్తంగా ప్రధానమంత్రిని కలిసి ఆయిల్ పామ్ పంటకు కనీస హామీ ధర కల్పించేలా వత్తిడి తెచ్చేందుకు కలిసి రావాలని కోరారు. దేశంలో 6.50 లక్షల హెక్టార్ల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంలో ఇప్పటికే 2.73 లక్షల హెక్టార్లలో సాగు విస్తరించగా, అందులో దక్షిణాది రాష్ట్రాల వాటా 75 శాతం మేర 2.05 లక్షల హెక్టార్లు ఉందని వెల్లడించారు. దేశంలో వంటనూనెల స్వయం సమృద్ధి సాధనలో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలల ధరలు అంతర్జాతీయ క్రూడ్ పామ్ ఆయిల్ ధరలు, దిగుమతి సుంకాలపై ఆధారపడి ఉండటంతో రైతులు తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దిగుమతి సుంకాల్లో తరచూ మార్పులు చేయడం వల్ల రైతులకు లభించే ధరలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో రిజర్వేషన్ల ఉల్లంఘనపై చర్చ

## కమిషన్‌లో శాశ్వత నియామకాలకు ప్రతిపాదనలు

### రాష్ట్ర బిసి కమిషన్ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలో శాశ్వత నియామకాలు చేపట్టాలని కమిషన్ నిర్ణయించింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో రిజర్వేషన్ల ఉల్లంఘనపై పీసీబీ సమర్పించిన నివేదికపై కూడా కమిషన్ చర్చించింది. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ శనివారం ఉదయం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బి. బాల మాయ దేవి పాల్గొన్నారు. ఈ సమావేశంలోవివిధ అంశాలపై చర్చించినట్టు ఛైర్మన్ నిరంజన్ తెలిపారు. ప్రధానంగా బీసీ కమిషన్ కార్యాలయానికి ప్రస్తుతం డెప్యుటేషన్ ద్వారా వివిధ శాఖల నుండి ఉద్యోగులను నియమించుకొని తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నామని, కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి కమిషన్ విధివిధానాలు, పద్ధతులు, కులాల గురించి సంపూర్ణ అవగాహన కలిగివున్న సిబ్బంది కొరకు శాశ్వత ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని కమిషన్ నిర్ణయించిందని, ఈ విషయంలో ప్రభుత్వానికి కమిషన్ ప్రతిపాదనలు పంపించనున్నట్టు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని వచ్చిన ఫిర్యాదుపై పీసీబీ వారు సమర్పించిన నివేదికపై కమిషన్ చర్చించిందన్నారు. అనాథలను గుర్తించడానికి వయస్సు పెంపు, సాతాని పదం తొలగింపు విషయంలో కమిషన్ ఇటీవల నిర్వహించిన విచారణపై కూడా కూలంకషంగా చర్చించినట్టు ఛైర్మన్ నిరంజన్ తెలిపారు.

# బిసి కళాకారులను ప్రోత్సహించండి

## కులవృత్తుల మేళాకు విశేష స్పందన

### మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** బిసి కళాకారులను ప్రోత్సహించాలని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కులవృత్తుల మేళాకు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని మంత్రి తెలిపారు. బోనాల పండుగకు అవసరమైన కుండలు, బుట్టలు, మట్టి పాత్రలతో పాటు సంప్రదాయ వస్తువులను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తూ ప్రజలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 60 స్టాళ్లతో 15 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కులవృత్తుల మేళాను నేడు ఆదివారం సెలవు దినం సందర్భంగా కుటుంబ సమేతంగా సందర్శించి, బీసీ వర్గాలకు చెందిన కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కొను గోలు చేసి ప్రోత్స హించాలని మంత్రి ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వం లో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదాయ కుల వృత్తులకు నూతన ఊతమిస్తూ, బీసీ వర్గాలకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించుకునేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ వృత్తులకు ప్రోత్సాహం లభించడంతో పాటు వేలాది మంది కళాకారుల జీవనోపాధికి భరోసా కలుగుతుందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానంలో అంత ర్భాగంగా ఉన్న అనేక కులవృత్తులు కనుమరుగుకాకుండా కాపాడేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు.

ఈ వృత్తులు రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షి ంచడమే కాకుండా పర్యావరణహితమైన, ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రోత్సహిస్తాయని అన్నారు. ఈ ప్రదర్శనలో టెర్రకోట ఉత్పత్తులు, మట్టి పాత్రలు, జనపనార ఉత్పత్తులు, మేదర బుట్టలు, గద్వాల్ చీరలు, పోచంపల్లి ఇకత్ చేనేత వస్త్రాలు, నిర్మల్ బొమ్మలు, నిర్మల్ చిత్రకళా ఉత్పత్తులు, వెండి ఫిలిగ్రీ కళాఖండాలు, వరాహి హస్తకళ ఉత్పత్తులు, వరంగల్ దుర్రీలు, నారాయణపేట చేనేత వస్త్రాలు, పెంబర్తి ఇత్తడి కళాఖండాలు, సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలోని సేంద్రియ ఆహార ఉత్పత్తులు, రానున్న వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి వినాయకవిగ్రహాలు, పూసల కళాఖండాలు, సంప్రదాయ ఔషధాలు, విశ్వకర్మ కళాకారుల ఉత్పత్తులు, ప్రభుత్వ విజయ డెయిరీ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు.

# గుడిసెలు లేని రాష్ట్రమే లక్ష్యం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు

## రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### రూ. 185 కోట్లతో రహదారుల నిర్మాణాలకు శంకుస్థాపన

### విద్య, వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం : ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**పరిగి, జులై 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండేలా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం పరిగి నియోజకవర్గంలో రూ. 185.15 కోట్ల వ్యయంతో హెచ్ఏఎమ్ ద్వారా రోడ్ల నిర్మాణాల కొరకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్‌పూర్ గేట్ సమీపంలో పలు రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలాకాన్ని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ శాసనమండలి ఛీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆవిష్కరించారు. అనం తరం పరిగి పట్టణ కేంద్రంలోని ఏబీఎస్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో మంత్రులు, నేతలు పాల్గొన్నారు. రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేని విధంగా, ఇండ్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించి రాష్ట్రవ్యాప్తంగా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రోడ్ల అభివృద్ధి కొరకు వికారాబాద్ జిల్లాకు రూ. 900 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాల కొరకై అత్యధిక నిధులను కేటాయించి, నిర్మాణ పనులను వేగవంతం చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పరిగి నియో జకవర్గానికి రూ.184.15 కోట్ల రూపాయలను మంజూరు చేసి, రహదారి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలియజేశారు. రోడ్ల సౌకర్యం మెరుగ్గా ఉంటే పరిశ్రమలు, వ్యాపారాలు వృద్ధి చెంది, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. రోడ్లను విస్తరిస్తే ప్రమాదాలను నివారించొచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇవ్వడంతోపాటు సన్నబియ్యాన్ని పంపిణీ జరుగుతుందని, రూ.500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లను ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రూప్-1, గ్రూప్-2 తదితర పరీక్షలు నిర్వహించి 67,773 మందికి ఉద్యోగ అవకాశాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని మంత్రి తెలిపారు. పరిగి లక్ష్మీదేవి పల్లి కొందుర్గ ప్రాజెక్టును పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. పరిగి ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలను పెంచేలా కృషి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రెండు లక్షల రూపాయల రైతు రుణ మాఫీని ప్రభుత్వం అమలు చేసిందని, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందించామని తెలిపారు. రాష్ట్రంలో 90 శాతం కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ప్రభుత్వం అందిస్తుందని మంత్రి అన్నారు.

# దేశంలోనే అత్యుత్తమంగా ప్రభుత్వ పాఠశాలలు

## మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను శనివారం మంత్రి సందర్శించారు. పాఠశాలలోని విద్యా, క్రీడా, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు క్రికెట్ ఆడి అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అజహరుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల మధ్య గడపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం నెలకొందన్నారు. అలాగే డిజిటల్ తరగతి గదులు, ప్రయోగ శాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలతో పాటు బాస్కెట్బాల్, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న ఈ అధునాతన అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. జీవితంలో విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

# తెలంగాణపై దృష్టి సారించిన బిజెపి

## రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి: పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి అభయ్

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు బిజెపి కీలక అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో కీలకంగా ఉన్న ఇద్దరి నేతల మధ్య విభేదాలను తొలగించి, అందరినీ ఒక తాటిపైకి తీసుకు రావాలని ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. అందులో భాగంగానే ఎంతోకాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిరింది. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు రంగంలోకి దిగిన రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ శనివారం ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వ హించారు. ఎంపి లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. బండి సంజయ్ తనకు, తన వర్గానికి పదవులు రాకుండా చేస్తున్నారని, రాష్ట్రంలో సరిగ్గా తిరగనివ్వడం లేదని ఈటల రాజేందర్ పేర్కొనగా, తనకు అధ్యక్ష పదవి పోవడానికి ఈటల రాజేందర్ కారణమంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నట్లు వార్తలొచ్చాయి. శనివారం ఎంపి లక్ష్మణ్ నివాసంలో సమావేశం అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ మీడియా ముందుకువచ్చారు. భేటీ అనంతరం మీడియా ముందుకు వచ్చిన ఇద్దరు నేతలు తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బిజెపినే అని ధీమా వ్యక్తం చేశారు.

# ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్‌లో 10వ స్థానంలో తెలంగాణ

## నీతిఆయోగ్ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్‌లో దేశంలో తెలంగాణ 10వ స్థానంలో నిలిచింది. మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరచాల్సిన కీలక రంగాలుగా గుర్తించడంతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో ఉన్న వర్గంలో ఉంచారు. ఈ మేరకు నీతి ఆయోగ్ తాజా నివేదిక వెల్లడించింది. నీతి ఆయోగ్ యొక్క ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ నెస్ ఇండెక్స్-2026లో 47.3 ఓవరాల్ స్కోరుతో ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కెలా తెలంగాణ 10వ స్థానంలో నిలిచింది. పెద్ద రాష్ట్రాల విభాగంలో ముందంజలో ఉన్న కేటగిరీలో తెలంగాణ చోటు దక్కించుకోవడం విశేషం. గుజరాత్ 56.6 స్కోరుతో అగ్రస్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (53.7), తమిళనాడు (53.3) నిలిచాయి. గోవా, ఒడిశా మొదటి ఐదు స్థానాలను పూర్తి చేశాయి. గుజరాత్ పనితీరుకు దాని మౌలిక సదుపాయాలు, ఆర్థిక పటిష్టత, నియంత్రణ వ్యవస్థ, విధానపరమైన చర్యలే కారణమని నివేదిక పేర్కొంది. ఎగుమతుల పనితీరు, పెట్టుబడి అవగాహన ఒప్పందాల మార్పిడిలో తమిళనాడు ఉత్తమ పనితీరు కనబరిచింది. ఈ నివేదిక ప్రకారం, పెట్టుబడిదారుల అభిప్రాయం, పాలనా చర్యలు, వ్యాపార సౌకర్యాలను ప్రతిబింబించే సంస్థాగత వాతావరణం, వ్యాపార వాతావరణ సూచికలలో తెలంగాణ సాపేక్షంగా బాగా రాణించింది. అయితే, మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా లాజిస్టిక్స్, కనెక్టివిటీ, అలాగే వనరుల లభ్యత, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలలో రాష్ట్రం మెరుగుపడగలదని ఈ సూచిక గుర్తించింది. కాగా పెట్టుబడులను ఆకర్షించి, నిలబెట్టుకోవడంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సామర్థ్యాన్ని నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం, పెట్టుబడిదారుల అభిప్రాయం, పాలనా చర్యలు, వ్యాపార సౌకర్యాలను ప్రతిబింబించే సంస్థాగత, వ్యాపార వాతావరణ సూచికలలో తెలంగాణ సాపేక్షంగా బాగా రాణించింది. అయితే, మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా లాజిస్టిక్స్, కనెక్టివిటీ, అలాగే వనరుల లభ్యత, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలలో రాష్ట్రం మెరుగుపడగలదని ఈ సూచిక గుర్తించింది.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

## అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా కొవ్వొత్తులతో నిరసన

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రివర్గం నుంచి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా డిమాండ్ చేశాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యావేత్త, శాస్త్రవేత్త, పర్యావరణ ఉద్యమ కారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను బలవంతంగా భగ్నం చేసి ఆసుపత్రికి తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆయనకు సంఘీభావంగా మూడు సంఘాల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో శనివారం రాత్రి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రజనీకాంత్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రవేశ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నీట్, సీయుఈటీ వంటి పరీక్షల నిర్వ హణలో చోటుచేసుకున్న అవకతవకలు, విద్యార్థుల ఆందోళనలు, ప్రజల ఆగ్ర హాన్ని అణచివేయడానికి సోనమ్ వాంగ్‌చుక్ వంటి ఉద్యమ కారులను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం అత్యంత నిరంకుశచర్య అని విమర్శించారు.

# మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోస్తే దిగువ జనావాసాల భద్రతకు ముప్పు

## నీటిపారుదల శాఖ మంత్రితో సమావేశమైన రిటైర్డు ఇంజినీర్లు

**హైదరాబాద్, జులై 18,ప్రభాతవార్త:** మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోస్తే దిగువ జనావాసాల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ మంత్రితో రిటైర్డు ఇంజినీర్లు ఆందోళన వ్యక్తంచేసినట్లు తెలిసింది. శనివారం మధ్యాహ్నం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన మేడిగడ్డ ఇన్‌ఫ్లోస్‌పై సమీక్ష మంత్రి చాంబర్‌లో ఉన్నతాధికారులతో కీలక సమావేశం జరిగింది. మేడిగడ్డ బ్యారేజీకి వస్తున్న నీటి ప్రవాహాలపై సమగ్ర సమీవర్షాకాల పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు కార్యాచరణపై మంత్రి దిశానిర్దేశం చేశారు. సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ రూపొం దిస్తున్న ప్రభుత్వం రిటైర్డు ఇంజినీర్ల అభిప్రాయం కూడా స్వీకరిచింది. రాజ కీయ ఒత్తిడిలకు లొంగకుండా ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా నీటిపారుదల శాఖ అప్రమత్తంగా చర్యలు చేపట్టాలని రిటైర్డు ఇంజనీర్లు సలహాఇచ్చినట్లు తెలిసింది. మేడిగడ్డ పరిస్థితులపై నిరంతర సమీక్ష కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్, ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు సమా వేశంలో పాల్గొన్న ఈ సమావేశంలో రిటైర్డు ఇంజనీర్లు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలపై అధికారులకు మంత్రికి సలహాలు అందించారు.

# ఇహెచ్‌సిటి వెబ్‌సైట్ తాత్కాలికంగా నిలిపివేత

## సాంకేతిక సమస్యలంటూ ప్రకటించిన అధికారులు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన హెల్త్ స్కీమ్‌కి సంబంధించిన వెబ్‌సైట్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్ట్(ఈహెచ్‌సీటీ) ద్వారా హెల్త్‌కార్డులను జారీ చేయడం కోసం రూపొందించిన వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వెబ్‌సైట్‌ను సోమవారం వరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. శుక్రవారం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ కోసం నూతన ఎంప్లాయీ హెల్త్‌స్కీమ్ (ఎన్ఈహెచ్ఎస్)ను రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉద్యోగులకు హెల్త్ కార్డులను జారీ చేశారు. ఉద్యోగులు తమ హెల్త్‌కార్డులను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ప్రస్తుతం హెల్త్ కార్డులను డౌన్‌లోడ్ చేసే సమయంలో పాత డేటా ఆధారంగా కార్డులు జనరేట్ అవుతుండటంతో విషయాన్ని ఈహెచ్‌సీటీ అధికారుల దృష్టికి ఎఫ్ఎఫ్ఎస్‌సీ ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు తీసుకు వెళ్లడం జరిగింది. సాంకేతిక సమస్యను పూర్తిగా పరిష్కరించి, తాజా డేటాతో సరైన హెల్త్ కార్డులు రూపొందేలా చర్యలు చేపట్టిన అనంతరం సోమవారం వెబ్‌సైట్‌ను తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు ప్రకటించారు.

# హైదరాబాద్‌లో మరో 30 ట్రాఫిక్‌పెట్రోల్ బైక్‌లు

## కమాండ్ కంట్రోల్‌లో ప్రారంభించిన కొత్వాల్ సజ్జనార్



**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో మరో 30 అధునాతన ట్రాఫిక్ పెట్రోల్ బైక్‌లను అందుబాటులోకి తెచ్చారు. సిటీ కొత్వాల్ సజ్జనార్ శనివారం కమాండ్ కంట్రోల్‌లో వీటిని లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ కొత్తగా అందుబాటులోకి వచ్చిన బైకుల వల్ల రహదారి భద్రత మరింత పెరుగుతుందని అన్నారు. దీంతో పాటు పలు ప్రాంతాలలో ట్రా ఫిక్ రద్దీని తగ్గిస్తుందదని ఆయన తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్, సిటీ ట్రాఫిక్ పోలీసు విభాగం సంయుక్తంగా వీటిని తెచ్చి నట్లు ఆయన చెప్పారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను త్వరితగతిన తొలగించడానికి, నిబంధనలను పటిష్టం చేయడానికి, అత్యవసర సేవల ను అందించడానికి కొత్తగా 30 బైక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. సీఎస్ఆర్ నిధుల కింద రూ.కోటి 60 లక్షల వ్య యంతో వీటిని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన బైక్‌లతో సిటీ ట్రాఫిక్ విభాగంలో వున్న బైకుల సం ఖ్య 80కి చేరిందని ఆయన అన్నారు. ఈ బైక్‌లను ఎన్‌సీసీ అర్బన్, వెకా, రత్నదీప్ రిటైల్, కమల్ వాచ్ కంపెనీ, బృహస్పతి టెక్నాలజీస్ ప వన్ వాచ్ కంపెనీలు అందించాయని ఆయన తెలిపారు. సిసిటివిల ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తూ ప్రధాన రహదారులు, ఫ్లైఓవర్లపై వాహనాలు మొరాయించినా లేదా ప్రమాదాలు జరిగినా కొత్త పెట్రోల్ బైక్‌లు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దుతాయని ఆయన చెప్పారు. సైరన్లు అమర్చిన ఈ వాహనాల్లోని సిబ్బంది అక్రమ పార్కింగ్, తోపుడు బండ్లను తొలగించి, అంతర్గత రహదారులలోని ట్రాఫిక్ జామ్‌లను క్రమబద్ధీకరిస్తారని ఆయన తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించడానికి హెచ్‌సీఎస్‌సీ ద్వారా ఆరు నెలల్లో 120 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను నియమించినట్లు ఆయన వివరించారు. మహిళల రక్షణ కోసం రెండు నెలల క్రితం ప్రారంభించిన గస్తీ వాహనాలను కమిషనర్ ప్రస్తావించారు. పూర్తిగా మహిళా సిబ్బందితో నడిచే ఈ వాహనాలు ప్రస్తుతం 10 అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో ప్రతి పోలీస్ స్టేషన్‌కు పర్యావరణహిత ఎలక్ట్రిక్ నాలుగు చక్రాల వాహనాలను విస్తరించాలనే ప్రణాళికలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

అనంతరం కార్యక్రమానికి సహకారం అందించిన 45 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను కమిషనర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిపి ట్రాఫిక్ జోయల్ డేవిస్, ట్రాఫిక్ డిసిపిలు రాహుల్ హెగ్డే, అవినాష్ కుమార్, కాజల్, హెచ్‌సీఎస్సీ సెక్రెటరీ జనరల్ శేఖర్ రెడ్డి, ట్రాఫిక్ ఫోరం కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నుండి గట్టెక్కేలా రైతు డిస్కంకు ఉన్నతస్థాయి కమిటీ

## ఇప్పటికే రూ.32 వేల కోట్ల అప్పులు అప్పగింత

### స్మార్ట్ మీటర్లకు రూ.1,300 కోట్లు అవసరం

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న కొత్తగా ఏర్పాటు చేసిన ఉచిత రైతు విద్యుత్ పంపిణీ సంస్థను వాటి నుండి గట్టెక్కించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగా ఈ ఉచిత విద్యుత్ పంపిణీ సంస్థను బలోపేతం చేయడంతో పాటు, ఆర్థిక కష్టాలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పర్యవేక్షణకు ఒక హై లెవిల్ కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షునిగా వ్యవహరిం చనుండగా, ఆర్థిక, విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, మున్సిపాలిటీ తదితర శాఖలకు చెందిన సీనియర్ అధికార్లను సభ్యులుగా నియమించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈ కమిటీ రాష్ట్ర విద్యుత్ రంగానికి సంబంధించిన విధానపరమైన అంశాలతో పాటు, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం, వాటి నుండి బయటపడేందుకు చేపట్టాల్సిన చర్యలకు సం బంధించి సిఫార్సు లు చేయనుంది. కాగా కొత్త డిస్కం పరిధిలోకి రూ.4,929 కోట్ల ఆస్తులతోపాటు, రూ.32వేల కోట్ల అప్పులను ప్రభుత్వం బదలీ చేసింది. 5,22,479ల డీటీఆర్‌ల ఖరీదు రూ.2,792 కోట్లు కాగా, 2,61,240 కిలోమీటర్ల ఎల్‌టీ లైన్ల విలువ రూ.2,137 కోట్లుగా తేల్చింది. కొత్త డిస్కం పరిధిలోని ప్రతి డీటీఆర్ కు స్మార్ట్‌మీటర్ బిగించనున్నారు. ఒక్కో మీటర్‌కు రూ.25 వేలు అవుతాయని అంచనా వేసి, మొత్తం డీటీఆర్‌ల స్మార్ట్ మీటర్లకు రూ.1,306 కోట్లు అవుతాయని లెక్కతీశారు.

రైతులు, గృహజ్యోతి తదితర పథకాలకు ఏటా రూ.16 వేల కోట్ల విద్యుత్ అవసరం అవుతుందని అంచనా. ఈ మొత్తాన్ని సర్కార్ చెల్లిస్తామంటోంది. అయితే విద్యుత్ ఉద్యోగులు, నిపుణుల అంచనాల ప్రకారం రెండు డిస్కం పరిధి నుంచి ఈ మొత్తం దాదాపు రెండింతలు ఉంటుందని అంటున్నారు. ఇప్పటి వరకు మిగిలిన మొత్తం విద్యుత్‌ను అంతర్గతంగా ఇతర వాణిజ్య అవసరాల నుంచి సర్దుబాటు చేస్తున్నా రని చెబుతున్నారు. ఉచితాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఈ డిస్కంకు కేవలం రూ.16 వేల కోట్లు మాత్రమే సర్దుబాటు చేస్తే మిగిలిన మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దానికి తోడు సర్కార్ చెల్లింపులు ఆలస్యం అయితే నెల వారి జీతాలకు కూడా కటకట ఏర్పటయ్యే అవకాశం ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల నుండి బయటపడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై హై లెవిల్ కమిటీని వేయాలని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక నిర్ణయానికి రావడమే కాకుండా రెండు మూడు రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు కూడా విడుదల చేయనున్నట్లు వెల్లడవుతోంది.

# ఫ్యూచర్ సిటీలో ఫిక్కీకి ఎకరం స్థలం, శిల్పారామం పక్కన 1,000 గజాలు

**మహిళా సాధికారత కోసం మరొక ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తాం**

**త్వరలో 22 జిల్లాల్లో కార్పొరేట్ స్థాయిలో మహిళా శక్తి భవనాలు**

**ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ మహిళా పారిశ్రామికవేత్తలతో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూలై18:** మహిళా శక్తి దేశానికే మా ప్రభుత్వ బలం! మహిళల మద్దతుతోనే 2023 డిసెంబర్‌లో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డిలో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ మహిళా పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసేందుకు 22 జిల్లా కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నాం... త్వరలోనే ప్రారంభిం చుకోబోతున్నాం ప్రకటించారు. ఈ ఇందిరా మహిళా శక్తి భవనాలను శిక్షణ, మార్కెటింగ్, వ్యాపారానికి కేంద్రంగా పనిచేసేలా కార్పొరేట్ హంగులతో నిర్మిస్తున్నామని తెలిపారు. హైటెక్ సిటీ ప్రాంతంలో శిల్పారామంకు అనుకుని రూ.1,000 కోట్ల విలువైన స్థలాన్ని ఇందిరా మహిళా శక్తి బజార్ నిర్వహించడానికి కేటాయిం చామని, ప్రత్యేక సదుపాయంలో, గ్రామీణ హస్తకళలు, సాంప్రదాయ ఉత్పత్తులను విక్రయించడానికి మహిళా స్వయం సహాయక బృందాలకు ప్రత్యేకంగా కేటాయించిన 150కిపైగా దుకాణాలు విజయవంతంగా నడుస్తున్నాయని చెప్పారు. అదే స్ఫూర్తితో మహిళా సాధికారత కోసం ఫిక్కీ మహిళల అభ్యర్థనలను అత్యంత ప్రాముఖ్యతతో నెరవేరుస్తామని, ఫిక్కీ ప్రధాన కార్యాలయం నిర్మించుకోవడానికి శిల్పారామం పక్కనే వెయ్యి గజాల స్థలాన్ని కేటాయిస్తామని చెప్పారు. హైటెక్ సిటీ, సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) కార్యాలయానికి మధ్యలో ఫిక్కీ కార్యాలయం ఆ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందన్నారు. దీంతో పాటు ఫిక్కీని ఈ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగస్వామిని చేసే ఆలోచనతో భారత్ ఫ్యూచర్ సిటీలో ఫిక్కీకి ఒక ఎకరం స్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించారు. మహిళా పారిశ్రామికవేత్తలతో ప్రతి మూడు నెలలకోసారి సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.తెలంగాణలో మహిళా పొదుపు సంఘాలు సరికొత్త విప్లవాన్ని సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలో దాదాపు 67 లక్షల సంఘాలు ఉన్నాయి. వీటికి రూ.16,000 కోట్ల రుణాలు అందాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 27,000 ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళా స్వయం సహాయక బృందాలకు అప్పగించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సిఎం సలహాదారు రామకృష్ణా రావు, ఎఫ్ఎల్ వో జాతీయ అధ్యక్షురాలు పూజా గర్గ్, ఎఫ్ఎల్ వో హైదరాబాద్ చైర్పర్సన్ సీతారెడ్డి గడ్డం, సహా అనేక మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు

## పారదర్శకంగా నియామకాలు జరగాలి

**పోలీసు రిక్రూట్‌మెంట్, శిక్షణ, కంప్యూటర్ సర్వీసెస్ విభాగాలపై డిజిపి సివి ఆనంద్ సమీక్ష**

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగం త్వరలో ఏడు వేల పోస్టులకు పైగా భర్తీలు చేబట్టనుండడంతో పోలీసు రిక్రూట్‌మెంట్, శిక్షణ, కంప్యూటర్ సర్వీసెస్ విభాగాలపై డిజిపి సి.వి. ఆనంద్ శనివారం సమీక్షించారు. ఈ సమావేశంలో పోలీసు రిక్రూట్‌మెంట్ చైర్మన్ శ్రీనివాసరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి ఆనంద్ మాట్లాడుతూ త్వరలో జరిగే పోలీసు నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎక్కడా చిన్నపాటి అవకతవకలకు తావుండకూడదని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన కసరత్తులు చేబట్టాలని, భర్తీల ప్రక్రియ విశ్వసనీయంగా వుండాలని ఆయన కోరారు. తెలంగాణ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఇప్పటి వరకు చేపట్టిన భర్తీలలో ఎక్కడా అవకతవకలు వెలుగు చూడలేదని, ఇది బోర్డు ఘనతగా ఆయన తెలిపారు. 2022లో 16,654 పోస్టులను భర్తీ చేసిన ఘనత బోర్డుదేనని ఆయన అన్నారు. ఇప్పటి వరకు జరిగిన భర్తీల్లో 95 శాతం పోస్టులు కానిస్టేబుళ్లకు సంబంధించినవి కాగా ఐదు శాతం ఎస్ఐలకు సంబంధించినవని ఆయన తెలిపారు. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుతో పాటు శిక్షణ విభాగం పనితీరు మరింత మెరుగు పడాలని, నేరాల నివారణలో కీలకంగా వున్న సిసిటిఎన్ఎస్ విభాగం పటిష్టంగా అమలు చేయాలని, పోలీసు కంప్యూటర్ సర్వీసెస్ విభాగం కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని డిజిపి ఆదేశించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూతన కమ్యూనికేషన్ల సెట్లను డిజిపి ఆనంద్ ఆవిష్కరించారు.

## వచ్చే వారం ఖమేనీ సంతాపసభకు హాజరుకానున్న మొజ్తబా

**టెహ్రాన్, జూలై 18:** ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ ఇరాన్– అమెరికా



యుద్ధం అనంతరం ఇప్పటివరకు బహిరంగంగా కనిపించకపోవడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. యుద్ధం ప్రారంభ దశలో జరిగిన దాడుల్లో మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీఖమేనీ మరణించిన తర్వాత మొజ్తబా ఖమేనీ దేశ అత్యున్నత పదవిని చేపట్టారు. అయితే బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆయన ప్రజల ముందుకు రాకపోవడంతో పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాతో కొనసాగుతున్న యుద్ధం ముగిసే వరకు మొజ్తబా బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండే అవకాశముంది. ఇరాన్ ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం, మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ స్మారక సభను ఈ నెల 23న సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు టెహ్రాన్‌లో నిర్వహించనున్నామని పేర్కొంటూ ఆయనను అమరవీరుడు ముజాహిద్ ఇమామ్‌గా ప్రకటించింది. ఈ కార్యక్రమానికి మొజ్తబా ఖమేనీ స్వయంగా హాజరవుతారా లేదా అనే విషయంపై ఇప్పటికీ స్పష్టత లేదు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ప్రజల ముందుకు రాక పోవడంతో ఈ కార్యక్రమంపై అంతర్జాతీయ మీడియా దృష్టి కేంద్రీకృతమైంది. మొజ్తబా ఈ సంతాపసభలో పాల్గొంటారనే ప్రముఖంగా వినిపిస్తోంది.

## క్యూర్ పరిధిలో పైలట్‌గా అమలు : సిఎం రేవంత్

# కల్తీ నిరోధానికి కఠిన చట్టం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై18:** ఆహార, ఔషధాల కల్తీల నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు అన్ని కల్తీల బారిన పడుతుండడంతో ప్రతి ఒక్కరూ అనారోగ్యాల బారిన పడుతున్నారని సీఎం అన్నారు. తెలంగాణ ఆహార కల్తీ, ఔషధ నియంత్రణ చట్టం (టిజిఎఫ్ఏడిసిఏ)పై ఎంసీహెచ్ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు, పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం తెలిపారు. ఎరువులు, పురుగు మందుల భారీ వాడకంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో పలురకాల ఉత్పత్తులు అమ్ముతున్నారని, అధిక ధరలు ప్రజలు వాటిని కొంటున్నా... అవి సేంద్రియ ఉత్పత్తులే అని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు.

ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలను సందర్శించి అక్కడి విధానాలను అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఆయా అధ్యయనాల ఆధారంగా ఒక సమగ్రమైన నివేదికను తయారు చేయాలన్నారు. దానిపై బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రమైన చర్చ చేపడతామని సీఎం తెలిపారు. శాసనసభలో చర్చతో పాటు ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించాలని సీఎం తెలిపారు. కల్తీలకు సంబంధించి సమగ్ర సమాచార సేకరణకు విజిల్ బ్లోయర్లను నియమించాలని, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇక్కడ నిబంధనలు అమలు చేసి వాటి అమలులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సి.వి.ఆనంద్, సీఎం సలహాదారు, ఎక్స్ ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, ఎన్.శ్రీధర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నీట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన గురుకుల పాఠశాలల విద్యార్థులకు సిఎం అభినందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** నీట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల (టిజిఎస్ డబ్ల్యు ఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల విద్యార్థులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అభినందిం చారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నతాధికారులతో కలిసి విద్యార్థులు



ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్య మంత్రిని మర్యాద

## కేంద్రానికి 600 ఎకరాలను బదలాయించిన బెంగాల్ సర్కారు

**సిలిగురి కారిడార్ భద్రతపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమీక్ష**

**సరిహద్దు ప్రాంతాల సందర్శన, బిఎస్ఎఫ్ సిబ్బందితో మాటామంతి**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** దేశంలోని ఈశాన్య రాష్ట్రాలను ఇతర ప్రాంతాల్లో కలిపే రోడ్డు మార్గం సిలిగురి కారిడార్ (చికెన్‌నెక్) భద్రతపై బెంగాల్ పర్యటనలో వున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బంగ్లాదేశ్‌కు సరిహద్దులో గల పలు గ్రామాలను ఆయన సందర్శించి అక్కడ భద్రత పర్యవేక్షిస్తున్న బిఎస్ఎఫ్ సిబ్బందితో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చికెన్‌నెక్ రహదారి భద్రతపై కేంద్రం మరోసారి దృష్టి సారించింది. బెంగాల్‌లో తాము అధికారంలో వస్తే ఈ మార్గంలో గల కొంత భూభాగాన్ని బిఎస్ఎఫ్ పరిధిలోకి తీసుకువస్తామని బిజెపి ప్రకటించడం తెలిసిందే. అనుకున్నట్లుగానే బెంగాల్‌లో బిజెపి అధికారంలో రాగా వెనువెంటనే చికెన్‌నెక్ మార్గంలో భద్రతను కట్టుదిట్టం చేసి, సమీప ప్రాంతాలలో బంగ్లా నుంచి చొరబాట్లను పూర్తిగా నిలిపివేయడం విదితమే. చికెన్‌నెక్ మార్గం ప్రాంతంలో బిఎస్ఎఫ్ సిబ్బంది పహారా, వాహనాల రాకపోకలు మరింత సులవయ్యేందుకు వీలుగా 600 ఎకరాల ప్రభుత్వ భూమిని కేంద్రానికి బెంగాల్ సర్కారు బదలాయించింది. ఈ నేపథ్యంలో చికెన్ నెక్ మార్గంలో గల అక్రమ చొరబాట్లకు సంబంధించిన అన్ని పాయింట్లను మూసివేసి అక్కడ సాయుధ బలగాలను మోహరించారు.

చికెన్ నెక్ ప్రాంతం భారత్‌తో పాటు బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్‌లకు ఎంతో కీలకమైనది. బెంగాల్ సర్కారు చికెన్ నెక్ భద్రతపై తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ ప్రాంతంలో గల జాతీయ రహదారిపై ఇకముందు బిఎస్ఎఫ్ పహారా నిరంతరం కొనసాగుతుంది. కేవలం 60 కిలోమీటర్ల దూరం వున్న ఈ మార్గం కొన్నిచోట్ల వెడల్పు 20 నుంచి 22 కిలోమీటర్లు మాత్రమే వుండడం గమనార్హం. ఈశాన్య రాష్ట్రాలు అసోం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మిజోరం, మణిపూర్, నాగాలా ండ్, త్రిపుర, సిక్కింలకు వెళ్లాలంటే ఏకైక రోడ్డు మార్గం ఇదే కావడం విశేషం. ఈ ప్రాంతంలో అమిత్ షా పర్యటించి సరిహద్దు ప్రాంతాలను సందర్శించి బిఎస్ ఎఫ్ సిబ్బందితో మాట్లాడి అక్కడి పరిస్థితులను వాకబుచేశారు. అమిత్ షా వెంట బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి సహా బిఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి తెలంగాణను దోచుకుంటున్నాయి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణ సమాజాన్ని, నిరుద్యోగ యువతను దగా చేయడంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి ఉన్న బొమ్మాబొరుసు లాంటివని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు 'దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు' రాష్ట్ర సంపదను దోచుకుంటూ ప్రజలను పూర్తి స్థాయిలో మోసం చేస్తున్నాయని విమర్శించారు. పదేళ్ల పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచిన బిఆర్ఎస్.. కేటీఆర్, ఇవాళ ఏ మొహం పెట్టుకొని సరూర్‌నగర్‌లో నిరుద్యోగ సంగ్రామ సభ పెడుతున్నారని కాసం వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ఇది నిరుద్యోగుల కోసం పెట్టిన సభ కాదని, బిఆర్ఎస్ నాయకుల ఉద్యోగాలు పోయి, వాళ్ల కుటుంబాలు నిరుద్యోగ పాలవ్వడంతో.. మళ్లీ అధికారం ఎలా సంపాదించాలనే స్వార్థంతో పెట్టిన సభ మాత్రమేనని స్పష్టం చేశారు. 'ఇంటికో ఉద్యోగం', 'కేజీ టు పీజీ ఉచిత విద్య', 'దళితుడే ముఖ్యమంత్రి' అంటూ నమ్మించి మోసం చేసిన ఘనత బిఆర్ఎస్‌ది కాదా అని నిలదీశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు శ్రీధర్ రెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి, బిజెపి మీడియా ప్యానలిస్ట్ మహేష్ నామానీ, ఓయూ జేఏసీ కన్వీనర్ సురేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలను నిర్బంధ శిబిరాలుగా మార్చి, విద్యార్థులను టార్చర్ పెట్టిన కెసిఆర్, కెటిఆర్ ఇవాళ నిరుద్యోగుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

## ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్‌కు కొత్తగా 4,347 సీట్లు మంజూరు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2026 ఇంజనీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్‌కి కొత్తగా 4,347 సీట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 17 బ్రాంచ్‌ల్లో కొత్తగా ఈ సీట్లకు అనుమతిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెండో విడతలో 31,834 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. రెండో విడతలో స్లాట్ బుకింగ్ శుక్రవారం అవకాశమిచ్చారు. శనివారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించగా 2622 మంది వెరిఫికేషన్‌కి హాజరైనట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. నేటితో వెబ్ ఆప్షన్ల గడువు ముగియనుంది. ఇప్పటి వరకు 27,197 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఈ నెల 22న రెండో విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య పెరుగుతోంది

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటళ్ల పనితీరు మెరుగుపడిందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మెరుగైన వైద్య సేవలు అందిస్తుండడంతో ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చే సంఖ్య కూడా పెరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. అదే సమయంలో ప్రైవేటు హాస్పిటళ్లకు వెళ్లే పేషెంట్ల సంఖ్య తగ్గుతున్నట్టు ప్రైవేటు హాస్పిటళ్ల యజమానులు చెబుతున్నారని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో పనిచేసేందుకు డాక్టర్లు ఆసక్తి చూపుతున్నారని, ఇటీవల జరిగిన డాక్టర్ల రిక్రూట్‌మెంట్లతో ఈ విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటళ్లు సహా వంద బెడ్లు కలిగిన అన్ని ప్రభుత్వ హాస్పిటళ్ల సూపరింటెండెంట్లతో మంత్రి శనివారం సమావేశం నిర్వహించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ గౌరవ్ ఉప్పల్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, ఆరోగ్యశ్రీ సీఈవో హనుమంతు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్‌పర్సన్, డాక్టర్ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్పిటళ్ల పనితీరు మెరుగు పడడంలో సూపరింటెండెంట్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి అభినందించారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాల్లో సుమారు 14 వేల పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు.

## మహిళల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**వరంగల్ ఎంపి కడియం కావ్య**

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 18, ప్రభాతవార్త :** మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన, సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐ ఆధ్వర్యంలో సురానా ఆడిటోరియంలో నిర్వహించిన రైజ్ హర్-26 మహిళా సాధికారత సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కడియం కావ్య మహిళల సంక్షేమం, సాధికారిత, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించి అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరమెంతో ఉందని పేర్కొన్నారు. అందరూ జీవితాంతం నిత్యవిద్యార్థులుగా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎస్సీ మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, నాయకత్వరంగాల్లో మరింత ముందుకొచ్చి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ ప్రతిభను చాటుకుని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపి డా. కడియం కావ్య అభిప్రాయపడ్డారు.

## 'సూపర్ ఎల్‌నినో' ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం

**ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సర్కారు**

**రంగం సిద్ధం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** వాతావరణ మార్పుల కారణంగా నిపుణులు హెచ్చరిస్తున్న 'సూపర్ ఎల్ నినో' పరిస్థితులు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.హైదరాబాద్ శనివారం "సింపోజియం" సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వాతావరణ మార్పులు అంశంపై సదస్సులో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గతంలో నమోదైన వర్షపాతం నమూనాల ఆధారంగా ఇకపై జలవనరుల ప్రణాళికలు రూపొందించడం సాధ్యం కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి నిర్వహణలో కొత్త వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర సంవత్సరాల పాటు రాష్ట్రానికి అనుకూలమైన వర్షపాతం నమోదై రిజర్వాయర్లు సమృద్ధిగా నిండాయని, సాగు, తాగునీటి అవసరాలు సాఫీగా తీర్చుకొన్నామనీ తెలిపారు. అయితే ప్రస్తుత వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని పేర్కొన్నారు. నిపుణులు సూచిస్తున్న 'సూపర్ ఎల్ నినో' పరిస్థితులను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, తాగునీరు, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నాయని చెప్పారు.

## 'మీదే పేపర్ లీకుల పాలన .. మాది కొలువుల జాతర'

**ముందు యువతకు క్షమాపణ చెప్పండి.. తర్వాత ప్రభుత్వాన్ని విమర్శించండి: మంత్రి అడ్లూరి**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ యువ సంగ్రామ సభలో చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, యువతను మభ్యపెట్టే రాజకీయ ప్రయత్నాలు ఇకపై సాగవని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని సిఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ యువ సంగ్రామ సభలో కనిపించింది నిరుద్యోగ యువత కాదని, బతిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, చెల్లింపు ప్రాతిపదికన తీసుకొచ్చిన వ్యక్తులేనని విమర్శించారు. 'కెటిఆర్ గాలికబుర్లు కాదు.. ప్రభుత్వ రికార్డులు మాట్లాడుతున్నయ్' అని వ్యాఖ్యానించారు. 'మీది పేపర్ లీకుల పాలన.. మాది కొలువుల జాతర' అని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల చేతిలో హాల్‌టికెట్ మాత్రమే ఉండేదని, పేపర్ లీకులు, పరీక్షల రద్దులు, కోర్టు కేసులతో లక్షలాది యువత జీవితాలను అనిశ్చితిలోకి నెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే యువత చేతిలో నియామక పత్రాలు పెట్టిందన్నారు. ఉద్యోగం అంటే ప్రకటనలు కాదని, నియామక పత్రాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందన్నారు. నోటిఫికేషన్ ఇచ్చి మర్చిపోయే ప్రభుత్వం కాదని, పరీక్షలు నిర్వహించి, ఫలితాలు ప్రకటించి, ఉద్యోగాలు కల్పించే బాధ్యతాయుత ప్రజా ప్రభుత్వం ఇదేనని స్పష్టం చేశారు.

## వాంగ్‌చుక్ దీక్ష భగ్నం కేంద్ర నిరంకుశత్వానికి నిదర్శనం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేస్తున్న ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్‌ను శనివారం పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తీసుకెళ్లటాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. నీట్ పరీక్ష లీకేజీకి కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని శాంతియుతంగా దీక్ష చేస్తున్నప్పటికీ స్పందించకుండా, బెదిరింపు ధోరణితో భగ్నం చేయటానికి ప్రయత్నించటం కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వాన్ని సూచిస్తోందన్నారు.

పేపర్ లీకేజీ కారణంగా 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు లేవనెత్తే అంశాలపై స్పందించటం ప్రభుత్వాల కనీస బాధ్యత అని, పలువురు విద్యార్థులతో సహా సోనమ్ వాంగ్ 20 రోజులకు పైగా దీక్ష చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించకపోవడం అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇందుకు కేంద్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కూనంనేని హెచ్చరించారు.

దీక్షను బలవంతంగా భగ్నం చేయడం కాదని, సమస్య పరిష్కారానికి చొరవ చూపెట్టే హామీ ఇచ్చి కారకులైన వారిపై చర్యలు తీసుకుంటే ప్రభుత్వం న్యాయం చేసినట్లుగా భావించవచ్చునన్నారు.

**ఢిల్లీలో అటవికపాలనా, ప్రజాస్వామ్య పాలనా?**

**సిపిఐ జాతీయ నాయకులు నారాయణ**

లక్షలాది మంది విద్యార్థులను అగమ్యగోచరంగా చేయించి పదుల సంఖ్యలో విద్యార్థులను ఆత్మహత్యలు చేసుకున్న కిరాతక చర్యలకు పాల్పడ్డ కేంద్ర విద్యామంత్రిని భర్తరఫ్ చేయమని దేశవ్యాపిత ఉద్యమము జరుగుతుంటే, ఆ ఉద్యమానికి సంఘీభావంగా నిరసన, నిరహార దీక్షలు, నిరసనలు చేస్తున్న ఉద్యమ కారులపై అరెస్టుఆర్‌లు నిర్బంధాలను కొనసాగిమించడం బిజెపి ప్రభుత్వ అవివేకమని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పిసిసి పనితీరుపై పూర్తి సంతృప్తి

**రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్**

**హైదరాబాద్, జులై 18,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం పార్టీ చేపట్టిన వివిధ సంస్థాగత కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలపై ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ పనితీరుపై రూపొందించిన నివేదికను ఆమె లాంఛంగా ఆవిష్కరించారు. మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి బిఎల్‌ఏపై సూపర్వైజర్‌ను నియమించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.తెలంగాణ పిసిసి చేపడుతున్న కార్యక్రమాలపై ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ సంతృప్తితో ఉండమే కాకుండా ఇతర రాష్ట్రాలలో వీటిని ఆచరణలో పెట్టడానికి చొరవ తీసుకొంటున్నారనీ నటరాజన్ వివరించారు..అదేవిధంగా పార్టీ కార్యాలయ కార్యకలాపాల సమన్వయం, కార్యాచరణ నివేదికల తయారీ, సంస్థాగత కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న పి. ప్రసన్న కుమార్ శర్మ, భవిష్యత్తులో సోషల్ మీడియా, కనెక్టింగ్ సెంటర్,పార్టీ సంస్థాగత కార్యక్రమాలను మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాగంగా మాట్లాడుతూ గాంధీ భవన్ స్టాఫ్‌ను కూడా అభినందించారు.

## కారు రూఫ్‌టాప్ ఇష్టానుసారం మార్పు

**నిబంధనలను బేఖాతరుచేసి మహిళ ప్రయాణం**

**ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదుపై ఇద్దరి అరెస్టు**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** కారు రూఫ్‌టాప్‌ను ఇష్టానుసారం మార్చడంతో పాటు నిబంధనలను బేఖాతరు చేసి ఒక మహిళ దాని పై కూర్చుని వుండగా సదరు కారు బెంగళూరు జాతీయ రహదారిపై దూసుకుపోయిన వైనంపై ట్రాఫిక్ పోలీసులు తీవ్రంగా పరిగణించి శాంతి భద్రతల పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు. సిటీ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిస్ ఈ వివరాలను శనివారం మీడి యాకు వెల్లడించారు. ఈ నెల 14వ తేదీన ట్విటర్ ఎక్స్‌లో ఒక వీడియో పోస్టు వచ్చింది. ఇందులో అనధికారికంగా ఒక కారు (నంబర్ టిజి 08 ఎజి 9218) రూఫ్‌టాప్ మార్చబడింది. దీంతో పాటు కారులో వున్న ఓ మహిళ ఏకంగా టాప్‌పై కూర్చుని వుండగా డ్రైవర్ విమానాశ్రయ మార్గంతో పాటు బెంగళూరు జాతీయ రహదారిపై వేగంగా వెళుతుండడం ఇందులో వుంది. దీనిపై స్థానికుల నుంచి ఫిర్యాదు కూడా రావడంతో విచారణ చేబట్టిన ట్రాఫిక్ పోలీసులు సదరు కారును నడిపింది సాయి తరుణ్ అనే వ్యక్తిగా నిర్ధారించారు.

ప్రకాశం జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇ ంజనీర్ లక్ష్మీ ప్రియాంక (30) కారు పై భాగంలో కూర్చుని ప్రయాణించినట్లు తేలింది. దీనిపై ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ సాయి తరుణ్‌తో పాటు లక్ష్మీ ప్రియాంకపై ప్రజా భద్రత చట్టం కింద ఆర్‌జిఐఎ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇద్దరిని ఆర్‌జిఐఎ పోలీసులు అరెస్టు చేశారు. కాగా ఇటువంటి ప్రమాదకరమైన ఫీట్లను ఎవరూ చేయరాదని ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిస్ కోరారు.


## విక్రమ్-1 విజయం శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనం

**బిజెపి రాష్ట్ర చీఫ్ ఎన్.రాంచందర్‌రావు**

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** శ్రీహరికోట వేదికగా జరిగిన విక్రమ్1 రాకెట్ ప్రయోగం అత్యంత విజయవంతం కావడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు హృదయపూర్వక సంతోషాన్ని, తీవ్ర హర్షాన్ని వ్యక్తపరిచారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిన ఇస్రో, విక్రమ్ 1 బృందానికి, మన దేశ శాస్త్రవేత్తలందరికీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పక్షాన, నా వ్యక్తిగత పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. లాంచ్ ప్యాడ్ నుండి రాకెట్ బయలుదేరే ఆఖరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తినా, మన శాస్త్రవేత్తలు ఏమాత్రం అధైర్యపడకుండా కేవలం 35 నిమిషాల్లోనే ఆ లోపాన్ని సరిచేసి రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపడం వారి ప్రతిభకు నిదర్శనం. దేశం గర్వించేలా సైంటిస్టులు సరికొత్త రికార్డు సృష్టించారన్నారు.

# క్షిపణి దాడుల్లో మధ్యప్రాచ్యం విలవిల





## వరుసగా ఏడో రోజున అమెరికా, ఇరాన్ ప్రతీకార దాడులు

### అమెరికా స్థావరాలను భారీగా ధ్వంసం చేశాం: ఐఆర్‌జిసి

**టెహ్రాన్,జులై 18:** మిడిల్ ఈస్ట్ పరిస్థితులు విషమిస్తున్నాయి. అమెరికా, ఇరాన్ ఒకరిపై ఒకరు దాడులు చేస్తుకుంటున్నారు. రాత్రి అమెరికా ఇరాన్ మౌలిక సదుపాయాలపై దాడులు చేసింది. వరసగా ఏడో రోజు అమెరికా దాడులు చేసింది. ఇరాన్‌లోని నిఘా కేంద్రాలు, మిలిటరీ లాజిస్టిక్స్, భూగర్భ ఆయుధ నిల్వ సౌకర్యాలను లక్ష్యంగా చేసుకున్నట్లు శనివారం తెల్లవారుజామున యూఎస్ సెంట్రల్ కమాండ్ నివేదించింది. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రతీకార దాడులకు తెగబడుతోంది. జోర్డాన్‌లోని రెండు అమెరికన్ సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి చేసింది. ఈ దాడిలో పలువురు అమెరికన్ సైనికులు గాయపడినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీనిని యూఎస్ వర్గాలు ఇంకా ధ్రువీకరించలేదు. మిడిల్ ఈస్ట్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై తాము కొత్తగా దాడులు ప్రారంభించినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. సిరియా, కువైట్, ఒమన్, బహ్రెయిన్, జోర్డాన్‌లోని లక్ష్యాలపై దాడి చేసినట్లు ఐఆర్‌జిసి పేర్కొంది. అమెరికా పెట్రియాట్ క్షిపణి నిరోధక వ్యవస్థ ఈ దాడుల్ని అడ్డుకోవడంలో విఫలమైనట్లు తెలుస్తోంది.

జోర్డాన్‌లోని రాయల్ జోర్డాన్ వైమానిక దళానికి చెందిన మువఫ్ఫాక్ సాల్టి వైమానిక స్థావరంలో అమెరికా ప్రధాన సైనిక స్థావరం ఉంది. ఇందులో అమెరికా యుద్ధ విమానాలు, డ్రోన్‌లు, సహాయక దళాలు ఉన్నాయి. ఇటీవల దీనిని ఇరాన్‌పై జరగబోయే కార్యకలాపాలకు కేంద్రంగా ఉపయోగిసున్నారు. టవర్ 22 అనే ఒక చిన్న సైనిక స్థావరం ఈశాన్య జోర్డాన్‌లో, సిరియా సరిహద్దుకు సమీపంలో ఉంది. ప్రిన్స్ హసన్ ఎయిర్ బేస్, కింగ్ ఫైసల్ ఎయిర్ బేస్, ఇంకా అనేక ఇతర శిక్షణా మరియు సరిహద్దు స్థావరాలలో కూడా అమెరికా సైనికులు ఉన్నారు. జోర్డాన్‌లో మొత్తం మూడునుంచి నాలుగువేల మంది యూఎస్ సైనికులు మోహరించి ఉన్నారు. శనివారం జోర్డాన్‌లోని రెండు స్థావరాలైన మువఫ్ఫాక్ సల్టీ ఎయిర్ బేస్, ప్రిన్స్ హసన్ ఎయిర్ బేస్‌లపై ఇరాన్ దాడులు చేసింది.

ఇరాన్ మిడిల్ ఈస్ట్‌లోని అమెరికా సైనిక స్థావరాలను టార్గెట్ చేస్తోంది. బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లలో దాడులు చేస్తోంది. ముఖ్యంగా కువైట్, బహ్రెయిన్, జోర్డాన్‌లపై విరుచుకుపడుతోంది. ఈ దాడిలో ఫైటర్ జెట్ కమాండ్ సెంటర్, డ్రోన్ హ్యాంగర్లు దెబ్బతిన్నట్లు ఇరాన్ చెబుతోంది. కువైట్‌లోని క్యాంప్ అల్‌ఉద్దైరి, అలీ అల్‌సలేం ఎయిర్ బేస్, జోర్డాన్‌లోని అల్‌అజ్రాక్ ఎయిర్ బేస్, మరియు బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ఎయిర్ బేస్‌లలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ పేర్కొంది. తమ దాడుల వల్ల అమెరికన్ సైనికులకు ప్రాణనష్టం జరిగినట్లు ఇరాన్ చెబుతోంది.



# హార్మూజ్‌లో సీమైన్స్ ఢీకొని పేలిన చమురు ట్యాంకర్లు

### అమెరికా కారణమన్న ఐఆర్‌జిసి, ఖండించిన అమెరికా

**టెహ్రాన్, జులై 18:** పశ్చిమాసియా కొన్ని రోజులుగా దద్దరిల్లుతూనే ఉంది. ఇంధన రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిలో అంతరాయాలు కొనసాగుతున్నాయి. తమ హెచ్చరికలు పట్టించుకోని నౌకలపై ఇప్ప టికే అమెరికా-ఇరాన్ దాడులు చేస్తుంటే.. మందుపాతరలు మరో ముప్పుగా మారాయి. యుద్ధం ప్రారంభ మైన సమయంలో ఇరాన్ వాటిని హార్మూజ్‌లో పరిచిన సంగతి తెలిసిందే. రెండు చమురు ట్యాంకర్లు వీటిని ఢీకొట్టడంతో పేలిపోయాయయని శనివారం ఐఆర్‌జిసి వెల్లడించింది. 'కొద్దిసేపటి క్రితం హార్మూజ్‌లో మందుపాతరలు ఉన్న ప్రాంతం మీదుగా వెళ్లిన రెండు చమురు ట్యాంకరుల పేలిపోయాయి. అమెరికా నిఘా సంస్థలు ఇచ్చిన సమాచారంతో ఈ నౌకలు సదరు మార్గంమీదుగా ప్రయాణించాయి'అని ఐఆర్‌జిసి ప్రకటించింది. అలాగే ఈ జలమార్గం మీదుగా వెళ్లేందుకు ప్రయత్నించిన నాలుగు నౌకలను అడ్డుకున్నామని వెల్లడించింది. మరోవైపు ఏడోరోజు ఇరాన్‌పై దాడులు కొనసాగాయి. దాంతో దక్షిణ ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇలాగే మరో రెండు, మూడు రోజులు దాడులు కొనసాగితే తాము పూర్తిస్థాయి ఘర్షణకు దిగుతామని ఇరాన్ హెచ్చరించింది. 'మేము దీటుగా స్పందిస్తాం. అలాగే ఏ సరిహద్దు కూడా సురక్షితంగా ఉండదు' అని పేర్కొంది. యుఎస్ స్థావరాల లక్ష్యంగా ప్రతీకార దాడుల్ని కొనసాగించింది. కువైట్, జోర్డాన్‌పైకి క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. తమ విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. ఎర్ర సముద్రంలోని బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేసేందుకు సిద్ధంగాఉండాలని ఇరాన్ హూతీ తిరుగుబాటుదారులను కోరింది. అయినా సరే అమెరికా ఆ మౌలిక సదపాయాలను టార్గెట్ చేసింది. ఇరాన్–హూతీలు కలిసి ఆజలసంధి మీదుగా జరిగే సముద్ర వాణిజ్యానికి అంతరాయం కలిగించాలని నిర్ణయించుకుంటే.. తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయొచ్చని గతంలో యుఎస్ విదేశాంగశాఖలో పనిచేసిన కల్నల్ అబ్బాస్ దహౌక్ ఆందోళన వ్యక్తం చేశారు. హార్మూజ్‌లో సీమైన్లను ఢీకొట్టి రెండు చమురు ట్యాంకర్లు పేలినట్లు ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా ఖండించింది. ఎప్పటిలాగే ఐఆర్‌జిసి అసత్య ప్రచారం చేస్తోందని యుఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్‌లో పోస్టుపెట్టింది. హార్మూజ్‌లో రాకపో కలను అమెరికా, ఇరాన్ నియంత్రిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన నౌకలపై దాడులు చేస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికా నిఘా సమాచారంపై ఆధారపడి వెళ్లి రెండు నౌకలు సీమైన్స్ ఢీకొట్టి పేలిపోయాయని ఐఆర్‌జిసి వెల్లడించింది.



## లాలూకు అస్వస్థత

### ఎయిమ్స్‌కు తరలింపు

**పాట్నా,జులై 14:** రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయనను పట్నాలోని ఇందిరా గాంధీ వైద్యవిజ్ఞానసంస్థలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం శనివారం ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించనున్నారు. శుక్రవారం సాయంత్రం రక్తపోటు హెచ్చుతగ్గులకు గురికావడంతో ఆయనను పట్నాలోని ఇందిరా గాంధీ వైద్య విజ్ఞాన సంస్థలో చేర్పించారు. అక్కడ వైద్యపరీక్షలు నిర్వహించి అత్యవసర చికిత్స చేశారు. అనంతరం ఆరోగ్యం కుదుటపడటంతో డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. అనంతరం తదుపరి వైద్య పరీక్షలకోసం లాలూని ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తీసుకెళ్తామని ఆయన పెద్దకుమార్తె, మిసా భారతి తెలిపారు. కాగా, లాలూ చాలాకాలంగా పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. 2022 డిసెంబర్‌లో సింగ పూర్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు.

# విలీనం దిశగా ఎన్సీపీ రెండు వర్గాలు!



**ముంబయి,జులై 18:** మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. శరద్ పవార్ ఎన్సీపీ వర్గం, సునేత్రా పవార్ ఎన్సీపీ వర్గం కలిసిపోయే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ రెండు వర్గాల విలీనం కావాలని బిజెపి కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. తెరవెనక బిజెపి వేగంగా ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. శరద్ పవార్ వర్గాన్ని ప్రత్యేక పార్టీగా గుర్తించి ఎన్డీయే కూటమిలో చేర్చుకోవడం బీజేపీకి ఇష్టం లేదని సమాచారం. దీని వల్లే ముందు రెండు వర్గాలు ఒక్కటిగా కలిసిపోవాలని బిజెపి ఆకాంక్షిస్తోంది. ఇదే సమయంలో ఎన్సీపీ (శరద్ పవార్) వర్గాన్ని బిజెపిలో విలీనం చేసుకునే ఆలోచన లేదని సమాచారం. మహారాష్ట్ర రాజకీయాల్లో ఎన్సీపీ, శివసేన పార్టీల చీలిక తర్వాత బీజేపీ బలీయమైన శక్తిగా మారింది. ఇదే సమయంలో ఎన్సీపీ(శరద్ పవార్) పార్టీని ఎన్డీయేలో చేర్చుకుంటే మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా ఇండియా కూటమిని దెబ్బతీసినట్లు అవుతుందని బిజెపి భావిస్తోంది. ఇదే సమయంలో రెండు ఎన్సీపీ వర్గాలు కలిస్తే రెండు వర్గాలకు ఒక్కో కేంద్ర మంత్రి పదవి ఇవ్వడాన్ని కమలం పార్టీ పరిశీలిస్తోంది. ఎన్డీయే సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న డీలిమిటేషన్ బిల్లు కోసం కసరత్తు చేస్తోంది. ఈ బిల్లు ఆమోదానికి లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి. ఆ సంఖ్యా బలం కోసం వ్యూహాత్మకంగా బిజెపి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం శరద్ పవార్ ఎన్సీపీకి 8 మంది లోక్‌సభ ఎంపీలు, ఒక రాజ్యసభ ఎంపీ ఉన్నారు. ఈ మద్దతు ఎన్డీయే కూటమికి ఉపయోగపడుతుందని బిజెపి భావిస్తోంది. ఈమేరకు బిజెపికి బిల్లు విషయంలో మద్దతు ఇస్తామంటూ సుప్రియా సూలే హింట్ ఇచ్చారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా 50శాతం సీట్లు పెరిగితే తాము మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామంటూ శరద్ పవార్ కుమార్తె చెప్పడం గమనార్హం. మరోవైపు, మహారాష్ట్రలో రహస్య భేటీలు జరుగుతున్నాయి. శరద్ పవార్ ఇటీవల డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను కలిశారు. ఎన్సీపీ రెండు వర్గాల నేతలు కూడా సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసినట్లు తెలుస్తోంది. శరద్ పవార్ వర్గం నేత జయంత్ పాటిల్ కూడా ఫడ్నవీస్‌ను కలిసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అజిత్ పవార్ మరణంతో ఎన్సీపీలో నాయకత్వ పోటీ పెరిగింది.

## మాజీ ప్రధాని దేవేగౌడకు సతీ వియోగం

**బెంగళూరు,జులై 18:** మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ సతీమణి చెన్నమ్మ దేవెగౌడ శనివారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆమె వయస్సు 80 యేళ్లు. గత కొన్నిరోజులుగా శ్వాసకోశ సంబంధిత సమస్యతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం మెరుగుపడుతున్నట్లు కనిపించినప్పటికీ, శనివారం సాయంత్రం తీవ్ర గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు.ఆసుపత్రి వర్గాల సమాచారం ప్రకారం, చెన్నమ్మ దేవెగౌడను బుధవారం రాత్రి బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో చేర్పించారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధికి చికిత్స అందిస్తున్న సమయంలో ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నప్పటికీ, శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో అకస్మాత్తుగా తీవ్ర గుండెపోటు రావడంతో వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని దేవెగౌడ, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోనే ఉన్నారు.

1954లో దేవెగౌడను వివాహం చేసుకున్న చెన్నమ్మ దేవెగౌడకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హాసన్ జిల్లా హోలెనరసీపుర నియోజకవర్గ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవన్న ప్రముఖులు.

## న్యాయవ్యవస్థ వాయిదాల మీద

# వాయిదాలుగా మారకూడదు

### - అలహాబాద్ హైకోర్టు



**అలహాబాద్, జులై 18:** దేశంలోని న్యాయ వ్యవస్థ కేవలం వాయిదాల పర్వంగా, సినీ డైలాగ్ తారీఖ్ పే తారీఖ్ లా మారిపోకూడదని అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. దాదాపు పాతికేళ్లగా సాగుతున్న ఒక కిడ్నాప్ కేసు విచారణలో జరిగిన విపరీతమైన ఆలస్యంపై న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నిందితులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను అనుమతిస్తూ హైకోర్టు లక్నో బెంచ్ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. బహ్రైచ్ జిల్లా పాయగ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2001లో అజయ్ కుమార్ అలియాస్ చింగీ, రామ్ చంద్రలపై ఒక కిడ్నాప్ కేసు నమోదైంది. అయితే ఈ కేసు విచారణ సందర్భంగా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాధితురాలిగా పేర్కొన్న మహిళ నిందితుడైన అజయ్ కుమార్‌తో తన ఇష్టంతోనే వెళ్ళిందని, ఆ తర్వాత వారిద్దరూ వివాహం చేసుకుని ప్రస్తుతం భార్యాభర్తలుగా జీవిస్తున్నారని కోర్టుకు తెలిపారు. అంతేకాదు, వీరికి ఇప్పుడు ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఈ వాస్తవాలను ప్రభుత్వ లాయర్ సైతం గట్టిగా ఖండించలేకపోయారు. ఈ కేసును విచారించిన జస్టిస్ రాజీవ్ భారతి.. కింది కోర్టు (ట్రయల్ కోర్టు) తీరును తీవ్రంగా తప్పుపట్టారు. రెండు దశాబ్దాల కంటే ఎక్కువ కాలం ఒక క్రిమినల్ కేసును ఇలాగే పెండింగ్‌లో ఉంచడం.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం పౌరులకు లభించే వేగవంతమైన, నిష్పక్షపాత విచారణ హక్కుకు పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడం వల్ల క్రిమినల్ చర్యలు కేవలం ఒక ఫార్మాలిటీగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయాన్ని నిరవధికంగా వాయిదా వేయలేమని కోర్టు తేల్చి చెప్పింది.

ఈ కేసులో నిందితులుగా ఉన్న అజయ్ కుమార్, రామ్‌చంద్రలకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రెండు వారాల వ్యవధిలో వారు ట్రయల్ కోర్టు ముందు లొంగిపోవాలని, నిర్దేశిత నిబంధనల ప్రకారం వారిని బెయిల్‌పై విడుదల చేయాలని ఆదేశించింది. అయితే, బెయిల్ ఇచ్చే క్రమంలో తాము చేసిన వ్యాఖ్యలు ఈ కేసు తుది తీర్పుపై ఎలాంటి ప్రభావం చూపకూడదని హైకోర్టు స్పష్టం చేసింది.

## హెచ్-1బి వీసా.. ఈ యేడాదికి రెండో లాటరీ లేనట్లే




**వాషింగ్టన్, జులై 18:** హెచ్-1బి వీసాలకు సంబంధించి అమెరికా పౌరసత్వం, వలస సేవల విభాగం కీలక అప్‌డేట్ ఇచ్చింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 85 వేల వీసీ స్లాట్లకు తగినన్ని పిటిషన్లు వచ్చాయని ప్రకటించింది. లాటరీలో ఎంపికైన వారి పూర్తి స్థాయి పిటిషన్‌లను సమర్పించేందుకు ఆయా సంస్థలకు ఇచ్చిన (జూన్ 30, 2026 నాటికే) గడువు ముగిసిందని తెలిపింది. దీంతో ఈ యేడాది రెండోసారి లాటరీ నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది. అమెరికా కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను నియమించుకునేందుకు యేటా 85 వేల హెచ్-1బి వీసాలు జారీ చేస్తుంది. ఇందులో 65 వేల వీసాలు రెగ్యులర్, మాస్టర్ క్యాప్ కింద 20వేల వీసాలు ఇస్తుంది. హెచ్-1బి వీసాలకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరానికి 2.11 లక్షల రిజిస్ట్రేషన్లు వచ్చినట్లు యుఎస్‌సిఐఎస్ ఇటీవల వెల్లడించింది. గత యేడాది 3.43 లక్షల రిజిస్ట్రేషన్లు రాగా.. ఈసారి వాటి సంఖ్య 38.5 శాతం తగ్గినట్లు పేర్కొంది. ఇక వీసాకు ఎంపికైన ఉద్యోగుల కాలపరిమితి అక్టోబరు 1, 2026 నుంచి మొదలవుతుంది.

**కొత్త విధానంలో లాటరీ?**

హెచ్-1బి వీసాలను లాటరీ విధానంలో ర్యాండమ్‌గా ఎంపిక చేస్తుండగా.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈసారి కొన్ని మార్పులు చేసింది. అత్యధిక వేతనాలు, ఉన్నత నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులకు (లెవల్ 4) వీసా పొందే అవకాశాలు ఎక్కువగా ఉండేలా కొత్త విధానాన్ని రూపొందించారు. తక్కువ వేతనం లేదా ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు ఎంపిక ప్రక్రియలో తక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఎంపిక వివరాలను త్వరలో ప్రకటిస్తామని యుఎస్‌సిఐఎస్ వెల్లడించింది.

# 500 మందికిపైగా రోహింగ్యాలు జలసమాధి



### ఐక్యరాజ్యసమితి ఆందోళన

**నాయ్‌పైథా,జులై 18:** మయన్మార్‌లోని ఖైన్ రాష్ట్రం నుండి సుమారు 530 మంది రోహింగ్యా శరణార్థులతో బయలుదేరిన రెండు పడవలు సముద్రంలో అదృశ్యమయ్యాయి. ఈ ప్రమాదంలో 500 మందికి పైగా శరణార్థులు జలసమాధి అయి ఉంటారని ఐక్యరాజ్యసమితి (యుఎన్) ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇటీవల కాలంలో మైనారిటీ రోహింగ్యాలకు ఎదురైన అత్యంత దారుణమైన సముద్ర ప్రమాదాలలో ఇది ఒకటిగా నిలిచే అవకాశం ఉందని మానవతా సంస్థలు పేర్కొంటున్నాయి. జూన్ 29న మయన్మార్‌లోని సిన్ టెట్ మావ్ గ్రామం నుండి ఈ రెండు పడవలు బయలుదేరాయి. ఒక పడవలో 250 మంది, మరో పడవలో 280 మంది ప్రయాణిస్తున్నారు. వీరిలో ఎక్కువ భాగం మహిళలు, పిల్లలే ఉన్నారు. సముద్రంలో ప్రయాణించిన కొన్ని గంటలకే మొదటి పడవతో సంబంధాలు తెగిపోగా, రెండో పడవ జులై 8 ప్రాంతంలో మయన్మార్ తీరానికి సమీపంలో మునిగిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం బంగాళాఖాతంలో రుతుపవనాల వల్ల భారీ వర్షాలు, భీకర గాలులు, రాకాసి అలలు ఎగిసిపడుతున్నాయి. వీటికి తోడు స్మగ్లర్లు వాడిన పాత పడవల్లో ఇంజన్లు చెడిపోవడం, సామర్థ్యానికి మించి జనాలను ఎక్కించడం వల్లే ఈ ఘోరం జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగి వారాలు గడుస్తున్నా ఏ ప్రభుత్వం కూడా అధికారికంగా గాలింపు చర్యలు చేపట్టలేదు. బంగ్లాదేశ్, మయన్మార్ తీర ప్రాంతాలకు కొట్టుకొచ్చిన కొందరు మహిళలు, పురుషుల మృతదేహాలను మత్స్యకారులు గుర్తించడంతో ఈ పడవలు మునిగిపోయినట్లు స్పష్టమవుతోంది. మయన్మార్‌లో ప్రస్తుతం సైన్యానికి, ఆరకాన్ ఆర్మీకి మధ్య తీవ్రమైన అంతర్యుద్ధం నడుస్తుండటంతో కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీంతో ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలను సేకరించడం సహాయక సంస్థలకు సవాలుగా మారింది. ఈ శరణార్థులు సముద్ర మార్గం ద్వారా థాయ్‌లాండ్ చేరుకుని, అక్కడ నుండి రోడ్డు మార్గంలో మలేషియా వెళ్లాలని ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. 2017లో మయన్మార్ సైన్యం జరిపిన నరమేధం వల్ల దాదాపు 12 లక్షల మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్ శరణార్థి శిబిరాల్లో మగ్గుతున్నారు. మరో 6 లక్షల మంది మయన్మార్‌లోనే బందీలుగా జీవిస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ సాయం తగ్గడంతో వీరికి తిండి కొరత తీవ్రమైంది. దీనికి తోడు స్థానిక యువకులను బలవంతంగా సైన్యంలోకి చేర్చుకుంటుండటంతో, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు వీరు ఇలాంటి ప్రమాదకరమైన సముద్ర ప్రయాణాలను ఆశ్రయిస్తున్నారు.

# 'ఆదివాసీలకోసం 'భీల్ ప్రదేశ్' ఆవిర్భవించాలి'



**జైపూర్,జులై 18:** పశ్చిమ, మధ్య భారతదేశంలో సరిహద్దు ప్రాంతాలుగా ఉన్న ఐదు రాష్ట్రాల గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక రాష్ట్ర నినాదం మళ్లీ ఊపందుకుంది. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రా నగర్ హవేలీల నుంచి తరలివచ్చిన వేలాది మంది గిరిజనులు శుక్రవారం రాజస్థాన్‌లోని బాన్స్‌వాడా జిల్లాలో ఉన్న చారిత్రక మాన్‌గఢ్ ధామ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. భీల్ ప్రదేశ్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో పూర్తిగా సామాజిక, రాజకీయేతర నిరసనగా సాగిన ఈ సభలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా భీల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సభను ఉద్దేశించి బాన్స్‌వాడాదుంగర్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ రాజ్‌కుమార్ రోత్ స్విట్జర్లాండ్ నుంచి ఫోన్ ద్వారా సందేశాన్ని అందించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లవుతున్నా గిరిజన ప్రాంతాల్లో ఆశించిన అభివృద్ధి జరగలేదని, నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని ఆయన ఆరోపించారు. భారత్ ఆదివాసీ పార్టీ (బీఏపీ) జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ఖరాడీ మాట్లాడుతూ గిరిజన సమాజం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో ముక్కలైపోయిందని, దీనివల్ల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే వారు ప్రతి స్థాయిలోనూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన సభ కాదని, తమ ఉనికి కోసం, హక్కుల కోసం చేస్తున్న పోరాటమని స్పష్టం చేశారు. ఉద్యోగాల్లో గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో గిరిజన యువతకు వాటి ఫలాలు పూర్తిస్థాయిలో అందడం లేదని సభలోవక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ రంగాలలో గిరిజనులపై జరుగుతున్న వేధింపులు, అణచివేతలపై కూడా వారు తీవ్రఆవేదన వ్యక్తంచేశారు. చెల్లాచెదురుగా ఉన్న గిరిజన ప్రాంతాలన్నింటినీ ఏకం చేసి భీల్‌ప్రదేశ్ ఏర్పాటు చేస్తేనే సరిహద్దు ప్రాంతాల ప్రజల కష్టాలు తీరుతాయని నేతలు పేర్కొన్నారు. ఈ మహా సభకు భారత్ ఆదివాసీ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ ఎమ్మెల్యేలు, నేతలు హాజరయ్యారు.

# సంక్షిప్త వార్తలు

## కొండచరియలు విరిగిపడి 8 మందిమృతి, 34 మంది గల్లంతు



**కింగ్‌చాంగ్(చైనా),జులై 18:** నైరుతి చైనాలోని చాంగ్‌కింగ్ మునిసిపాలిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా, మరో 34 మంది గల్లంతైనట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 10 మందిని సహాయక బృందాలు రక్షించాయి. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మ రంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, వుజియాంగ్ నది సమీపంలోని పెంగ్‌షుయ్ కౌంటీలో ఈ ప్రమాదం సంభవించింది.

## అభిషేక్ బెనర్జీ కార్యాలయం కూల్చివేత

**కోల్‌కతా,జులై 18:** తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) జాతీయ ప్రధాన కార్యదర్శి, డైమండ్ హార్బర్ ఎంపీ అభిషేక్ బెనర్జీకి చెందిన ఎంపీ కార్యాలయాన్ని అధికారులు శనివారం కూల్చివేయడంతో పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త వివాదం చెలరేగింది. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని అమ్‌తాలాబరుయిపూర్ రోడ్డుపై ఉన్న ఈ కార్యాలయం అక్రమంగా నిర్మించారని ఆరోపిస్తూ అధికారులు బుల్డోజర్లతో కూల్చివేత చేపట్టారు. ఇప్పటికే అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టారని పేర్కొంటూ అధికారులు నోటీసులు జారీ చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా భారీగా పోలీసులు, అధికారులు అక్కడ మోహరించారు. కూల్చివేత ప్రారంభమైన వెంటనే టీఎంసీ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.

## చికెన్‌నెక్ భద్రతపై అసోం సిఎంతో అమిత్‌షా సమీక్ష



**కోల్‌కత్తా,జులై 18** కేంద్ర హోం మంత్రి తూర్పు సరిహద్దుల్లో భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా సిలిగురిలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో భారత్‌బంగ్లాదేశ్ సరిహద్దు భద్రత, అక్రమ చొరబాట్లు, పరిపాలన సంస్కరణలతోపాటు వ్యూహాత్మకంగా భారత్‌లోని ఇతర ప్రాంతాలను ఈశాన్య రాష్ట్రాలను అనుసంధానించే సిలిగురి కారిడార్(చికెన్ నెక్) భద్రతను సమీక్షించారు. అమిత్ షా దబ్‌గ్రామ్‌ఫుల్‌బారీ సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించి, బీఎస్‌ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు.

## నార్వార్‌కోటనుంచి 3వేల కిలోల ఫిరంగి అపహరణ



**భోపాల్,జులై 18:** మధ్యప్రదేశ్‌లోని శివ్‌పురి జిల్లాలో అత్యంత సాహసో పేతమైన రీతిలో భారీ చోరీ చోటుచేసుకుంది. సింధియా రాజవంశం కాలం నాటి చారిత్రక నార్వార్ కోట నుంచి సుమారు మూడువేల కిలోల బరువున్న భారీ ఫిరంగిని దుండగులు అపహరించారు. ఈ భారీ దోపిడీ కోసం నిందితులు క్రేన్, ట్రక్కును ఉపయోగించడం స్థానికంగా కలకలం రేపుతోంది. క్రేన్ సహాయంతో ఫిరంగిని ట్రక్కులోకి ఎక్కించి వారు అక్కడి నుంచి పరారయ్యారు. ఈనెల15 అర్ధరాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలు స్తోంది. సుమారు 25నుంచి 30మంది సాయుధులు కోట వెనుక మార్గం ద్వారా లోపలికి ప్రవేశించారు.

## ఆరునెలల్లో 544 మంది భర్తల మృతి

**గురుగ్రామ్,జులై 18:** దేశవ్యాప్తంగా భర్తల మరణాలకు సంబంధించిన ఆందోళనకర గణాంకాలను తాజాగా గురుగ్రామ్‌కు చెందిన ఏకం న్యాయ్ ఫౌండేషన్ విడుదల చేసింది. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ యేడాది జనవరి నుంచి ఈనెల 14 వరకు దేశంలో మొత్తం 554 మంది భర్తలు హత్యలు లేదా ఆత్మహత్యల కారణంగా ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈ నివేదికలో వెల్లడైన వివరాలు సోషల్ మీడియాలో తెగ హాట్ టాపిక్‌గా మారాయి. ఈ నివేదిక ప్రకారం మొత్తం మరణాల్లో 322 మంది భర్తలు తమ భార్యలు లేదా వారి ప్రియుల చేతిలో హత్యకు గురైనట్లు పేర్కొంది. మరో 232 మంది వైవాహిక విభేదాలు, గృహహింస, మానసిక ఒత్తిడి, కుటుంబ కలహాలు వంటి కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించింది.

# ఆకుకూరలతో నాన్‌వెజ్ రుచులు

ఒట్టి ఆకుకూరలంటే కష్టమేమో కానీ.. వాటికి సరైన నాన్‌వెజ్ జోడీ దొరికితే అదిరిపోదూ!గోంగూర పచ్చిరొయ్యలు, గోంగూర మటన్ అలాంటి రుచులే. అవేకాదు మరికాస్త భిన్నంగా ఆకుకూర నాన్‌వెజ్ రుచులు ప్రయత్నిద్దాం..

## గోంగూర బోటీ



**కావాల్సినవి :** శుభ్రం చేసిన బోటీ-300గ్రా, గోంగూర కట్టలు-రెండు, నూనె-మూడున్నర చెంచాలు, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-నాలుగు, టొమాటోలు-రెండు, అల్లంవెల్లులి పేస్ట్-చెంచా, ధనియాలపొడి-చెంచా, కారం-రెండు చెంచాలు, పసుపు-పావుచెంచా, గరంమసాలాపొడి-చెంచా, ఉప్పు-తగినంత.

**తయారీ :** కుక్కర్‌లో తగినన్ని నీళ్లు, ఉప్పు, పసుపు వేసి బోటీని మెత్తగా ఉడికించుకోవాలి. స్టౌపై కడాయి పెట్టి వేడెక్కాక కొద్దిగా నూనె వేసి అందులో గోంగూరని మెత్తగా మగ్గించుకోవాలి. మరొక కడాయి తీసుకుని అందులో మిగిలిన నూనె పోసి వేడెక్కాకి. ఉల్లిపాయముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. తర్వాత టొమాటో ముక్కలు కూడా వేసి మగ్గాక, ఇందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేగనివ్వాలి. ధనియాలపొడి, గరంమసాలా, ఉప్పు, పసుపు, కారం వేసుకోవాలి. కాసేపటికి నూనె వేరవుతుంది. అప్పుడు ఉడికించిన బోటీని నీళ్లతో సహా వేసుకోవాలి. ఓ పది నిమిషాలకు కూర దగ్గరవుతున్నప్పుడు ఉడికించిన గోంగూర వేసి కలపాలి. మరో ఐదు నిమిసాలకు వేడివేడి గోంగూర బోటీ కూర సిద్ధం.

## మెంతి మటన్..



**కావాల్సినవి :** బోన్‌లెస్ మటన్-500గ్రా, ఉల్లిపాయముక్కలు-ఒకటిన్నర కప్పు, టొమాటోలు-మూడు, మెంతాకు-ఒకటిన్నర కప్పు, దాల్చినచెక్క-చిన్నముక్క, లవంగాలు-మూడు, యాలకులు-రెండు, షాజీర-పావుచెంచా, ధనియాలపొడి-అరచెంచా, గరంమసాలా-చెంచా, ఉప్పు-తగినంత, నూనె-మూడు చెంచాలు, కారం-ఒకటిన్నర చెంచా, పసుపు-తగినంత, పచ్చిమిర్చి-నాలుగు అల్లంవెల్లుల్లి పేస్ట్- చెంచాన్నర.

**తయారీ :**... మటన్‌కి ఉప్పు, పసుపు, కారం పట్టించి ఓ అరగంటపాటు పక్కన పెట్టేయాలి. స్టౌ వెలిగించి కడాయి పెట్టి నూనె పోసి దాల్చినచెక్క, యాలకులు, షాజీర, లవంగాలు వేసి తక్కువ మంట మీద వేడిచేశాక ఉల్లిపాయముక్కలు, మిర్చి, ఉప్పు వేసుకుని దోరగా వేయించుకోవాలి. తర్వాత అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చిన వాసన పోయాక మెంతాకు వేసుకోవాలి. దానిలో నీరు పోయిదగ్గరకు వచ్చేతవరకూ ఆగి. తర్వాత మారినేట్ చేసి పెట్టుకున్న మటన్ వేసి మూతపెట్టి పదినిమిషాలు ఉడికించుకోవాలి. కూరలోని నీరంతాపోయి పొడిగా అయ్యాక కప్పు నీళ్లు పోసుకుని మెత్తగా ఉడకనివ్వాలి. చివరిగా గరంమసాలా, ధనియాలపొడి వేసుకుంటే రుచకరమైన మేతి మటన్ రెడీ.

## చుక్కకూర చికెన్..



**కావాల్సినవి :** చికెన్-అరకేజీ, చుక్కకూ-నాలుగు కప్పులు, పచ్చిమిర్చి-మూడు, నూనె-ఐదు చిన్నచెంచాలు, కారం-ఒకటిన్నర చెంచా, ఉప్పు తగినంత, పసుపు- పావుచెంచా, ఉల్లిపాయ-ఒకటి, ధనియాపొడి- ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కొత్తిమీర తరుగు-రెండు చెంచాలు,అల్లంవెల్లుల్లి పేస్ట్-రెండు చెంచాలు. **తయారీ :** చికెన్‌కి అల్లంవెల్లుల్లి పేస్ట్, కారం, పసుపు, ఉప్పు పట్టించి అరగంటపాటు పక్కన పెట్టేయాలి. స్టౌపై కడాయి పెట్టి వేడెక్కాక నూనెపోసుకుని ఉల్లిపాయ ముక్కలు, పచినచమర్చిలను బాగా వేయించు కోవాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి, వేగాక మారినేట్ చేసి పెట్టుకున్న చికెన్‌ని వేసి అందులోని నీరంతా పోయేతవరకూ ఉడికించుకోవాలి. అప్పుడు కప్పున్నర నీళ్లుపోసి, ఉడుకు తున్నప్పుడు చుక్కకూర ధనియాలపొడి, గరంమసాలా, ఉప్పు వేసుకోవాలి. చివరిగా కొత్తిమీర వేసుకొని దించుకోవాలి.

## సోయకూర లివర్ ఫ్రై..



**కావాల్సినవి :** తరిగిన సోయకూళ-కప్పు, మటన్ లివర్-150నరగా, ఉల్లిపాయ- ఒకటి, పచ్చి మిరపకాయలు- మూడు, టొమాటో-1, జీలకర్రపొడి-చెంచా, ధనియాలపొడి-చెంచా, గరంమసాలా-చెంచా, కొత్తిమీర-కొద్దిగా, నూనె మూడు చెంచాలు, ఉప్పు, కారం-తగినంత అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, కారం-చెంచా,

**తయారీ :** స్టౌపై కడాయి పెట్టి, వేడెక్కాక అందులో నూనె పోసుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు వేసి వాటిని బాగా మగ్గనివ్వాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిరపకాయలు వేసుకుని పచ్చి వాసన పోనివ్వాలి. అప్పుడు కాసిని నీళ్లు పోసుకుని దానిలో లివర్ మటన్ వేసుకోవాలి. దాన్ని గరిటెతో కలుపుతూ కారం, ధనియాల పొడి, జీలకర్రపొడి, పసుపు, గరంమసాలా వేసికాసేపు మగ్గనివ్వాలి. అవి కూడా ఉడికాక కొద్దిగా నీళ్ల పోసి, సోయకూరని సన్నగా తరిగి కూరలో వేసి మూత పట్టేయాలి. మరో ఐదునిమిషాలకు కూర దగ్గరకు వచ్చి సోయకూర లివర్ ఫ్రై రెడీ అవుతుంది. □

### చిట్కా

**అర్ధరోగహారి నిద్రాహా:**

సరైన నిద్ర, మీ వ్యాధుల లో సగం నయం చేస్తుంది. మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో, తగినంత నిద్ర కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య వంతుడు రోజుకి కనీసం ఆరు గంటలు నిద్రపోవాలి. తిన్న ఆహారం జీర్ణం కావడానికి, శారీరక శ్రమ వల్ల కాళ్ళు, చేతులు, గుండె, మెదడు మొదలైన ముఖ్య అంగాలు అలసట తీరి సక్రమంగా పనిచేయడానికి నిద్ర ఉపకరిస్తుంది. అటువంటి వారికి రోగాలు దరిచేరవు. కనుక మంచి నిద్ర సగం రోగాలను హరించి వేస్తుంది అని ఈ సూక్తికి అర్థం. □

# తన్మయత్వంలో తల్లీ తనయులు !



**తల్లీ కొడుకులయినా వాళ్లిద్దరికీ చదువులో పోటీ ఉంది. ఒకరికి ఒకరు స్ఫూర్తి. ఇటీవలి ఐఐటి మద్రాస్ స్నాతకోత్సవంలో, జిగీషా టైలర్(45) ఆమె కుమారుడు ఆదిత్య కపాడియా (21) కలిసి వేదికపైకి నడిచారు. వారిద్దరి జ్ఞాపకాలలో నిలిచిపోయిన ఉత్కంఠ క్షణాలు స్నాతకోత్సవంలో అనుభవించారు. ఒకే వేదికపై ఇద్దరూ తమ తమ ఐఐటి డిగ్రీలను అందుకున్నారు.**

ఆదిత్యకపాడియా 2021లో ఐఐటి మద్రాస్ వారి ఆన్‌లైన్ బిఎస్ ఇన్ డేటా సైన్స్ అండ్ అప్లికేషన్స్ కోర్సులో చేరినప్పుడు అతని వయసు 18 సంవత్సరాలు. డేటా సైన్స్ అతన్ని ఆకర్షించింది. ఏఐ పట్ల ఉత్సాహం. అతని మాతృమూర్తి ఇంటి విషయాల్లో పడి తన బోధనా వృత్తికి స్వస్తి చెప్పారు. కుటుంబ బాధ్యతలు ఆమెను తరగతి గదికి దూరం చేశాయి. ఆమె భర్త కూడా ఒక కాలేజీ ప్రొఫెసర్, ఒకటో రెండో కాదు దాదాపు 16 ఏళ్ల పాటు గుజరాత్‌లో భరూచ్‌లోని ఒక ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ బోధించిన అనుభవం ఆమెది. మూడేళ్ల తర్వాత, ఆమె మళ్లీ అదే క్యాంపస్‌లోకి అడుగుపెట్టింది. ఈసారి తన కొడుకు ఒప్పించి చేర్పించిన కోర్సులో ఒక విద్యార్థిగా. తల్లి కొడుకులిద్దరూ చదువులో ఇప్పుడు 'క్లాస్‌మేట్స్' చదువులో భాగస్వాములుగా, ఆ తర్వాత పోటీదారులుగా మారారు. 'ఎవరు ఎక్కువ గ్రేడ్ సాధిస్తారనే పోటీతత్వం వారిని విద్యాభ్యాసంలో ముందుకు నడిపించింది. జిగీషా ఒక కోర్సులో 'ఎస్' గ్రేడ్ సాధించినప్పుడు, అతనికి కూడా అదే కావాలనిపించింది. అతనికి గ్రేడ్ వచ్చినప్పుడు, ఆమె కూడా దాన్ని అందుకోవడానికి మరింత కష్టపడింది. పోటీ తత్వం అంటే ఇదేనేమో అతను తన డిప్లొమా సబ్జెక్టులను ముందుగానే పూర్తిచేసి, ఒక ముందడుగులో ఉన్నాడు. అంతేకాదు ఆ తల్లి చదువుకు అతనే మార్గదర్శి కూడా. ఆమె వంటగదిలో బల్లపైనకూడా పాఠ్యపుస్తకాలే ఉండేవి. ఏ మాత్రం ఖాళీ దొరికినా పుస్తకాల్లో దూరిపోయేది. గణాంకాలు, వ్యవస్థలు ఆమె ఎలక్ట్రానిక్స్ నేపథ్యానికి సుపరిచితంగా అనిపించేంత దగ్గరగా, అదే సమయంలో కొత్తగా కనిపించేంత దూరంగా ఉన్న కంప్యూటర్ పదజాలం కూడా ఆమెను ఆకట్టుకుంది. 2022 చివరి నాటికి, ఆమె చదువులో చేరింది. మళ్లీ మొదలుపెట్టడమంటే ఊహించిన దానికంటే కష్టంగానే ఆమెకు అనిపించింది. ఆమె చేరిన ఇన్‌స్టిట్యూట్‌ని వారి లైవ్ సందేహ నివృత్తి తరగతులపై, అలాగే తన బ్యాచ్‌మేట్స్ ఏర్పాటు చేసుకున్న వాట్సప్ గ్రూప్‌పై ఆధారపడి ఆమె చదువు పూర్తి చేసింది. నిస్సందేహంగా తాను తనయునితో పోటీకి పాఠ్యాంశాలను అభ్యసించగలననే నమ్మకాన్ని కుదుర్చుకుంది. లెక్చర్లు, అసైన్‌మెంట్లు, ఇంటి పనులు ఇవన్నీ ఎలాగూ తప్పవు. నేను ఉదయం 4.30 గంటలకు నిద్రలేచి ఏడు గంటలకల్లా నా చదువుపూర్తి చేసేదాన్ని. అని చెప్పే జిగీషా ఆ తర్వాత ఇంటి పనులు, ఆపై మధ్యాహ్నం పూట మరిన్ని కోర్సు పనులు పూర్తి చేశానంటుంది. ఒకనొక దశలో తాను ఒత్తిడికి గురయ్యేదాన్ని మొదలుపెట్టాను. అని ఆమె చెబుతోంది. ఒకవేళ తాను ఫెయిల్ అయినా లేదా కోర్సు మానేసినా, దాని ప్రభావం తన పిల్లలపై ఎలా ఉంటుంది అనే ఆందోళన చెందే తరుణంలో భర్త తనను ప్రోత్సహించే వారని ధీమాగా చెప్పింది. ఆదిత్య 2024లో తన బిఎస్ పూర్తిచేసి పూర్తికాల ఉద్యోగం లభించే ముందు సింజెంటాలో డేటా సైన్స్ ఇంటర్న్‌గా పని చేశాడు. జిగీషా కూడా దాదాపు అదే సమయం లో తన చదువు పూర్తి చేసింది. కానీ ఉద్యోగా న్వేషణకు ముందు కొంత విరామం తీసుకోవా లని నిర్ణయించుకుంది. ఆమె చిన్న కొడుకు ఇప్పుడు 12వ తరగతిలో ఉన్నాడు, ఆ తరగతి పూర్తి చేసే వరకు అతనికి తోడుగా ఉండటానికి ఆ సమయం కోరుకుంది. ఇకపై బోధననే ఆమె ఎన్నుకోబోతుంది. □


# అంతర్వాణి
## ఒకరి ఇష్టాలు ఒకరు మార్చలేరు!

మార్కెట్..అక్కడ ఎవరికి వారు వ్యాపారం చేసుకుంటారు. విమల అనే మహిళ చేపల్ని అమ్ముకుంటున్నది. కమల అనే వనిత మల్లెపూలను అమ్ముకుంటున్నది. రోజూ వారి వ్యాపారం అదే. అంతేకాదు వారిద్దరూ ప్రతిరోజూ అక్కడే వ్యాపారం చేసుకునేవారు కాబట్టి ఒకరికి ఒకరు పరిచయం ఉంది. 'అక్కా బాగున్నావా?' అంటూ ప్రేమతోపలకరించుకుంటారు. ఒకరోజు సాయంత్రం ఇద్దరూ తమ అమ్మకాలను పూర్తిచేసుకుని, బుట్టలను సర్దుకుని, ఇండ్లకుబయలుదేరారు. అలా విమల, కమల మాట్లాడు కుంటూ నడుస్తున్నారు. ఇంతలో చీకటి అయ్యింది. 'మీ ఇల్లు ఎక్కడ? 'అని కమల విమలను అడిగింది. అందుకు విమల తన చోటు చెప్పింది. అయితే రాత్రి కావడం వల్ల కమల 'అక్కా! బాగాచీకటి అయ్యింది, ఈరాత్రి మీ ఇంటికి ఏం వెళ్తావు కాని, మా ఇంటికి వచ్చి పండుకో' అంది. అందుకు విమల సరేనంది. ఇద్దరూ కమల ఇంటికి చేరుకున్నారు. భోజనాలు చేసి, నిద్రకు ఉపక్రమించారు. కమలకు పండుకున్న వెంటనేనిద్రపట్టింది. కానీ విమలకు ఎంతసేపు నిద్ర రావడం లేదు. ఎందుకంటే కమల మల్లెపూల వ్యాపారం కాబట్టి, ఆమె ఇంట్లో చాలా పూలు ఉన్నాయి. ఆమె ఇల్లు మల్లెపూల వాసనతో నిండిపోయింది. కానీ చేపల్ని అమ్ముకుని, అదే వాసనకు అలవాటుపడ్డ విమల మాత్రం మల్లెపూల వాసనకు నిద్రపట్టడం లేదు. అర్ధరాత్రి లేచి, విమల తన బుట్టలో చేపలపై పరిచేచీరను తన కిందపరచుకుని నిద్రపోయింది. చీర చేపల వాసన రావడంతో విమల గాఢనిద్రలోకి జారుకుంది. చేపల్ని అమ్ముకుంటూ అదే వాసనను భరిస్తూ జీవితాన్ని సాగిస్తున్న విమలకు మల్లెపూల వాసన మంచిగా అనిపించలేదు. కంపుకొట్టే చేపల వాసనే ఆమెకు ఇష్టమైంది. 'తెలివిగలవానికి వాని తెలివి జీవపు ఊట, మూఢులకు వారి మూఢత్వమే శిక్ష' (సామెతలు 17: 22). మూర్ఖులకు ఎవరు ఏం చెప్పినా వినిపించుకోరు. వారు చేపల వాసనకు అలవాటు పడ్డవారు. స్థానం గలవారు ఇతరులను రక్షి స్తారు. ఎందుకంటే ఇతరుల ఉపదేశాన్ని జ్ఞానులు అంగీకరిస్తారు. ఇక్కడ చేపల్ని అమ్ముకునేవారు చెడ్డవారని కాదు అర్థం, మల్లెపూల వ్యాపారం చేసేవారు మంచివారు అని కాదు. ఒక సాదృశ్యం (ఉదాహరణం)గా చెబుతున్న వృత్తాంతం. కాబట్టి మనం సరైన జ్ఞానాన్ని సంపాదించుకునేందుకు ప్రయత్నిద్దాం. ఆ తెలివిఇతరుల క్షేమాన్ని కోరేదిగా ఉండాలి. అదే అసలైన భక్తి.

- పి.వాణిపుష్ప

# తెర

## వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నటుడు శివాజీ



ప్రేక్షకులు నటుడిగా తనకు ఇచ్చిన గుర్తింపును బాధ్యతగా ఫీలయ్యి, వాళ్లను వైవిధ్యమైన పాత్రలతో, కంటెంట్ ఉన్న సినిమాలతోంటర్‌టైన్ చేయడమే లక్ష్యంగా సినిమాలు చేసే నటులు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి అరుదైన నటుల్లో శివాజీ ముందు వరుసలో ఉంటారు.. నటుడిగా, హీరోగా ఎన్నో విలక్షణమైన పాత్రలు పోషించారు. కామెడీ, ఎమోషన్, ఫ్యామిలీ, యాక్షన్ ఇలా అన్ని రకాల కథలతో ఆడియెన్స్‌ని ఆయన ఆకట్టుకున్నారు. అయితే సినిమాలకి కాస్త గ్యాప్ ఇచ్చిన ఆయన బిగ్ బాస్ షోతో మళ్లీ కెరీర్‌ను ప్రారంభించారు. శివాజీ ఓ కథను ఒప్పుకున్నారంటే ఆ సినిమాను తప్పకుండా చూడాల్సిందే అనేలా ప్రేక్షకుల్లో నమ్మకాన్ని ఏర్పర్చుకు న్నారు. శివాజీ ఓ మూవీ చేస్తున్నాడంటే.. అందులో కంటెంట్ ఎంతో గొప్పగా ఉంటుందనే పేరు తెచ్చుకున్నారు. అందుకే ఆయన సెకండ్ ఇన్నింగ్స్‌లో చేసిన 'కోర్ట్, 'దండోర్రా చిత్రాలకు అవార్డులు వచ్చాయి.సినిమా సినిమాకు వైవిధ్యమైన పాత్రలను చేస్తూ ఆడియన్స్‌ను అలరిస్తున్నాడు. ఇటీవల విడుదలైన 'లెనిన్' చిత్రంలో యతిరాజులుగా తన నటవిశ్వరూపం చూపించాడు. 90స్ అనే ఈటీవీ విన్ ఓటీటీ వెబ్‌సిరిస్‌తో సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి విభిన్నమైన పాత్రలతో అలరిస్తున్నాడు. త్వరలో ఆయన నటించిన 'ఎపిక్ అనే మూవీ వస్తున్న సంగతి తెలిసిందే. అందులోనూ శివాజీ మధ్య తరగతి తండ్రిగా తన నటనతో అందరినీ ఆకట్టుకోబోతోన్నారు. ఇవే కాకుండా ఇతర భాష నుంచి కూడా శివాజీకి ఆఫర్లు వస్తున్నాయి.ప్రస్తుతం శివాజీకి మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయి. అల్లరి నరేష్ సినిమాతో పాటు తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతోన్న ప్రదీప్ రంగనాథన్ సినిమా, కళ్యాణ్ చక్రవర్తి సినిమాతో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులతో శివాజీ బిజీగా ఉన్నారు

## 'న్యూటన్స్ థర్డ్ లా'లో 'ధమ్ ధమ్' సాంగ్ లాంచ్




సుమంత్ హీరోగా ఈవిన్ నిర్మాణంలో తెరకెక్కిన యూనిక్ థ్రిల్లర్ 'న్యూటన్స్ థర్డ్ లా' రాజేశ్ కర్ణ దర్శకత్వం వహించిన చిత్రాన్ని కె.హరీశ్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 31న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ధమ్ ధమ్ సాంగ్ లాంచ్ చేశారు. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో సుమంత్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. 'న్యూటన్స్ థర్డ్ లా' కథను ఒకే సిట్టింగ్‌లో ఓకే చేశాను. 'అనగనగా' తర్వాత ఈ ప్రాజెక్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. కథ విన్న వెంటనే వినయ్ పాత్ర, కార్తీక్ పాత్ర చాలా బలంగా ఉండాలని చెప్పాను. ఆ రెండు పాత్రలు అద్భుతంగా ఉంటేనే సినిమా ఆడుతుందని అప్పుడే అనుకున్నాను. నిజంగానే ఇద్దరూ అద్భుతంగా నటించారు. ఈటీవీ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ... న్యూటన్స్ థర్డ్ లా జూలై 31న విడుదల కానుంది. మా విజయవంతమైన చిత్రం 'లిటిల్ హార్ట్స్'కు సంగీతం అందించిన సింజిత్ ఈ సినిమాకూ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. దర్శకుడు రాజేష్ కర్ణ మాట్లాడుతూ... ఈటీవీ విన్ ఈ సినిమా విషయం లో ఎక్కడా రాజీ పడకుండా మాకు పూర్తి సహకారం అందించింది. వారి గట్స్, సినిమాపై ఉన్న ప్యాషన్ అభినందనీయం. థ్రిల్లర్ జానర్ గురించి మాట్లాడినప్పుడల్లా 'న్యూటన్స్ థర్డ్ లా' పేరు కూడా తప్పకుండా వినిపిస్తుంది. నటుడు త్రినాద్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన సుమంత్ గారికి, దర్శకుడు రాజేష్‌కి ధన్యవాదాలు. సంగీత దర్శకుడు సింజిత్ యర్రమిల్లి మాట్లాడుతూ...కృష్ణ చైతన్య అద్భుతమైన సాహిత్యం రాశారు. ఈ సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు.

## 'ఓ.! సుకుమారి' చూపిస్తున్న ప్రేమకు థాంక్స్: తిరువీర్



యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఓ.! సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మించారు. థాంక్ యూ మీట్ లో హీరో తిరువీర్ మాట్లాడుతూ.. సినిమాకు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. మీరు చూపిస్తున్న ప్రేమకి ధన్యవాదాలు. నిజానికి నా సినిమాలకు ఒక్కో షోకి రెస్పాన్స్ పెరుగుతూ ఉంటుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం, సాయంత్రం, నైట్ షోల వరకు ప్రేక్షకుల స్పందన మరింత పెరుగుతోంది. దర్శకుడు భరత్ దర్శన్ మాట్లాడుతూ...సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే కొన్ని విమర్శలు కూడా వచ్చాయి. మేము విమర్శలన్నింటినీ స్వాగతిస్తాం. కానీ విమర్శ అనేది నిర్మాణాత్మకంగా ఉండాలి. రివ్యూలు ఎలా ఉన్నప్పటికీ థియేటర్లలో ప్రేక్షకులు సినిమాను బాగా ఎంజాయ్ చేస్తున్నారు. నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సినిమా అనేది రెండు గంటలు మాత్రమే కనిపించవచ్చు. కానీ దాని వెనుక రెండేళ్ల కష్టం ఉంటుంది. ఎంతోమంది టెక్నీషియన్లు, నటీనటుల శ్రమ ఉంటుంది. ఆ కలను నిజం చేయాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాను ప్రారంభిం చాం. క్రాంతి మాట్లాడుతూ..ఇది చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమాతో చాలా బాగా కనెక్ట్ అవుతున్నారు.

## 'మహేంద్రగిరి వారాహి' అమ్మవారి మహిమ చిత్రం



ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న స్పిరిచువల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి'. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మహేంద్రగిరి వారాహి' మహేంద్రగిరి నేపథ్యంగా, వారాహి మాత డివైన్ పవర్ చుట్టూ సాగే ఈ కథలో ఎన్నో అంతుచిక్కని సంఘటనలు, రహస్యాలు, మిస్టరీతో ప్రేక్షకులకు సరికొత్త సినీ అనుభూతిని అందించబోతుంది. ఈ కార్యక్రమంలో హీరో సుమంత్ మాట్లాడుతూ... . వారాహి గుప్త నవరాత్రుల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది.దర్శకుడు సంతోష్ జాగర్లపూడి మాట్లాడుతూ.. "ప్రస్తుతం వారాహి గుప్త నవరాత్రులను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. వారాహి అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు చేరాలని, అలాగే మా సినిమా గురించి కూడా అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. సీనియర్ నటుడు సురేష్ మాట్లాడుతూ..."వారాహి అమ్మవారి మహిమను మంచి కథ రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే సంకల్పంతో నిర్మాతలు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మనందరికీ ఇష్టమైన హీరో సుమంత్. ఈ సినిమా తప్పకుండా పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. నిర్మాత కలిపు మధు మాట్లాడుతూ...వారాహి గుప్త నవరాత్రుల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన థియేటర్లలో వారాహి పుట్టినరోజు విగ్రహాలను ప్రతిష్ఠించబోతున్నాం.

## 'పళ్ళబురుసు' ఆగస్టు14న విడుదల



అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న చిత్రం 'పళ్ళబురుసు'ను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రాన్ని 2026 ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. తెలుగు సంస్కృతి, ప్రాంతీయతను ప్రతిబింబించే ఈ చిత్రం వినోదభరితమైన కామెడీడ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తండ్రీకొడుకులుగా ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ప్రజ్వల్, గోమతి రెడ్డి, కిరణ్ మాచా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఫస్ట్ లుక్ పోస్టర్‌లో జిల్లా కోర్టు ఆవరణలో పెద్ద టూత్‌బ్రష్‌ను త్రాసులా రూపొందించి, దానిపై వెన్ను వెన్నుకు ఆను కుని కూర్చున్న ఇద్దరు ప్రధాన పాత్రధారులను చూపించడం ఆకట్టుకుంది. ఈ వినూత్న విజువల్ సినిమా కథపై ఆసక్తిని రేకెత్తిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియా సిటీని పెంచుతోంది.ఈ చిత్రానికి ఉదయ్ చౌహాన్ కథ, దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా సమర్పిస్తూ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణాని (ఎపిక్ స్టూడియోస్) నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పనిచేస్తున్నారు. వినోద్ కె. బంగారి సినిమా టోగ్రఫీ అందిస్తుండగా, పవన్ సీహెచ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. క్షితిజ్ జీవన్ రంధీర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.వినూత్న కాన్సెప్ట్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్‌తో ఇప్పటికే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన 'పళ్ళబురుసు' నుంచి త్వరలోనే మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌ను విడుదల చేయనున్నారు. .

## KJQ (కింగ్ జాకీ క్వీన్) ఆగస్టు 7న రిలీజ్



విభిన్న కథాంశాలతో విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్ విజయాలను అందు కుంటున్న నిర్మాత సుధాకర్ చెరుకూరికి తన ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ నుంచి మరో ఆసక్తికరమైన చిత్రం KJQప్రేక్షకుల ముందుకు రానుంది. 1990ల కాలం నేపథ్యంలో సాగే పీరియడ్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో 'దసరా', 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దీక్షి త్ శెట్టి హీరోగా నటిస్తున్నారు. ఆయనకు జోడీగా నూతన నటి శశి ఓదెల పరిచయం అవుతుండగా, యుక్తి తరేజా మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన కేకే గత ఏడాది కన్నుమూశారు. ఆయన సినిమాపై ఉన్న పాషన్, విజన్ కి నివాళిగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఇప్పటికే వినూత్నమైన టైటిల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్, పవర్‌ఫుల్ టీజర్‌తో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.తాజాగా ఈ చిత్ర విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. 'కేజేక్యూ - కింగ్ జాకీ క్వీన్' ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ముగ్గురు ప్రధాన పాత్రలను స్ట్రీట్ ఫ్రేమ్‌లో చూపించారు. ఈ చిత్రానికి నాగేశ్ బనెల్ సినిమాటోగ్రఫీ అందించగా, పూర్ణచంద్ర తేజస్వి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రవణ్ కటికనేని ఎడిటర్‌గా, శ్రీకాంత్ రామిశెట్టి ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.రిలీజ్ డేట్ ప్రకటించిన సందర్భంగా మేకర్స్ ఇకపై సినిమా ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయడానికి సిద్ధమవుతున్నారు.

# లార్డ్స్‌లో లాస్ట్ ఫైట్.. సిరీస్ ఎవరిది?

## రోహిత్‌పై అందరి దృష్టి * నేడు భారత్, ఇంగ్లాండ్ మూడో వన్డే



**లార్డ్స్, జులై 18:** మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో, నిర్ణయాత్మక వన్డే నేడు క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్‌లో జరగనుంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన తొలి వన్డేలో గిల్ సేన నెగ్గగా, కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో బ్రూక్స్ సేన గెలుపొందింది. చెరో మ్యాచ్ గెలిచి సమవుజ్జీగా ఉన్నాయి. టీ20 సిరీస్ చేజార్చుకున్న టీమిండియా.. వన్డే సిరీస్‌నైనా చేజిక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో అందరి కళ్లు భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మపైనే. కారణం లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడనే ప్రచారం జోరుగా జరుగుతోంది. దీనిని బీసీసీఐ ఖండించినా.. మ్యాచ్ ముగిశాక ఏదైనా సంచలన ప్రకటన రావొచ్చన్న అంచనాతో లార్డ్స్ వన్డేకు క్రేజ్ మరింత పెరిగింది. గత రెండు మ్యాచ్‌ల్లో 11, 26 స్కోర్లకే వెనుదిరిగి నిరాశపరిచిన హిట్‌మ్యాన్.. బ్యాటింగ్‌కు అనుకూలించే లార్డ్స్ పిచ్‌పై చెలరేగి భారత్‌కు విజయాన్ని అందించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

టీమిండియా బ్యాటింగ్‌ను మరింత పటిష్టం చేసే దిశగా రాహుల్‌ను తుది జట్టులో ఆడించే అవకాశం ఉంది. ఇక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పరుగుల వేటలో ఉండడం, విరాట్‌కోహ్లీ గత మ్యాచ్‌లో బ్యాటింగ్ గాడిలో పడడం భారత్‌కు అనుకూలించే అంశం. మిడిల్ ఆర్డర్‌లో శ్రేయస్ అయ్యర్ నిలకడగా రాణిస్తున్నాడు. ఇషాన్ కిషన్ బ్యాట్‌కు పనిచెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. వాషింగ్టన్ సుందర్ గాయంతో కుల్దీప్‌కు తుది జట్టులో చోటు దక్కొచ్చు. ఇక జస్‌ప్రీత్ బుమ్రా నేతృత్వంలోని బౌలింగ్ డిపార్ట్‌మెంట్ చక్కగా ఇంగ్లాండ్‌ను కట్టడి చేస్తూ ఆకట్టుకుంటోంది. బుమ్రా, ప్రసిద్ధ్‌కృష్ణతో పేస్ ఎటాక్‌కు అక్షర్ స్పిన్‌తో తోడుగా నిలుస్తున్నాడు.

ఇక ఇంగ్లాండ్ గత మ్యాచ్‌లో గెలిచి జోరు మీద ఉంది. నిలకడగా రాణిస్తున్న జో రూట్ ఆ జట్టుకు ప్రధాన బలంగా మారాడు. ఇక బెన్ డకెట్ ఫామ్ ఆందోళనపరుస్తున్నా.. జాకబ్ బెథెల్, జాస్ బట్లర్, కెప్టెన్ హారీ బ్రూక్‌లతో కూడిన బ్యాటింగ్.. సొంతగడ్డపై చెలరేగడానికి చూస్తోంది. జోఫ్రా ఆర్చర్, జోష్ టాంగ్, సామ్ కుర్రాన్ పేస్ త్రయానికి అండగా అదిల్ రషీద్, డాసన్ నిలుస్తున్నారు.

లార్డ్స్ పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపించినా, తొలి గంటలో పేసర్లకు ఇక్కడ చక్కని స్వింగ్ లభిస్తుంది. ఆ తర్వాత బ్యాటింగ్ సులభమవుతుంది. టాస్ కూడా కీలకంగా మారనుంది. టాస్ నెగ్గిన జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకునే అవకాశాలున్నాయి.

# జపాన్ ఓపెన్ టైటిల్ దిశగా సింధు

## గాయంతో చెన్ రిటైర్డ్ * రెండేళ్ల తర్వాత తొలిసారి




**టోక్యో, జులై 18:** రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్, భారత స్టార్ షట్లర్ పీవీ సింధూ చరిత్ర సృష్టించింది. జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నీలో ఫైనల్ చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా రికార్డు నమోదు చేసింది. క్వార్టర్ ఫైనల్లో ప్రత్యర్థి నుంచి వాకోవర్ లభించిన సింధూ.. సెమీఫైనల్లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ చెన్ యుఫీయ్(చైనా)తో తలపడింది.సింధూ21-19, 15-10తో ఆధిక్యంలో ఉన్న దశలో చైనా షట్లర్ గాయంతో గేమ్ మధ్యలోనే వైదొలిగింది. దీంతో సింధూ ఫైనల్లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత ఫైనల్ చేరడం సింధూకు ఇదే తొలిసారి. 2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీలో సింధూ ఫైనల్ చేరి టైటిల్ సాధించింది. ఫైనల్లో జపాన్ ప్లేయర్ అకనె యమగుచితో తలపడనుంది. రెండో సెమీఫైనల్లో యమగుచి... 9-21, 21-16, 21-14తో పుత్రి కుసుమ వర్దానిపై చెమటోడ్చి నెగ్గింది.

31 ఏళ్ల సింధూ.. చైనాకు చెందిన టోక్యో ఒలింపిక్స్ విజేత చెన్ యుఫేపై ఆరంభం నుంచే ఆధిక్యం చాటింది. పదునైన నెట్ ప్లేతో చైనీస్ క్రీడాకారిణిపై ర్యాలీలతో శాసించింది. అద్భుతమైన డ్రాప్ షాట్, ఆ వెంటనే బలమైన స్మాష్‌తో సింధూ 11-7తో ఆధిక్యాన్ని సాధించింది. చెన్ తిరిగి గాడిలో పడి స్మాష్‌లతో విరుచుకుపడి సింధూ ఆధిక్యాన్ని 15-17కు తగ్గించింది. ఈ దశలో చెన్ కొట్టిన కొన్ని స్మాష్‌లు నెట్‌కు తగలగా, మరోవైపు సింధూ రెండు శక్తివంతమైన స్మాష్‌లతో తొలి గేమ్‌ను 21-19తో నెగ్గి శుభారంభం చేసింది.

రెండో గేమ్‌లో పీవీ సింధూ 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లగా... చెన్ పుంజుకుని 3-4కు తగ్గించింది. సింధూ క్రాస్ కోర్ట్ స్మాష్‌తో 15-10తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ దశలో చెన్ తొండకండరాలు పట్టేయడంతో బాగా ఇబ్బంది పడింది. చివరకు గేమ్ మధ్యలోనే చెన్ రిటైర్ కావడంతో సింధూ ఫైనల్లో ప్రవేశించింది. ఆదివారం టైటిల్ పోరు జరగనుంది. ఇందులోనూ గెలిస్తే జపాన్ ఓపెన్‌ను సొంతం చేసుకున్న తొలి భారత మహిళా షట్లర్‌గా పీవీ సింధూ అవతరిస్తుంది.

### ఒక్కో టికెట్ 27 లక్షలు
## ప్రీమియం టికెట్ 1.6 కోట్లు

**న్యూయార్క్, జులై 18:** సాకర్ వరల్డ్ కప్ ఫైనల్‌పై అంచనాలు పెరగడంతో టికెట్లకు భారీ డిమాండ్ నెలకొంది. 39 ఏళ్ల మెస్సీ, 18 ఏళ్ల లామిన్ యామల్ ఆటను ప్రత్యక్షంగా చూసేందుకు ఫుట్‌బాల్ ఫ్యాన్స్ పోటీపడుతుండడంతో టికెట్స్ హైప్ తరువాతి స్థాయికి చేరింది. టికెట్ ధరలు ఆల్‌టైమ్ రికార్డులను బద్దలు కొడుతున్నాయి. మెట్‌లైఫ్ స్టేడియంలో సీటు సంపాదించుకోవడానికి ఎంత ఖర్చైనా సాకర్ లవర్స్ పెట్టేందుకు వెనకాడటం లేదు.

ఫైనల్ మ్యాచ్ ఒక్కో టికెట్ ధర దాదాపు 27 లక్షలు పలుకుతోంది.స్టేడియానికి అత్యంత దగ్గరగా ఉండే వీఐపీ, ప్రీమియం సీట్ల ధరలు ఏకంగా 1.6 కోట్లుగా ఉన్నాయి.2022 ఖతార్ వరల్డ్ కప్ ఫైనల్లోను టికెట్ల రేట్ల పరంగా ఈ వరల్డ్ కప్ రికార్డులు బద్దలు కొట్టింది. ఫిఫా అధికారికంగా నిర్ణయించిన అసలు ధరలే సీటింగ్ కేటగిరీని బట్టి 2,030 నుంచి 6,730 డాలర్ల వరకు ఉన్నాయి. అర్జెంటీనా స్టార్ ఆటగాడు లియోనెల్ మెస్సీకి ఇది చివరి అంతర్జాతీయ మ్యాచ్ కావడం కూడా టికెట్ల ధరలకు రెక్కలొచ్చాయి.టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవడంతో ఫైనల్ మ్యాచ్‌కు మెట్‌లైఫ్ స్టేడియం హౌస్‌ఫుల్ కావడం ఖాయం.

# కప్ కోసం దిగ్గజాల పోరు

*ఫీఫా ప్రపంచకప్ తుది సమరానికి చేరుకుంది. కొత్త ఛాంపియన్ ఎవరో కొన్ని గంటల్లోనే తేలిపోనుంది.న్యూయార్క్‌లోని న్యూజెర్సీ వేదికగా డిపెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ తుది పోరుకు సిద్ధమయ్యాయి. గ్రూప్‌లో అగ్రస్థానంతో పాటు రౌండ్ 32లో కాబో వెర్డేను, ప్రీకార్వర్స్‌లో ఈజిప్ట్‌ను, క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్‌ను, సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్‌ను ఓడించి అర్జెంటీనా ఫైనల్‌కు వచ్చింది. ఇక స్పెయిన్ గ్రూప్ స్టేజ్‌లో సౌదీ అరేబియా, ఉరుగ్వేలపై, రౌండ్ 32లో ఆస్ట్రియాపై, ప్రి క్వార్టర్స్‌లో పోర్చుగల్‌పై, క్వార్టర్ ఫైనల్లో బెల్జియంపై, సెమీఫైనల్లో ఫ్రాన్స్‌పై నెగ్గి తుది సమరానికి చేరుకుంది. ఫైనల్ మ్యాచ్ మెస్సీ అనుభవమా? యమాల్ యువ తుఫానా? అన్నట్లుగా ఆసక్తి రేపుతోంది. కోట్లాది అభిమానుల దృష్టంతా ఇపుడు ఈ ఒక్క మ్యాచ్‌పైనే నిలిచింది.*




# అర్జెంటీనా, స్పెయిన్ సై

* మెస్సీ మ్యాజికా? యమాల్ యువ జోషా?
* అందరూ స్టార్లే, సమష్టితత్వమే స్పెయిన్ బలం
* నేటి అర్ధరాత్రి 12.30 గంటలకు మ్యాచ్

**న్యూయార్క్, జులై 18:** డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ దిగ్గజం స్పెయిన్ ప్రపంచకప్ ఫైనల్లో తలపడనున్నాయి. అనుభవం, ప్రతిభ, వ్యూహాలు, స్టార్ ఆటగాళ్లు... అన్నీ ఒకే వేదికపై ఢీకొట్టనున్న ఈ పోరు ఫుట్‌బాల్ చరిత్రలో మరో చిరస్మరణీయ అధ్యాయంగా నిలిచే అవకాశముంది. పెద్ద మ్యాచ్‌ల అనుభవం అర్జెంటీనా ప్రధాన బలం. కౌంటర్ అటాక్‌లో అత్యంత ప్రమాదకర జట్టు. మిడ్‌ఫీల్డ్‌లో బంతిపై నియంత్రణతో పాటు వేగవంతమైన మార్పులు తీసుకురాగలదు.గోల్‌కీపర్ ఎమిలియానో మార్టినెజ్ పెనాల్టీలు, కీలక సేవ్‌లలో ప్రత్యేక నైపుణ్యం కలవాడు. లియోనెల్ మెస్సీ, జులియస్ ఆల్వారెజ్, అలెక్సిస్ మాక్ అలిస్టర్ అర్జెంటానా గెలుపులో కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే స్పెయిన్ దుర్భేధ్యమైన డిఫెన్స్‌ను అర్జెంటీనా ఎంతవరకు చేధిస్తుందనడంపైనే ఆ జట్టు విజయావకాశాలుంటాయి.చివరి నిమిషాల్లో గోల్స్ మ్యాజిక్ చేస్తున్న అర్జెంటీనా తుదిపోరులోనే హాట్ పేవరెట్‌గానే బరిలోకి దిగుతోంది. వరుసగా రెండోసారి కప్ అందుకోవడంపై ఫోకస్ పెట్టింది. ఇది సాధిస్తే బ్రెజిల్ సరసన నిలుస్తుంది.

**అభేద్యమైన డిఫెన్స్‌తో స్పెయిన్ సవాల్**

యూరోపియన్ దిగ్గజం స్పెయిన్‌ను తక్కువ అంచనా వేయలేం. మెస్సీ చుట్టూ అర్జెంటీనా, ఎంబాపె చుట్టూ ఫ్రాన్స్, రొనాల్డో చుట్టూ పోర్చుగల్‌లా కాకుండా సమిష్టితత్వమే స్పెయిన్ బలం. ఆ జట్టులో ప్రతి ఒక్కరూ స్టారే. ఎవరు ఏపాత్ర పోషించాలనేది ముందే నిర్ణయమౌతుంది. అందుకు తగ్గట్లుగానే మైదానంలో దూసుకుపోతారు. లామెనె యమాల్ బంతిని పాస్ చేయడంతో పాటు గోల్‌పోస్ట్ వైపు తీసుకెళ్లడంలో నేర్పరి. గావి, మెరినో, ఓల్మో, నికో, మునోజ్ లాంటి ప్రతిభావంతుల బలం స్పెయిన్ సొంతం. స్పెయిన్ ప్రధాన బలం బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచే ఆటతీరు. వేగవంతమైన వింగ్ దాడులు, కచ్చితమైన పాస్‌లు.యువ ఆటగాళ్ల ఉత్సాహం, జట్టు సమన్వయం అద్భుతం. నిరంతర పాస్‌లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది.

సాకర్ వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌ను కాబో వెర్డేతో డ్రా చేసుకున్నా...ఆ వెంటనే లోపాల నుంచి పాఠాలు నేర్చుకుంది. ఆ తర్వాత నుంచి విజయాలతో దూసుకు వచ్చింది. స్పెయిన్ అభేద్యమైన డిఫెన్స్‌ను తట్టుకుని కేవలం ఒక్క గోల్‌ను మాత్రమే ప్రత్యర్థులు చేయగలిగారు. ఫైనల్‌కు వచ్చిన తొలిసారే ఫిఫా కప్ అందుకున్న స్పెయిన్.. రెండోసారి ఫైనల్‌కు వచ్చింది. ఈ సారి కూడా కప్ అందుకోవడంపై ఫోకస్ పెట్టింది.

### కామన్ వెల్త్ క్రీడల ఫ్లాగ్ బేరర్స్‌గా
## మీరాచాను, లవ్లీనా

**న్యూఢిల్లీ, జులై 18:** భారత దిగ్గజ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్‌కు అరుదైన గౌరవం దక్కింది. గ్లాస్కో కామన్వెల్త్ క్రీడల ప్రారంభోత్సవంలో వీరిద్దరూ భారత ఫ్లాగ్ బేరర్స్‌గా ఎంపికయ్యారు. భారత ఒలింపిక్ సంఘం ఈ విషయాన్ని వెల్లడించింది.

స్కాట్లాండ్లోని గ్లాస్కోలో కామన్వెల్త్ క్రీడలు ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతాయి. అగస్టు2 వరకు జరుగుతాయి. భారత్ నుంచి మొత్తం 124 మంది అథ్లెట్లు 13 క్రీడాంశాల్లో బరిలోకి దిగుతున్నారు. ప్రారంభ వేడుకల్లో భారత బృందానికి మీరాబాయి, లవ్లీనా నాయకత్వం వహిస్తారు. జాతీయ జెండా చేతబూని భారత బృందాన్ని నడిపించనున్నారు. మీరాబాను, లవ్లీనా భారత క్రీడ రంగానికి చేసిన అద్భుతమైన సేవలకు గుర్తింపుగా వారిని ఎంపికచేసినట్లు భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పిటి ఉష చెప్పారు. వారిద్దరూ అంతర్జాతీయ వేదికపై ఎన్నోసార్లు తమను తాము నిరూపించుకున్నారన్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో కామన్వెల్ క్రీడల కోసం శిక్షణ పొందుతున్నారు.




### రూ.67,515.7 కోట్ల డాలర్లకు పెరిగిన...
# ఆర్బీఐ ఫారెక్స్ ఖజానా

**న్యూఢిల్లీ,జులై 18:** భారత విదేశీ మారక నిల్వలు జులై 10తో ముగిసిన వారంలో 96.4 కోట్ల డాలర్లు పెరిగి 67,515.7 కోట్ల డాలర్లకు చేరినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. అంతకుముందు వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 726 కోట్ల డాలర్లు పెరిగి 67,419.3 కోట్ల డాలర్లకు చేరాయి.ఈ ఏడాది ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో దేశ ఫారెక్స్ నిల్వలు 72,849.4 కోట్ల డాలర్లతో చరిత్రాత్మక గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. అయితే అనంతరం పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రారంభమవడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. రూపాయి మారక విలువను స్థిరంగా ఉంచేందుకు ఆర్‌బీఐ డాలర్లను విక్రయిస్తూ విదేశీ మారక మార్కెట్లో జోక్యం చేసుకోవాల్సి రావడంతో నిల్వలు వరుసగా కొన్ని వారాల పాటు తగ్గాయి.

జులై 10తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 93 కోట్ల డాలర్లు పెరిగి 54,650.8 కోట్ల డాలర్లకు చేరాయి.డాలర్ విలువలో లెక్కించే ఈ విదేశీ కరెన్సీ ఆస్తుల్లో యూరో, బ్రిటిష్ పౌండ్, జపాన్ యెన్ వంటి అమెరికా డాలర్‌తర కరెన్సీల విలువల్లో వచ్చిన పెరుగుదల లేదా తగ్గుదల ప్రభావం కూడా ప్రతిబింబిస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. దేశ బంగారం నిల్వల విలువ 2.4 కోట్ల డాలర్లు పెరిగి 10,522.3 కోట్ల డాలర్లకు చేరింది.అలాగే ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు ఎస్డీఆర్‌లు 30 లక్షల డాలర్లు పెరిగి 1,862.6 కోట్ల డాలర్లకు చేరినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. ఇక అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ వద్ద భారత రిజర్వ్ పొజిషన్ కూడా 70 లక్షల డాలర్లు పెరిగి 479.3 కోట్ల డాలర్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి.

# ఆర్‌బీఐ పాలిమర్ కరెన్సీ నోట్ల పైలట్‌కు సిద్ధం

**ముంబయి,జులై 18:** పాలిమర్ కరెన్సీ నోట్ల తొలి పైలట్ ప్రాజెక్ట్‌ను ఆర్బీఐ త్వరలోనే ప్రారంభించే కసరత్తులు చేపట్టింది. మొదటి దశలోరూ.10, రూ.20విలువ కలిగిన పాలిమర్ నోట్లనుప్రయోగాత్మకంగా చలామణిలోకి తీసుకురానున్నారు. ఈ పైలట్ విజయవంతమైతే, 2027 నుంచి దేశవ్యాప్తంగా దశలవారీగా పూర్తి స్థాయిలో పాలిమర్ నోట్లను విడుదల చేసే అవకాశముంది. పాలిమర్ నోట్లు వచ్చిన తర్వాత ప్రస్తుతం వినియోగంలో ఉన్న కాగితపు కరెన్సీ నోట్లను ఉపసంహరించబోరని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.పాలిమర్ నోట్లు, కాగితపు నోట్లు రెండూ ఒకేసారి చలామణిలో కొనసాగుతాయి. కొత్త నోట్లను దశలవారీగా ప్రవేశపెడుతూనే, ప్రస్తుతం ఉన్న కరెన్సీ కూడా చెల్లుబాటులోనే ఉంటుంది.ఈ ప్రక్రియలో భాగంగా ఆర్‌బీఐకి చెందిన నోట్ల ముద్రణ సంస్థ ఇటీవల పాలిమర్ నోట్ల తయారీలో ఉపయోగించే ప్రత్యేక పాలిమర్ సబ్‌స్ట్రేట్‌షీట్ల తయారీ,సరఫరా కోసం అంతర్జాతీయ సంస్థల నుంచి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ బిడ్లను ఆహ్వానించింది.


# నికరలాభంలో 15.9% వృద్ధి




**ముంబయి,జులై 18:** దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్ బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. నికర లాభం 15.9 శాతం పెరిగి రూ.14,804.50 కోట్లకు చేరుకుంది. పన్నులు మినహా ప్రొవిజన్లు మరియు ఇతర అత్యవసర నిధులు గత ఏడాది రూ.1,814.57 కోట్ల నుంచి రూ.1,260.45 కోట్లకు తగ్గాయి. అంటే వార్షిక ప్రాతిపదికన 30.5 శాతం తగ్గుదల నమోదైంది. గత త్రైమాసికంలో ఇవి కేవలం రూ.96.16 కోట్లు మాత్రమే ఉండటంతో, త్రైమాసిక ప్రాతిపదికన పెరిగాయి. నికర వడ్డీ ఆదాయం 12.7పెరుగుదల బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 12.7శాతం పెరిగి 24వేల 384 కోట్లకు చేరుకుంది. మొత్తం వడ్డీ ఆదాయం 8.1 శాతం పెరిగి రూ.45,670.78 కోట్లకు చేరగా, వడ్డీ వ్యయం రూ.21,286.43 కోట్లుగా నమోదైంది.

ఈ సందర్భంగా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా మాట్లాడుతూ, ఈ త్రైమాసికంలో ఆదాయపు పన్ను రిఫండ్‌లు రావడం వల్ల నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ పెరిగిందన్నారు. టర్మ్ డిపాజిట్ల రీప్రైసింగ్, అధిక వడ్డీ రిఫండ్‌లు కూడా మార్జిన్‌కు మద్దతు ఇచ్చాయన్నారు. బ్యాంక్ మొత్తం ఆదాయం 5.4 శాతం పెరిగి రూ.54,246.84 కోట్లకు చేరుకుంది. ఇతర ఆదాయం 0.8 శాతం పెరిగి రూ.8,576.06 కోట్లుగా నమోదైంది.ట్రెజరీ కార్యకలాపాల ద్వారా బ్యాంక్ రూ.151 కోట్ల లాభం నమోదు చేసింది. గత త్రైమాసికంలో రూ.106 కోట్ల నష్టం ఉండగా, గత ఏడాది ఇదే కాలంలో రూ.1,241 కోట్ల లాభం వచ్చింది. ప్రొవిజన్లకు ముందు ఆపరేటింగ్ లాభం 8.8 శాతం పెరిగి రూ.20,386.07 కోట్లకు చేరుకుంది. 2026 జూన్ నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు రూ.23,846.59 కోట్లుగా నమోదయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు రూ.5,908.27 కోట్లకు తగ్గాయి.


# 5.4శాతం పెరిగిన ఐడిబిఐ నికరలాభం




**ముంబయి,జులై 18:** ఐడీబీఐ బ్యాంక్‌కు తొలి త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 5.4 శాతం పెరిగింది. శనివారం స్టాక్ ఎక్స్చేంజ్‌లకు సమర్పించిన ఆర్థిక ఫలితాల ప్రకారం బ్యాంక్ నికర లాభం రూ.2,007 కోట్ల నుంచి రూ.2,115 కోట్లకు చేరింది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.3,166 కోట్ల నుంచి రూ.3,486కోట్లకు పెరిగింది. మొత్తం వడ్డీ ఆదాయం 7.4 శాతం వృద్ధితో రూ.7,021 కోట్ల నుంచి రూ.7,541 కోట్లకు చేరింది. ఆస్తుల నాణ్యత పరంగా స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి గత త్రైమాసికంలోని 2.32 శాతం నుంచి 2.30 శాతానికి పెరిగాయి. నికర ఎన్‌పీఏ (నెట్ ఎన్‌పీఏ) 0.15 శాతం నుంచి 0.16 శాతానికి ఒక బేసిస్ పాయింట్ మేర పెరిగింది.

ప్రొవిజన్ కవరేజ్ రేషియో గత త్రైమాసికంలోని 99.39 శాతం నుంచి 99.31 శాతానికి స్వల్పంగా తగ్గింది. మరోవైపు నిర్వహణ లాభం 7.9శాతం క్షీణించి రూ.2,354 కోట్ల నుంచి రూ.2,168 కోట్లకు పడిపోయింది.నికరవడ్డీ మార్జిన్ 3.61 శాతానికి తగ్గింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 3.68 శాతంగా నమోదైంది. అలాగే కరెంట్ అకౌంట్‌సేవింగ్స్ అకౌంట్ నిష్పత్తి 44.59 శాతం నుంచి 43.64 శాతానికి తగ్గింది. ఇదిలా ఉండగా, ఎన్‌ఎస్‌ఈలో ఐడీబీఐ బ్యాంక్ షేరు 1.73 శాతం లాభంతో రూ.87.02 వద్ద ముగిసింది. అదే రోజు నిఫ్టీ సూచీ 1.09 శాతం మాత్రమే పెరిగింది. అయితే ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు బ్యాంక్ షేరు ధర 15.51 శాతం తగ్గగా, గత 12 నెలల్లో 12.69 శాతం క్షీణించింది.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నికరలాభం 19వేల కోట్లు




**ముంబయి,జులై 18:** దేశంలోనే అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నికర లాభం 5 శాతం పెరిగి రూ.19,059 కోట్లకు చేరింది. బ్యాంక్ నికరవడ్డీ ఆదాయం 6.7 శాతం పెరిగి రూ.33,534 కోట్లకు చేరింది. గత ఏడాది బ్యాంక్‌కు సంబంధించిన ప్రొవిజన్లు వార్షిక ప్రాతిపదికన భారీగా 78.8 శాతం తగ్గి రూ.3,060 కోట్లకు చేరాయి.ఆస్తుల నాణ్యత విషయంలో స్వల్ప ఒత్తిడి కనిపించింది. స్థూల నిరర్థక ఆస్తులు గత త్రైమాసికంలోని 1.15 శాతం నుంచి 1.17 శాతానికి పెరిగితే నికర నిరర్థక ఆస్తులు0.38 శాతం నుంచి 0.41 శాతానికి చేరింది.బ్యాంక్ ఆపరేటింగ్ ప్రాఫిట్ మాత్రం గణనీయంగా తగ్గింది. గత ఏడాది రూ.35,734 కోట్లుగా ఉన్న ఆపరేటింగ్ లాభం ఈసారి 21.2 శాతం తగ్గి రూ.28,168 కోట్లకు పరిమితమైంది. ఇక నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ మొత్తం ఆస్తులపై 3.26 శాతంగా నమోదైంది. ఇది మార్కెట్ అంచనా అయిన 3.32 శాతం కంటే కొద్దిగా తక్కువ. వడ్డీ ఆర్జించే ఆస్తులపై 3.40 శాతంగా నమోదైంది. బ్యాంక్ సీఈఓ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఎదురైన సవాళ్లను బ్యాంక్ విజయవంతంగా అధిగమించిందన్నారు.క్లిష్ట పరిస్థితుల్లోనూ ఉద్యోగులు బ్యాంక్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేశారని తెలిపారు. కొత్త ఛైర్మన్ నియామకంతో నాయకత్వ మార్పుపై ఉన్న అనిశ్చితికి తెరపడిందనిపేర్కొన్నారు.స్టాక్ మార్కెట్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేరు 1.40 శాతం పెరిగి రూ.819.60 వద్ద ముగిసింది. అదే రోజు నిఫ్టీ సూచీ 1.09శాతం లాభపడింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు హెచ్‌డీఎఫ్‌సీ షేరు 17.31శాతం క్షీణించగా, గత 12 నెలల్లో 58.75శాతం పతనమైంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.